LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి



8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,292 | పేజీలు -12 | సోమవారం - 16 - నవంబర్ - 2026 | వెల రూ.2/-



1950 తర్వాత అత్యంత తీవ్రమైన

ఎల్‌నినో.. 2027 వరకు

ప్రపంచానికి తప్పని ముప్పు!

- 2027 మార్చి వరకు దీని ప్రభావం కొనసాగే అవకాశం
- పసిఫిక్ మహాసముద్రంలో రికార్డు స్థాయిలో పెరుగుతున్న ఉపరితల ఉష్ణోగ్రతలు
- ప్రపంచవ్యాప్తంగా వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో భారీ మార్పులు!
- అమెరికాకు చెందిన ఎన్‌వోఏఏ, డబ్ల్యూఎంవో సంస్థల నివేదిక

ఏపీలో మేయర్, చైర్ పర్సన్ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థులు వీరే!



రాష్ట్రంలో కరవు నివారణ చర్యల కోసం

రూ.30 వేల కోట్ల ప్యాకేజీ ఇవ్వాలి

ప్రధాని మోదీతో భేటీ అయిన రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి

★ ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నమోదైన 17 శాతం లోటు వర్షపాతంపై ప్రధానికి వివరణ

★ ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్, ఖేలో ఇండియా క్రీడలకు ప్రధానికి ఆహ్వానం





హైదరాబాద్: ఢిల్లీలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాసేపటి క్రితం సమావేశమయ్యారు. రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ, కరవు పరిస్థితులను అధిగమించడానికి, రైతులను ఆదుకోవడానికి తక్షణమే రూ.30 వేల కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్యాకేజీ రూపంలో అందించాలని ప్రధానికి విజ్ఞప్తి చేస్తూ ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ భేటీలో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ కూడా ఈ సమావేశంలో ఉన్నారు. మిగతా 2 లో

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఫైనల్ ఛార్జ్‌షీట్..

కేసీఆర్, కేటీఆర్‌లకు బిగుస్తున్న ఉచ్చు!



- ఫోన్ ట్యాపింగ్ కేసులో తుది ఛార్జ్‌షీట్ సిద్ధం చేస్తున్న సిట్
- కేసీఆర్‌ను ఏ1, కేటీఆర్‌ను ఏ2గా పేర్కొనేందుకు సన్నాహాలు
- ఫోరెన్సిక్, సాంకేతిక ఆధారాలతో పటిష్ఠంగా ఛార్జ్‌షీట్ రూపకల్పన
- ఎలక్టోరల్ బాండ్ల కోసం బెదిరింపుల ఆరోపణలపై కీలక వాంగ్మూలం
- ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రైవేటు వ్యక్తుల పాత్రపైనా ప్రస్తావన

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు తుది దశకు చేరుకుంది. ఈ కేసులో నాటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్)ను ప్రధాన మిగతా 2 లో

టీమిండియా సంచలన విజయం..

వన్డే సిరీస్ కైవసం.. కివీస్ ఏడేళ్ల రికార్డుకు బ్రేక్

న్యూజిలాండ్‌పై చివరి వన్డేలో 22 పరుగుల తేడాతో గెలిచిన టీమిండియా

సొంతగడ్డపై కివీస్ 7 ఏళ్ల సిరీస్ విజయాల రికార్డుకు బ్రేక్



బ్యాటింగ్‌లో రాణించిన అక్షర్ పటేల్, ఇషాన్ కిషన్

బౌలింగ్‌లో అదరగొట్టిన అర్ష్‌దీప్ సింగ్, సిరాజ్

హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్‌కు విదేశాల్లో తొలి సిరీస్ విజయం

2027 నాటికి చైనాను అధిగమించనున్న భారత్

గోల్డ్‌మన్ శాక్స్ నివేదిక

2027లో భారత ఆర్థిక వ్యవస్థ 7.2 శాతం వృద్ధి నమోదు చేసే అవకాశం

చైనా వృద్ధి రేటు 4.5 శాతానికే పరిమితం కావచ్చన్న గోల్డ్‌మన్ శాక్స్

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 2.8 శాతం మేర విస్తరించే అవకాశం

రూపాయిల్లో కాకుండా డాలర్లలో 1.8 ట్రిలియన్లకు చేరనున్న ఏఐ పెట్టుబడులు

ముడి చమురు ధర బ్యారెల్‌కు 78 డాలర్లకు తగ్గే వీలు



నా దగ్గర డబ్బుల్లేవ్..

నా మెట్రో టికెట్‌ను కూడా మోదీనే కొన్నారు: డీకే శివకుమార్



- హెలికాప్టర్‌లో మోదీతో జరిగిన చర్చ రహస్యమని వెల్లడి
- మెట్రో స్టేషన్ల నిర్మాణంలో కర్ణాటక గ్రానైట్‌నే వాడాలని ఆదేశం
- పిల్లలు మొబైల్ ఫోన్లు తగ్గించి చదువుపై దృష్టి పెట్టాలని సూచన
- ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రైవేట్ సంస్థల సాయం కోరనున్నట్లు వెల్లడి

2లో

బకాయిలు పెట్టింది మీరే..

చెల్లిస్తున్న మాపై నిందలా?

జగన్‌పై లోకేశ్ ఫైర్

- చిత్తూరులో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం ఘటనపై జగన్, మంత్రి లోకేశ్ మధ్య ఎక్స్ వేదికగా విమర్శలు
- ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలు భారీగా ఉన్నాయని జగన్ ఆరోపణ
- అందువల్లే విద్యార్థులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నారంటూ విమర్శలు
- తమ ప్రభుత్వం రెండున్నరేళ్లలో రూ.5 వేల కోట్లు చెల్లించిందని లోకేశ్ కౌంటర్



అమరావతి: చిత్తూరులోని ఓ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం ఘటన రాజకీయ దుమారం రేపింది. ఈ ఘటనకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలే కారణమంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన ఆరోపణలపై మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. జగన్ హయాంలోనే రూ.4 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయని, తమ ప్రభుత్వం గత రెండున్నరేళ్లలో రూ.5 వేల కోట్లు చెల్లించిందని స్పష్టం చేశారు. ఈ అంశంపై ఇరువురు నేతలు 'ఎక్స్' వేదికగా పరస్పరం విమర్శలు చేసుకున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన పథకాల బకాయిలు చెల్లించకపోవడం వల్లే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జగన్ ఆరోపించారు. చిత్తూరు ఘటనకు ముఖ్యమంత్రి మిగతా 2 లో

పంచాయతీ ఎన్నికలను తేలిగ్గా తీసుకోవద్దు..

కూటమి బలపరిచిన అభ్యర్థులే గెలవాలి

పరిషత్ మరియు మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ప్రభంజనం

- గ్రామాల్లోనూ ప్రభంజనం కొనసాగాలన్న టీడీపీ అధినేత
- రాబోయే 30 ఏళ్లకు ఉపయోగపడేలా నాయకత్వ నిర్మాణం చేపడదామని సంకల్పం
- ఎట్టి పరిస్థితుల్లో గొడవలకు పోవద్దన్న ముఖ్యమంత్రి
- గతం కంటే కూటమికి 25 శాతం ఓటు బ్యాంకు పెరిగిందని వెల్లడి

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన మున్సిపల్, పరిషత్ ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి చారిత్రక విజయాన్ని అందించారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. పార్టీ ముఖ్యనేతలతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన మిగతా 2 లో



దూసుకొస్తున్న ఆక్వాన్ తుపాను.. తెలంగాణలో పలు జిల్లాలకు హెచ్చరిక

- నవంబర్ 20న తుపాను ఉత్తర కోస్తాంధ్ర తీరాన్ని దాటే అవకాశం
- నవంబర్ 20 నుంచి 22 వరకు తెలంగాణలోని తూర్పు, దక్షిణ జిల్లాలో విస్తారంగా వానలు
- 21, 22 తేదీల్లో ఇతర జిల్లాలో కూడా కురవనున్న వర్షాలు

రాహుల్ గాంధీకి సీఎం బాడీగార్డ్‌లా వ్యవహరిస్తున్నారు

కాంగ్రెస్ బీజేపీ నేతల తీరుపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

రాహుల్ బైక్ వెనుక మంత్రులు పరిగెత్తడంపై ఆగ్రహం

తెలంగాణ పునాది ఆత్మగౌరవమన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

ప్రభుత్వ కార్యక్రమాల్లో రాహుల్ ప్రొటోకాల్‌పై బీఆర్ఎస్ ప్రశ్నలు

ఫిట్‌గా ఉన్నందునే పరిగెత్తానన్న పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్



కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఈ విషయాన్ని ఎప్పటికీ అర్థం చేసుకోలేవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొన్న కార్యక్రమాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల మిగతా 2 లో

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం ఆత్మగౌరవం అనే ప్రాతిపదికన ఏర్పాటయిందని, అయితే

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

బకాయిలు పెట్టింది మీరే..

చెల్లిస్తున్న మాపై నిందలా?: జగన్‌పై లోకేశ్ ఫైర్

అమరావతి: చిత్తూరులోని ఓ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం ఘటన రాజకీయ దుమారం రేపింది. ఈ ఘటనకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలే కారణమంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన ఆరోపణలపై మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. జగన్ హయాంలోనే రూ.4 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయని, తమ ప్రభుత్వం గత రెండున్నరేళ్లలో రూ.5 వేల కోట్లు చెల్లించిందని స్పష్టం చేశారు. ఈ అంశంపై ఇరువురు నేతలు 'ఎక్స్' వేదికగా పరస్పరం విమర్శలు చేసుకున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన పథకాల బకాయిలు చెల్లించకపోవడం వల్లే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జగన్ ఆరోపించారు. చిత్తూరు ఘటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై ఫీజుల కోసం ఒత్తిడి పెంచుతున్న కళాశాలల యాజమాన్యాలను ప్రభుత్వం నియంత్రించాలని కోరారు. ఫీజులు చెల్లించకపోతే పరీక్షలు రాయనివ్వబోమని, సర్టిఫికెట్లు ఇవ్వబోమని కళాశాలలు హెచ్చరిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఒత్తిళ్లతో కొందరు చదువులు మానేసి పనులకు వెళ్తుండగా, మరికొందరు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని విమర్శించారు. దీనిపై లోకేశ్ స్పందిస్తూ.. సొంత బాబాయి హత్య నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వరకు జగన్ వ్యవహారశైలి ఒక్కటేనని విమర్శించారు. తప్పు చేసి, నిందను ఇతరులపై నెట్టి, అబద్ధాలతో తప్పించుకోవడమే ఆయన పద్ధతని మండిపడ్డారు. ఐదేళ్ల పాలనలో ప్రచారానికి ఇచ్చిన ప్రాధాన్యం విద్యార్థుల భవిష్యత్తుకు ఇచ్చి ఉంటే రూ.4 వేల కోట్ల బకాయిలు మిగిలేవి కావని వ్యాఖ్యానించారు. జగన్ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని, తమ ప్రభుత్వం గత రెండున్నరేళ్లలోనే రూ.5 వేల కోట్లు చెల్లించిందని లోకేశ్ తెలిపారు. ప్రస్తుతం ప్రతినెలా క్రమపద్ధతిలో నిధులు విడుదల చేస్తున్నామని చెప్పారు. బకాయిలు చెల్లిస్తున్న తమ ప్రభుత్వంపై నిందలు వేయడం సరికాదన్నారు. ఫేక్ ప్రచారంతో వాస్తవాలను మార్చలేరని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్న జగన్ చరిత్రను చెరిపేయలేరని విమర్శించారు. విద్యార్థిని ఆత్మహత్యాయత్నాన్ని కూడా స్వార్థ రాజకీయాల కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు.

ఏఈఐ ర్యాంకింగ్స్‌లో ఏపీకి స్థానం దక్కడం

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ఘనత

అమరావతి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి నిసిగ్గుగా క్రెడిట్ చోరీకి పాల్పడ్డారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. యాక్సెస్ (ఇన్) ఈక్వాలిటీ ఇండెక్స్ (ఏఈఐ) ర్యాంకింగ్స్‌ను చంద్రబాబు తన ఘనతగా చెప్పుకోవటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఈఐ ర్యాంకింగ్స్‌లో ఏపీకి మూడో స్థానం దక్కడం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ఘనతేనని స్పష్టం చేశారు. కానీ, దీన్ని కూడా తన ఖాతాలో వేసుకునేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమం, సామాజిక భద్రత, ఆర్థికాభివృద్ధికి ఇచ్చిన ప్రాధాన్యం వల్లే మన రాష్ట్రం అనేక కీలక సూచీల్లో గణనీయమైన పురోగతి సాధించిందని స్పష్టం చేశారు.

'వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సాధించిన ఈ విజయాలను చంద్రబాబు నాయుడు ఏమాత్రం నైతికత లేకుండా తమ ఘనతగా చెప్పుకుంటున్నారు. మరోవైపు, రాష్ట్రం ఇంతటి పురోగతిని సాధించిన 2019--24 కాలాన్ని... 'రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉన్న కాలం' అంటూ అవమానిస్తున్నారు. అదే కాలంలో ఆంధ్రప్రదేశ్ అనేక కీలక సూచీల్లో దేశంలో అగ్రస్థానాలకు చేరుకుందన్న వాస్తవాన్ని ఈ నివేదిక స్పష్టంగా తెలియజేస్తోంది. అయినా మరోసారి చంద్రబాబు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారు' అని మండిపడ్డారు. ఈమేరకు ఇందుకు సంబంధించిన వివరాలను శనివారం తన 'ఎక్స్' ఖాతాలో వైఎస్ జగన్ ఆధారాలతో సహా పోస్టు చేశారు. అందులో ఆయన ఏమన్నారంటే...

సమగ్ర సూచీ (కాంపోజిట్ ఇండెక్స్) ప్రకారం రాష్ట్రాలకు ర్యాంకులు..

నారా చంద్రబాబునాయుడు గారూ..! మీకు ఏ మాత్రం సంబంధం లేని విజయాన్ని కూడా మరోసారి ఏమాత్రం సిగ్గూ ఎగ్గూ లేకుండా మీ ఘనతగా చెప్పుకుంటున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం సాధించిన పురోగతిని కూడా మీ ఖాతాలో వేసుకోవడానికి ప్రయత్నించడం ఎంతవరకు సమంజసం? 'ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ' (జేజీయూ), 'సెంటర్ ఫర్ న్యూ ఎకనామిక్స్ స్టడీస్' (సీఎన్ఈఎస్)తో కలిసి 2024లో ఒక నివేదిక ప్రచురించింది.

సామాజిక, మానవాభివృద్ధికి సంబంధించి అత్యంత కీలకమైన ఐదు ప్రధాన అంశాల ఆధారంగా ఆ నివేదిక తయారు చేసి రాష్ట్రాలకు ర్యాంకులు కేటాయించింది. అంతేకాకుండా ఆ ఐదు అంశాలకు నిర్దిష్ట వెయిటేజీ (మార్కులు) కేటాయించి, వాటి ఆధారంగా రూపొందించిన సమగ్ర సూచీ (కాంపోజిట్ ఇండెక్స్) ప్రకారం రాష్ట్రాలకు ర్యాంకులు కూడా ఇచ్చింది. ఇదే యూనివర్సిటీ, అదే సీఎన్ఈఎస్‌తో కలిసి 2021లో కూడా అదే తరహా అధ్యయనం చేసి, అప్పుడు కూడా ఒక నివేదిక విడుదల చేసింది.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడక ముందు.. ఆ తర్వాత వచ్చిన మార్పులు

ఇక్కడ ఒక ముఖ్యమైన విషయాన్ని గమనించాలి. 2021 ఏఈఐ నివేదికలో రాష్ట్రాల ర్యాంకింగ్స్ కోసం ఉపయోగించిన అత్యధిక సూచికలకు సంబంధించిన గణాంకాలు 2019కి ముందు కాలానికి చెందినవి. అదే 2024 ఏఈఐ నివేదికలో అన్ని సూచికలకు ఉపయోగించిన గణాంకాలు 2021 నుంచి 2023 మధ్య కాలానికి చెందినవి. అందువల్ల ఈ రెండు నివేదికలను పోల్చి చూస్తే, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడక ముందు.. ఏర్పడిన తర్వాత రాష్ట్ర సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో వచ్చిన మార్పులు స్పష్టంగా తెలుస్తాయి.

నివేదికకు ఆధారమైన కీలకమైన ప్రధాన అంశాల్లో ఒకటైన ఆరోగ్య సూచీ (హెల్త్ ఇండెక్స్ స్కోర్)కి సంబంధించి చూస్తే.. 2021 నివేదికలో దేశంలో ఆంధ్రప్రదేశ్ 8వ స్థానంలో ఉంది. ఆ ర్యాంకు కోసం ప్రామాణికంగా తీసుకున్న గణాంకాల్లో అత్యధికం 2019కి ముందు కాలానికి చెందినవి. అదే 2024 నివేదికలో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య సూచీలో ఏకంగా 2వ స్థానానికి ఎగబాకింది. ఈ ర్యాంకు కోసం ప్రామాణికంగా తీసుకున్న గణాంకాలన్నీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ కాలానికి చెందినవే.

ఇది మన రాష్ట్రం ఎంతో గర్వించదగ్గ విషయం...

ఇక మరొక ప్రధాన అంశం సామాజిక, ఆర్థిక భద్రత సూచీకి సంబంధించి చూస్తే.. 2021 నివేదికలో ఆంధ్రప్రదేశ్ దేశంలో 11వ స్థానంలో ఉంది. ఈ ర్యాంకు కోసం ప్రామాణికంగా తీసుకున్న గణాంకాల్లో అత్యధికం 2019కి ముందు నాటివి. అదే 2024 నివేదికలో సామాజిక, ఆర్థిక భద్రత సూచీలో ఆంధ్రప్రదేశ్ దేశంలో ఏకంగా మొదటి స్థానానికి చేరుకుంది. ఈ ర్యాంకు కోసం ప్రామాణికంగా తీసుకున్న గణాంకాలన్నీ కూడా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ కాలానికి చెందినవే. నిజంగా ఇది మన రాష్ట్రం ఎంతో గర్వించదగ్గ విషయం. ఈ విజయం యాదృచ్ఛికం కాదు.

సంక్షేమం, అభివృద్ధికి సరైన ప్రాధాన్యం ఇవ్వడం వల్లనే ఇది సాధ్యమైంది. అత్యంత పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం.. కష్టకాలంలో ప్రజల వ్యక్తిగత అవసరాలు తీర్చడం.. ఆ దిశలో వారి కొనుగోలు శక్తి పెంచేలా తగిన చర్యలు చేపట్టడం.. ఇంకా 2019--24 మధ్య దక్షిణ భారత దేశంలోనే అత్యంత వేగవంతమైన వృద్ధిని సాధించేలా పరిశ్రమలు, తయారీ రంగాలకు మద్దతు ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు గణనీయంగా పెంచడం.. తద్వారా సామాజిక భద్రత మరింత మెరుగుపడేలా చేయడం.. వెరసి ఈ విజయానికి ప్రధాన కారణాలు.

కాంపోజిట్ స్కోర్ గమనిస్తే వాస్తవాలు తెలుస్తాయి..

ఇక న్యాయపరమైన పరిష్కార మార్గాలకు సంబంధించిన సూచీ చూస్తే.. 2021 నివేదికలో ఆంధ్రప్రదేశ్ 15వ స్థానంలో ఉంది. ఆ ర్యాంకు కోసం తీసుకున్న గణాంకాల్లో అత్యధికం 2019కి ముందు కాలానికి చెందినవి. అదే 2024 నివేదికలో అదే సూచీలో ఆంధ్రప్రదేశ్ ఏకంగా 2వ స్థానానికి ఎగబాకింది. ఆ ర్యాంకు కోసం ప్రామాణికంగా తీసుకున్న గణాంకాలన్నీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ కాలానికి చెందినవే.

ఇంకా అన్ని అంశాలతో కూడిన 'సమగ్ర సూచీ' (ఓవరాల్ కాంపోజిట్ స్కోర్)ని గమనిస్తే, 2021 నివేదికలో ఆంధ్రప్రదేశ్ 10వ స్థానంలో ఉంది. ఆ ర్యాంకు కోసం తీసుకున్న గణాంకాల్లో అత్యధికం 2019కి ముందు కాలానికి చెందినవి. అదే 2024 నివేదికలో 'సమగ్ర సూచీ'లో ఆంధ్రప్రదేశ్ ఏకంగా 3వ స్థానానికి దూసుకెళ్లింది. ఈ ర్యాంకు కోసం ప్రామాణికంగా పరిగణనలోకి తీసుకున్న గణాంకాలన్నీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనివే.

నైతికత లేకుండా తమ ఘనతగా చెప్పుకుంటున్న చంద్రబాబు..

వాస్తవానికి 2024 ఏఈఐ నివేదిక ఆంధ్రప్రదేశ్ సాధించిన ఈ పురోగతిని ప్రత్యేకంగా ప్రస్తావించింది. 'అన్ని రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ అత్యంత పురోగతిని సాధించింది. 10వ స్థానం నుంచి ఏకంగా 3వ స్థానానికి ఎగబాకింది' అని ఆ నివేదిక ప్రత్యేకంగా పేర్కొంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమం, సామాజిక భద్రత, ఆర్థికాభివృద్ధికి ఇచ్చిన ప్రాధాన్యం వల్లే మన రాష్ట్రం అనేక కీలక సూచీల్లో గణనీయమైన పురోగతిని సాధించిందని నేను ఎంతో గర్వంగా చెబుతున్నా.

అయితే, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సాధించిన ఈ విజయాలను చంద్రబాబు నాయుడు ఏమాత్రం నైతికత లేకుండా తమ ఘనతగా చెప్పుకుంటున్నారు. మరోవైపు రాష్ట్రం ఇంతటి పురోగతిని సాధించిన 2019--24 కాలాన్ని... 'రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉన్న కాలం' అంటూ అవమానిస్తున్నారు. నిజానికి అదే కాలంలో ఆంధ్రప్రదేశ్ అనేక కీలక సూచీల్లో దేశంలో అగ్రస్థానాలకు చేరుకుందన్న వాస్తవాన్ని ఈ నివేదిక స్పష్టంగా తెలియజేస్తోంది.

హైదరాబాద్‌లో మరో కొత్త రవాణా వ్యవస్థ.. పాడ్‌కార్ వచ్చేస్తోంది!

హైదరాబాద్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పర్సనల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (పీఆర్‌టీఎస్)పై క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించేందుకు హైదరాబాద్ మెట్రోరైల్ (హెచ్ఎంఆర్ఎల్) సన్నద్ధమవుతోంది. ప్రతిపాదిత మూడు మార్గాల్లో చేపట్టాల్సిన ఎలివేటెడ్ గైడ్‌వేల నిర్మాణం, వర్సనల్ రాపిడ్ ట్రాన్సిట్ (పీఆర్‌టీ), గ్రూప్‌రాపిడ్ ట్రాన్సిట్ (జీఆర్‌టీ)ల ఏర్పాటుకు అనుకూల, ప్రతికూలతలపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయనున్నారు. అనంతరం ప్రాజెక్టు నిర్మాణానికి ఆసక్తిగల అంతర్జాతీయ సంస్థల నుంచి బిడ్డింగ్‌లను ఆహ్వానించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించిన మార్పులకనుగుణంగా క్షేత్రస్థాయి సర్వే నిర్వహించనున్నారు. కేపీహెచ్‌బీ మెట్రోస్టేషన్ నుంచి రాయదుర్గం, రహేజా మైండ్‌స్పేస్ మీదుగా బయోడైవర్సిటీ వరకు పొడిగించనున్నారు. పాడ్‌కార్ ప్రయాణంలో రెండు రకాల సదుపాయాలు ఉంటాయి. కేవలం ఐదారుగురు పయనించేందుకు అవకాశం ఉన్న పాడ్‌కార్‌లను పర్సనల్ రాపిడ్‌గా పరిగణిస్తారు. కనీసం 20 మంది కలిసి పయనించేవాటిని గ్రూప్ రాపిడ్ ట్రాన్సిట్‌లుగా భావిస్తారు. ప్రతిపాదిత మూడు మార్గాల్లో ప్రయాణికుల డిమాండ్, రద్దీకనుగుణంగా పీఆర్‌టీ, జీఆర్‌టీలను ఎంపిక చేయనున్నారు. రూ.3,400 కోట్ల అంచనాలతో ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టును పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) పద్ధతిలో నిర్మించి నిర్వహించడమే ఒక సవాల్. రాయదుర్గం--కూకట్‌పల్లి, హైటెక్ సిటీ--రాయదుర్గం (నాలెడ్జ్ సిటీ), కొండాపూర్--ఫైనాన్షియల్ డి?రిక్ట్ రూట్‌లతో పాటు, బేగంపేట్, నెక్లెస్‌రోడ్డు, రాణిగంజ్, ఇందిరాపార్కు, ఎన్టీఆర్ గార్డెన్, సెక్రటేరియట్, అసెంబ్లీ తదితర ప్రాంతాలను అనుసంధానం చేయడమే ప్రాజెక్టులో కీలకం. దీంతో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరగవచ్చని అధికారులు భావిస్తున్నారు. దశలవారీగా 2050 నాటికి సుమారు 10 లక్షల మందికి పైగా పీఆర్‌టీఎస్‌ను వినియోగించుకొనే అవకాశం ఉన్నట్లు అంచనా. పాడ్‌కార్ విజయవంతమయ్యేందుకు ప్రయాణికుల ఆదరణే కీలకమని అధికారులు భావిస్తున్నారు.

రాహుల్ గాంధీకి సీఎం బాడీగార్డ్‌లా

వ్యవహరిస్తున్నారు: కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం ఆత్మగౌరవం అనే ప్రాతిపదికన ఏర్పాటయిందని, అయితే కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఈ విషయాన్ని ఎప్పటికీ అర్థం చేసుకోలేవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొన్న కార్యక్రమాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల తీరుపై ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా తీవ్రంగా స్పందించారు. తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ నేతలకు పదవుల తాలూకు హుందాతనం, గౌరవం తెలియకుండా పోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. గాంధీ కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక బాడీగార్డులా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు సైతం రాహుల్ గాంధీ నడుపుతున్న బైక్ వెనుక నౌకర్ల మాదిరిగా పరుగులు తీస్తున్నారని ఎద్దేవా చేశారు. శనివారం నాడు గిగ్ వర్కర్లతో కలిసి రాహుల్ గాంధీ నిర్వహించిన బైక్ ర్యాలీ దృశ్యాలను ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో బీజేపీ రాష్ట్ర నాయకత్వాన్ని కూడా కేటీఆర్ తప్పుపట్టారు. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గతంలో అమిత్ షా కాళ్లకు మొక్కడం, ఆయన చెప్పులు మోయడం వంటి చర్యలను గుర్తుచేస్తూ, ఇది అత్యంత సిగ్గుచేటైన, అనుచితమైన ప్రవర్తన అని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఈ రెండు జాతీయ పార్టీలు ఏనాడూ గౌరవించలేవని ఆయన స్పష్టం చేశారు. కాగా, రాహుల్ గాంధీ బైక్ వెనుక తాను పరిగెత్తడంపై టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టత ఇచ్చారు. తాను కూడా బైక్‌పైనే వెళుతున్న క్రమంలో వాహనం స్కిడ్ అయ్యిందని, రాహుల్ గాంధీ తనను గమనించి పక్కకు పిలిచారని తెలిపారు. తాను శారీరకంగా ఫిట్‌గా ఉన్నందునే పక్కనే పరిగెత్తుకుంటూ వెళ్లానని, రాహుల్ గాంధీ వెంట అలా పరిగెత్తడం తన అదృష్టంగా భావిస్తున్నానని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మరోవైపు, అధికారిక ప్రభుత్వ కార్యక్రమాల్లో రాహుల్ గాంధీ పాల్గొనడంపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకుని నీతులు చెబితే సరిపోదని, ముందుగా రాజ్యాంగ విలువలను గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికింది. ఏ హోదాలో, ఏ ప్రొటోకాల్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రారంభిస్తున్నారని ప్రశ్నించింది. రాహుల్ గాంధీ శనివారం గిగ్ వర్కర్ల సంక్షేమ ప్యాకేజీని ప్రకటించడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'భారత్ సమ్మిట్' ముగింపు సభలో ప్రసంగించిన నేపథ్యంలో బీఆర్ఎస్ ఈ ప్రశ్నలను సంధించింది.

టీమిండియా సంచలన విజయం..

వన్డే సిరీస్ కైవసం.. కివీస్ ఏడేళ్ల రికార్డుకు బ్రేక్

ఢిల్లీ: మౌంట్ మాంగనూయిలోని బే ఓవల్ వేదికగా జరిగిన ఆఖరి వన్డేలో భారత జట్టు అద్భుత పోరాట పటిమ కనబరిచింది. తక్కువ స్కోరు నమోదైన ఉత్కంఠ పోరులో న్యూజిలాండ్‌పై 22 పరుగుల తేడాతో విజయం సాధించి, వన్డే సిరీస్‌ను 3-1 తేడాతో కైవసం చేసుకుంది. ఈ విజయంతో కివీస్ గడ్డపై న్యూజిలాండ్‌కు ఉన్న సుదీర్ఘ అజేయ రికార్డును భారత్ తెరదించింది. గత ఏడేళ్లలో సొంతగడ్డపై వరుసగా 11 ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లను గెలుచుకున్న న్యూజిలాండ్‌కు ఇది ఊహించని షాక్. 2019 తర్వాత కివీస్ జట్టు తమ దేశంలో వన్డే సిరీస్ కోల్పోవడం ఇదే తొలిసారి కాగా, అప్పుడు కూడా భారత్ చేతిలోనే పరాజయం పాలవడం విశేషం. అంతేకాకుండా భారత హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత గౌతమ్ గంభీర్‌కు విదేశాల్లో ఇదే తొలి వన్డే సిరీస్ విజయం. 210 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ 48.1 ఓవర్లలో 187 పరుగులకే కుప్పకూలింది. పిచ్ పరిస్థితులను సరిగ్గా అర్థం చేసుకున్న తాత్కాలిక కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ వ్యూహాత్మకంగా పేసర్లకే ఎక్కువ ఓవర్లు ఇచ్చాడు. 36వ ఓవర్ వరకు స్పిన్నర్లను తీసుకురాకుండా పేస్ ఎటాక్‌తోనే కివీస్ బ్యాటర్లను కట్టడి చేశాడు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 3 వికెట్లతో రాణించగా, సిరాజ్ 2, అక్షర్ పటేల్ 2 వికెట్లు తీశారు. అరంగేట్రం చేసిన యశ్ ఠాకూర్, ఆకిబ్ నబీ తలో వికెట్ దక్కించుకున్నారు. కీలక సమయంలో నమన్ ధీర్ కివీస్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (24) వికెట్ తీసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పాడు. అంతకుముందు, టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 42.1 ఓవర్లలో 209 పరుగులకు ఆలౌట్ అయింది. సీనియర్ బ్యాటర్లు రోహిత్ శర్మ (7), విరాట్ కోహ్లీ (5) తీవ్రంగా నిరాశపరిచారు. అయితే అక్షర్ పటేల్ (46), ఇషాన్ కిషన్ (46) బాధ్యతాయుతంగా ఆడి జట్టును ఆదుకున్నారు. ఆఖర్లో మహ్మద్ సిరాజ్ (14 నాటౌట్), అర్ష్‌దీప్ సింగ్ (14) చివరి వికెట్‌కు జోడించిన 28 పరుగులు మ్యాచ్ ఫలితంలో అత్యంత కీలకంగా మారాయి.

2027 నాటికి చైనాను అధిగమించనున్న భారత్ గోల్డ్‌మన్ శాక్స్ నివేదిక

ఢిల్లీ: భారత ఆర్థిక వ్యవస్థ రాబోయే రోజుల్లోనూ తన జోరును కొనసాగించనుందని అంతర్జాతీయ దిగ్గజ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ గోల్డ్‌మన్ శాక్స్ వెల్లడించింది. 2027 నాటికి భారత్ 7.2 శాతం జీడీపీ వృద్ధి రేటును నమోదు చేసి, పొరుగున ఉన్న చైనా కంటే వేగంగా అభివృద్ధి చెందుతుందని తమ తాజా రీసెర్చ్ నివేదికలో స్పష్టం చేసింది. ప్రధాన వర్ధమాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అగ్రగామిగా నిలవనుందని తెలిపింది. గోల్డ్‌మన్ శాక్స్ రీసెర్చ్ నివేదిక ప్రకారం, 2027లో అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ 2.8 శాతం మేర వృద్ధి చెందే అవకాశం ఉంది. ఇది 2026లో అంచనా వేసిన 2.7 శాతం కంటే స్వల్పంగా ఎక్కువ. ప్రపంచవ్యాప్తంగా కఠిన ఆర్థిక పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ఇంధన ధరలు తగ్గడం మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారీ పెట్టుబడులు వస్తుండటం ఆర్థిక రంగానికి ఊతమిస్తాయని నివేదిక పేర్కొంది. గోల్డ్‌మన్ శాక్స్ ప్రధాన ఆర్థికవేత్త, రీసెర్చ్ విభాగం అధిపతి జాన్ హట్జియస్ ఈ పరిణామాలపై స్పందిస్తూ.. ఇంధన ఖర్చులు, సాంకేతిక రంగంలో పెట్టుబడులు, ప్రభుత్వాల ద్రవ్య విధానాలు ప్రపంచ వృద్ధికి ప్రధాన చోదకాలుగా మారుతున్నాయని తెలిపారు. 2027లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్థిరమైన, సాధారణ స్థాయి జీడీపీ వృద్ధిని నమోదు చేయవచ్చని ఆయన చెప్పారు. ఈ క్రమంలో భారత్ 7.2 శాతం వృద్ధి సాధిస్తుందని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది. మార్కెట్ సాధారణ అంచనా అయిన 6.8 శాతం కంటే ఇది అధికం కావడం గమనార్హం. కాగా, 2026 సంవత్సరానికి భారత్ వృద్ధి రేటును 7.9 శాతంగా అంచనా వేశారు. మరోవైపు చైనా ఆర్థిక వ్యవస్థ 2027లో 4.5 శాతానికే పరిమితం కావచ్చని నివేదిక పేర్కొంది. చైనాలో రియల్ ఎస్టేట్ రంగ సమస్యలు, దేశీయ వినియోగం మందగించినప్పటికీ, ఎగుమతులు ఆ దేశానికి కొంతవరకు అండగా నిలుస్తాయని విశ్లేషించింది. అమెరికా, జపాన్, బ్రిటన్ వంటి అభివృద్ధి చెందిన దేశాలు మార్కెట్ అంచనాల కంటే మెరుగైన వృద్ధిని నమోదు చేస్తాయని గోల్డ్‌మన్ శాక్స్ పేర్కొంది. ఏఐ ఎగుమతులకు అంతర్జాతీయంగా ఉన్న బలమైన డిమాండ్ కారణంగా దక్షిణ కొరియా, తైవాన్ దేశాలు బాగా లబ్ధి పొందుతాయి. ప్రపంచవ్యాప్తంగా ఏఐ రంగంలో పెట్టుబడులు 2026 నాటి 1.1 ట్రిలియన్ డాలర్ల నుంచి 2027 నాటికి ఏకంగా 1.8 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటాయని నివేదిక అంచనా వేసింది. ప్రధానంగా అమెరికాలో హార్డ్‌వేర్ రంగంలోనే 500 బిలియన్ డాలర్లకు పైగా వ్యయం పెరగనుంది. ఇది ప్రపంచ జీడీపీ వృద్ధికి 0.4 శాతం మేర దోహదం చేస్తుందని నిపుణులు విశ్లేషించారు. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు తగ్గడం ఆర్థిక కార్యకలాపాలకు కలిసిరానుంది. 2027 చివరి నాటికి బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 78 డాలర్లకు దిగివస్తుందని, ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్‌జీ) ధరలు కూడా క్రమంగా తగ్గుముఖం పడతాయని గోల్డ్‌మన్ శాక్స్ కమోడిటీ నిపుణులు అంచనా వేశారు. అయితే, ఐరోపా దేశాలు మాత్రం పెరిగిన ఇంధన ఖర్చుల ప్రభావాన్ని మరికొంత కాలం పాటు ఎదుర్కోవాల్సి ఉంటుందని నివేదిక స్పష్టం చేసింది.

ప్రధాని మోదీతో భేటీ అయిన రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్: ఢిల్లీలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాసేపటి క్రితం సమావేశమయ్యారు. రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ, కరవు పరిస్థితులను అధిగమించడానికి, రైతులను ఆదుకోవడానికి తక్షణమే రూ.30 వేల కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్యాకేజీ రూపంలో అందించాలని ప్రధానికి విజ్ఞప్తి చేస్తూ ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ భేటీలో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ కూడా ఈ సమావేశంలో ఉన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం తీవ్రంగా పడిపోయిన తీరును ముఖ్యమంత్రి ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు రాష్ట్రంలో సుమారు 17 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు వివరించారు. రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాలకు గాను 31 జిల్లాల్లోని 365 మండలాలను ఇప్పటికే కరువు ప్రాంతాలుగా ప్రకటించిన విషయాన్ని రేవంత్ రెడ్డి ప్రధానికి తెలియజేశారు. ఇందులో 111 మండలాలు తీవ్ర కరవు బారిన పడగా, 254 మండలాలు మధ్యస్థాయి కరవును ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. వర్షాభావం కారణంగా ఖరీఫ్ సీజన్ సాగు విస్తీర్ణం 139.28 లక్షల ఎకరాల నుంచి 126.06 లక్షల ఎకరాలకు తగ్గిపోయిందని వివరించారు. కరవు సహాయక చర్యలతో పాటు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న దీర్ఘకాలిక సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు, నిధుల కేటాయింపులపై కూడా చర్చించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'తో పాటు 'ఖేలో ఇండియా' క్రీడల ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధాని మోదీని ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

దూసుకొస్తున్న ఆక్వాన్ తుపాను..

తెలంగాణలో పలు జిల్లాలకు హెచ్చరిక

హైదరాబాద్: బంగాళాఖాతంలో ఏర్పడిన వాతావరణ మార్పుల కారణంగా తెలుగు రాష్ట్రాలకు తుపాను ముప్పు పొంచి ఉంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెంటెచ్చి

మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా చందన ఫిట్‌నెస్ స్టూడియో ప్రారంభం

ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి: డాక్టర్ ప్రీతి రెడ్డి



కుత్బుల్లాపూర్ నవంబర్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి) : మహిళల ఆరోగ్యం, శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేసిన చందన ఫిట్‌నెస్ స్టూడియో ఘనంగా ప్రారంభమైంది. శనివారం సాయంత్రం కొంపల్లి.లోని జయభేరి పార్క్ రోడ్డులో నంది సర్కిల్ సమీపంలోని ఎస్‌కే స్క్వేర్ మూడో అంతస్తులో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథి డాక్టర్ ప్రీతి రెడ్డి మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠం వైస్ చైర్మన్ హాజరై స్టూడియోను ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రీతి రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో ఎంత డబ్బు, ఆస్తి ఉన్నప్పటికీ ఆరోగ్యం బాగుంటేనే నిజమైన ఆనందం లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా పొందవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.మహిళలకు ప్రత్యేకంగా అందుబాటులో ఉండేలా ఫిట్‌నెస్ స్టూడియోను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్టూడియో నిర్వాహకులు చందన, రోహిత్ కుమార్‌లకు అభినందనలు తెలిపారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి బంధువులు, మిత్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు ఫిట్‌నెస్ ఎంతో అవసరమనే సందేశంతో స్టూడియోను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు.

పుస్తకమే అసలైన గురువు.. డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్



లోకల్ గైడ్, మహబూబాబాద్, నవంబర్ 15 : 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారి (డిపిఆర్ఓ) పసునూరి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "స్పర్ధయా వర్ధతే విద్యా" అన్నట్లుగా, "చిరిగిన చొక్కా అయినా వేసుకోండి కానీ, ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కోండి" అన్న మహానుభావుల మాటలను గుర్తు చేశారు. జీవితంలో సరైన దారి చూపించేవి పుస్తకాలు మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రసార మాధ్యమాలు వేగవంతంగా సమాచారాన్ని క్షణకాలంలో అందిస్తున్నప్పటికీ, మానవుని మేధో వికాసానికి పుస్తకమే అసలైన పునాది అని పేర్కొన్నారు. చిన్నతనం నుంచే పిల్లలలో పుస్తక పఠన అలవాటును పెంపొందిస్తే, వారు కేవలం పరీక్షల్లో మార్కులు సాధించే విద్యార్థులుగా కాకుండా.. ప్రశ్నించే, ఆలోచించే, సృజనాత్మకంగా స్పందించే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. పుస్తక పఠన సంస్కృతి పెరిగితేనే విజ్ఞాన సమాజం నిర్మితమవుతుందని, ఆ విజ్ఞాన సమాజమే దేశాభివృద్ధికి నిజమైన పునాది అని అభిప్రాయపడ్డారు. ప్రపంచాన్ని మార్చే శక్తి కేవలం పుస్తకానికి మాత్రమే ఉందని, మంచి వ్యక్తిత్వం, ఆరోగ్యకరమైన సమాజం పుస్తకాల ద్వారానే ఏర్పడతాయని చెబుతూ.. అందుకు గ్రంథాలయాలే పునాదులని అన్నారు.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్లు జి. విజేందర్, రుద్రారపు వీరేందర్, సిబ్బంది బొడ్డుపల్లి భూలక్ష్మి, బి. యాదమ్మ, గ్రంథాలయ పాఠకులు హరిలాల్, ఆర్.సి. విజ్ఞాన్, అనూప్ సూరజ్, మౌనిక, కవిత, సరిత, పుస్తక ప్రియులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూసపల్లి, ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీలు ఏకగ్రీవం

కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.





లోకల్ గైడ్, కేసముద్రం, నవంబర్ 15 : పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే డా. మురళీనాయక్, డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళీనాయక్ ఆదేశాల మేరకు కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో తాళ్లపూసపల్లి, ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. తాళ్లపూసపల్లిలో మాజీ అధ్యక్షులు నరేటి కొమురయ్య అధ్యక్షతన, ఉప్పరపల్లిలో మాజీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు అధ్యక్షతన, మండల అధ్యక్షులు ఎ మ్మిగౌడ్ సమక్షంలో నూతన కమిటీలను ఎన్నుకున్నారు. తాళ్లపూసపల్లి గ్రామ కమిటీ. అధ్యక్షులు – కాలేరు వెంకన్న, ప్రధాన కార్యదర్శి – గౌండ్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు – శీలం యాకన్న, కోశాధికారి – నరేటి సుధాకర్ ఉప్పరపల్లి గ్రామ కమిటీ. అధ్యక్షులు – శాగంటి రాములు, ప్రధాన కార్యదర్శి – తండ సంపత్ కుమార్, కోశాధికారి – ముదురుకోళ్ల రమేష్ యువజన కమిటీ. అధ్యక్షులు – వల్లాల రాజేందర్, ఉపాధ్యక్షులు – గోండాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి – సమ్మెట వెంకన్న, కోశాధికారి – కాలేరు హరీష్, కార్యదర్శి – కొమిరే ప్రశాంత్ ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సమ్మిగౌడ్, మాజీ జడ్పీటీసీ కదిర సురేందర్, పీసీసీ సభ్యులు దస్రు నాయక్, బండారు దయాకర్ మాట్లాడుతూ.. పార్టీ అధికారంలో లేనప్పుడు 10 ఏళ్లు, అధికారంలోకి వచ్చాక 3 ఏళ్లుగా గ్రామ పార్టీని కుటుంబంగా భావించి కృషి చేసిన మాజీ అధ్యక్షులు నరేటి కొమురయ్య, వారి కమిటీని అభినందించి శాలువాలతో సన్మానించారు. కొత్త తరానికి అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఏకగ్రీవంగా కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయమని, సీనియర్ల అనుభవాన్ని మండల పార్టీలో ఉపయోగించుకుంటామని తెలిపారు. నూతన కమిటీ సభ్యులు సీనియర్ల సలహాలు తీసుకుంటూ, కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దస్రు నాయక్, మాజీ జడ్పీటీసీ కదిర సురేందర్, మాజీ సర్పంచ్ బండారు దయాకర్, సర్పంచ్ చీర వీరాస్వామి, మాజీ సర్పంచ్ లు నాగేల్లి దాసు, కదిర స్రవంతి ప్రకాష్, గంధసిరి వెంకన్న, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కొత్తగూడలో ఘనంగా బిర్సా ముండా 151వ జయంతి





లోకల్ గైడ్, కొత్తగూడ, నవంబర్ 15 : ఇంగ్లీష్ తెల్లదొరలను ఎదిరించి, గిరిజనుల హక్కుల కోసం పోరాడిన పోరాట వీరుడు, అడవి తల్లి ముద్దుబిడ్డ భగవాన్ బిర్సా ముండా 151వ జయంతిని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'జన్ జాతీయ గౌరవ దివస్' (గిరిజన గౌరవ దినోత్సవం) ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ హాజరయ్యారు. ముందుగా బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిర్సా ముండా కేవలం ఒక గిరిజన నాయకుడు మాత్రమే కాదు, దేశ స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తినిచ్చిన మహానాయకుడని కొనియాడారు. తమ జల, జంగల్, జమీన్ హక్కుల కోసం బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేసిన ఆయన త్యాగం నేటి యువతకు ఆదర్శమని అన్నారు. గిరిజన యువత విద్యలో రాణించి, ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, గిరిజన నాయకులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

2,500 మందికి పైగా సైక్లిస్టులతో హెచ్‌సీఎల్ హైదరాబాద్ సైక్లోథాన్..3వ ఎడిషన్ విజయవంతం

ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు స్థిరమైన రవాణా విధానాలను ప్రోత్సహించాలి

సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్





సైబరాబాద్, నవంబర్ 15, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హెచ్‌సీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ ఎడిషన్ 'హెచ్‌సీఎల్ హైదరాబాద్ సైక్లోథాన్- సైక్లింగ్ రివల్యూషన్' ఆదివారం ప్రైమ్ అరేనాలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన 2,500 మందికి పైగా సైక్లిస్టులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సైక్లింగ్ ఔత్సాహికులు, అమెచ్యూర్ సైక్లిస్టులు, ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యతనిచ్చే వారు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్యం, శారీరక దృఢత్వం, పర్యావరణహిత రవాణా విధానాలపై అవగాహన కల్పించారు. గ్రీన్ రేస్‌తో పాటు ఇతర సైక్లింగ్ విభాగాలను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) సున్‌ప్రీత్ సింగ్, సీనియర్ ట్రాఫిక్ పోలీస్ అధికారులు, ఎస్సీఎస్సీ సీఈఓ నవీద్ ఆలం ఖాన్, హెచ్‌సీఎల్ ప్రతినిధులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ డాక్టర్ ఎం.రమేష్ మాట్లాడుతూ..మహిళా అమెచ్యూర్ సైక్లిస్టులు మరింత ఎక్కువ సంఖ్యలో ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. సైక్లింగ్ క్రీడను మరింత విస్తృతం చేసేందుకు సైక్లింగ్ ఫెడరేషన్, ఒలింపిక్ అసోసియేషన్‌లను ఒకే వేదికపైకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్‌ను 'భారతదేశ ఈవెంట్ క్యాపిటల్'గా తీర్చిదిద్దే దిశగా ప్రజల భాగస్వామ్యంతో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. "సైబరాబాద్‌లో స్థిరమైన రవాణా విధానాలపై అవగాహన కల్పించాలి" సైబరాబాద్ పరిధిలో ప్రతిరోజూ 10 లక్షలకు పైగా వాహనాలు రోడ్లపై ప్రయాణిస్తున్నాయని, దీంతో ట్రాఫిక్ రద్దీ పెరుగుతోందని సీపీ పేర్కొన్నారు. వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి ప్రజా రవాణా, కార్‌పూలింగ్, సైక్లింగ్ వంటి ప్రత్యామ్నాయాలను ప్రజలు ఎక్కువగా వినియోగించాలని సూచించారు. సైక్లింగ్ వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు బాధ్యతాయుతమైన రవాణా విధానాలపై అవగాహన పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నవంబర్ 26 నుంచి 28 వరకు మూడు రోజుల పాటు హైదరాబాద్‌లోని టీ-హబ్, టీ-వర్క్స్‌లో నిర్వహించనున్న 'సైబరాబాద్ మూవ్స్' అర్బన్ మొబిలిటీ సింపోజియంపై సీపీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమల ప్రముఖులు, ఇతర భాగస్వాములు ఒకే వేదికపై సమావేశమై పట్టణ రవాణా వ్యవస్థలో వినూత్న పరిష్కారాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, భవిష్యత్ రవాణా విధానాలపై చర్చించనున్నట్లు తెలిపారు. భారతదేశంలోనే తొలిసారిగా నిర్వహిస్తున్న వినూత్న అర్బన్ మొబిలిటీ వేదికగా 'సైబరాబాద్ మూవ్స్' నిలవనుందని, పట్టణ రవాణా భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రజలు, సంబంధిత భాగస్వాములు మరుకుగా పాల్గొనాలని సీపీ పిలుపునిచ్చారు.

గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ పథకాల ప్రారంభోత్సవానికి తరలిరండి

రాహుల్ గాంధీ సభను విజయవంతం చేయాలని యువ నాయకుడు మిరియాల ప్రీతమ్ పిలుపు



సైబరాబాద్, నవంబర్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : శేరిలింగంపల్లి గిగ్ వర్కర్ల సంక్షేమం, సామాజిక భద్రతకు భరోసా కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవానికి చందానగర్, మదీనాగూడ డివిజన్ల పరిధిలోని గిగ్ వర్కర్లందరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మిరియాల ప్రీతమ్ పిలుపునిచ్చారు. శనివారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆదేశాల మేరకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేతుల మీదుగా గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన సామాజిక భద్రత, సంక్షేమ పథకాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చందానగర్, మదీనాగూడ డివిజన్లకు చెందిన గిగ్ వర్కర్లందరం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రస్తుత కాలంలో ఆన్‌లైన్ సేవలు, డెలివరీ, రవాణా తదితర రంగాల్లో గిగ్ వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, అయినప్పటికీ వారికి ఉద్యోగ భద్రత, ఆరోగ్య రక్షణ, సామాజిక భద్రత వంటి అంశాల్లో మరింత భరోసా అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గిగ్ వర్కర్ల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పథకాలను ప్రారంభించడం అభినందనీయమన్నారు. గిగ్ వర్కర్ల కష్టానికి తగిన గుర్తింపు, వారి కుటుంబాలకు భద్రత కల్పించే దిశగా ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలని మిరియాల ప్రీతమ్ విజ్ఞప్తి చేశారు.

టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా బొజ్జ వేణుగోపాల్ పదవి విరమణ అభినందన సభ.

వేణుగోపాల్ ఉపాధ్యాయ వృత్తిలో ఉద్యమంలో చేసిన సేవలు చిరస్మరణీయం.

ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : నకిరేకల్ లో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో బొజ్జ వేణుగోపాల్ పదవి విరమణ అభినందన సభ ఘనంగా నిర్వహించారు.ఈ సభకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై వేణుగోపాల్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేణుగోపాల్ ఉపాధ్యాయ వృత్తిలో, ఉద్యమంలో చేసిన సేవలు చిరస్మరణీయమని, కొనియాడారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా 'శ్రీవారి సన్నిధి' ప్రీమియం ప్రాజెక్ట్ గ్రాండ్ లాంచింగ్

దీవెనలు.. భవిష్యత్తును కలిసే సరికొత్త చిరునామా



కుత్బుల్లాపూర్ నవంబర్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి) : రియల్ ఎస్టేట్ రంగంలో సరికొత్త ఆలోచనతో ఎస్.ఎల్.ఎన్. గ్రూప్ రూపొందించిన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ 'శ్రీవారి సన్నిధి' గ్రాండ్ లాంచింగ్‌కు సిద్ధమైంది. ఆధునిక జీవనశైలి, నాణ్యమైన నిర్మాణ ప్రమాణాలు, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రీమియం ప్రాజెక్ట్‌ను సంస్థ ప్రతిష్ఠాత్మకంగా అందుబాటులోకి తీసుకువస్తోంది.దీవెనలు.. భవిష్యత్తును కలిసే చోటు' అనే ఆకర్షణీయమైన నినాదంతో రూపొందించిన శ్రీవారి సన్నిధి ప్రాజెక్ట్, సొంతింటి కలను సాకారం చేసుకోవాలనుకునే వారికి కొత్త అవకాశంగా నిలవనుంది. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను ఎస్.ఎల్.ఎన్. గ్రూప్ సగర్వంగా పరిచయం చేస్తోంది.నాణ్యత, నమ్మకం, ఆధునికతకు ప్రాధాన్యతనిస్తూ రూపొందించిన ఈ ప్రాజెక్ట్ రియల్ ఎస్టేట్ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందుతుందని సంస్థ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. శ్రీవారి సన్నిధి గ్రాండ్ లాంచింగ్‌తో తమ సంస్థ ప్రయాణంలో మరో కీలక అడుగు పడుతోందని పేర్కొన్నారు.

పేద కుటుంబాలకు జీవిత బీమా భరోసా..

డీసీసీ కార్యదర్శి భద్రు నాయక్ హర్షం!

నవంబర్ 19 నుంచి ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభం

-- ప్రీమియం మొత్తం ప్రభుత్వమే చెల్లింపు



కారేపల్లి, నవంబర్ 15(లోకల్ గైడ్ న్యూస్): ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించడం అభినందనీయమని డీసీసీ కార్యదర్శి ధరావత్ భద్రు నాయక్ అన్నారు. నవంబర్ 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్‌కు ప్రజల తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన అర్హులైన ప్రతి పేద కుటుంబానికి జీవిత బీమా భరోసా కల్పించడం గొప్ప నిర్ణయమని కొనియాడారు. కుటుంబ యజమాని దురదృష్టవశాత్తు మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఈ పథకం ఎంతో అండగా నిలుస్తుందని భద్రు నాయక్ పేర్కొన్నారు. ఈ బీమా పాలసీ కోసం లబ్ధిదారులు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని, పాలసీకి సంబంధించిన పూర్తి ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని వివరించారు. కుటుంబంలో భార్య లేదా భర్తలో ఎవరో ఒకరి పేరుతో బీమా పాలసీ పొందే అవకాశం ఉంటుందని, ఒకరు లేదా ఇద్దరు లేదా ముగ్గురిని నామినీలుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వ అధికారులు నేరుగా ప్రతి కుటుంబాన్ని సంప్రదించి వివరాలు సేకరించి ఇందిరమ్మ జీవిత బీమా పాలసీ ప్రక్రియను పూర్తి చేస్తారని వెల్లడించారు. గతంలో ఎవరూ ఆలోచించని విధంగా పేద కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించే ఈ పథకాన్ని ప్రజా ప్రభుత్వం అమలు చేయడం హర్షణీయమని అన్నారు. ప్రజల సంక్షేమం, పేదల ఆర్థిక భద్రతే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు మరోసారి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు డీసీసీ కార్యదర్శి ధరావత్ భద్రు నాయక్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అనంతరంలో విషాదం..

కుసుమకు సర్పంచ్ మోతి వీరస్వామి ఘన నివాళి!

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన సర్పంచ్



కారేపల్లి, నవంబర్ 15 (లోకల్ గైడ్ న్యూస్) : మండలంలోని రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అనంతరం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఈసం కుసుమ (ఏడబ్ల్యూహెచ్) శనివారం రాత్రి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుసుమ మృతి విషయం తెలుసుకున్న రేగులగూడెం గ్రామ సర్పంచ్ వీసాం మోతి వీరస్వామి వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. కుసుమ భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు. కుసుమ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆప్తులను కోల్పోయిన కుటుంబానికి ధైర్యం చెప్పారు. గ్రామంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా వారికి అండగా ఉంటూ, సుఖదుఃఖాల్లో భాగస్వామిగా నిలవడం గ్రామస్థాయి ప్రజాప్రతినిధుల బాధ్యత అని ఈ సందర్భంగా సర్పంచ్ మోతి వీరస్వామి సంఘటన స్థలానికి చేరుకుని నివాళులర్పించడం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈసం ఐలయ్య, భాస్కర్, పాపారావు, సాంబయ్య, కాంగ్రెస్ నాయకుడు అద్దగోడ ఐలయ్య, సర్వయ్య తదితరులు పాల్గొని కుసుమకు ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

యువత ఉద్యోగాల కోసం

ఎదురుచూడకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ఎన్ఎస్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్): యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగడంతో పాటు ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం మంఖాల్ లో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ ఇండస్ట్రీస్ పరిశ్రమను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్ఎస్ ఇండస్ట్రీస్‌ను స్థాపించి పారిశ్రామికవేత్తలుగా నూతన ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న యువకులు విశాల్, సాగర్‌లను అభినందించారు. ఉన్నత విద్యను అభ్యసించిన యువత ఉద్యోగాల కోసం ఇతరులపై ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడాలనే సంకల్పంతో పరిశ్రమను స్థాపించడం అభినందనీయమన్నారు. తాము స్వయంగా పారిశ్రామికవేత్తలుగా ఎదగడంతో పాటు, ఇతరులకు కూడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు రావడం ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. యువ పారిశ్రామికవేత్తల ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, పరిశ్రమల స్థాపనకు అవసరమైన సహకారం అందిస్తుందని తెలిపారు. విశాల్, సాగర్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించాలనుకునే యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. వీరి విజయ ప్రయాణం మరెందరో యువతకు స్ఫూర్తినిస్తూ, స్వయం ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధి దిశగా ప్రోత్సహిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యువతలో ఉన్న నైపుణ్యం, ఆలోచనా శక్తి, సృజనాత్మకత సమాజ అభివృద్ధికి ఉపయోగపడాలని, వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజానికి ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాల్లో యువ పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీంద్ర రావు, సీపీఓ సౌమ్య, జిఎం ఇండస్ట్రీస్ శ్రీలక్ష్మి, పలు పారిశ్రామిక వేత్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: భంకపల్లి రాంరెడ్డి

సైబరాబాద్‌లో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్.. 282 మందిపై కేసులు

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు.. ప్రమాదాలకు కారణమైతే పదేళ్ల వరకు జైలు శిక్ష



సైబరాబాద్, నవంబర్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మొత్తం 282 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడినట్లు సైబరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ (అడ్మిన్) జి.నరేందర్ తెలిపారు. ఈ డ్రైవ్‌లో 233 మంది ద్విచక్ర వాహనదారులు, 11 మంది ఆటో డ్రైవర్లు, 36 మంది కార్ల డ్రైవర్లు, ఇద్దరు హెవీ వాహనదారులపై కేసులు నమోదు చేశారు. బ్లడ్ ఆల్కహాల్ కాన్సంట్రేషన్ (బీఏసీ) ఆధారంగా పరిశీలిస్తే.. 232 మంది 36 నుంచి 200 ఎంజీ/100 ఎంఎల్ మధ్య, 39 మంది 201 నుంచి 300 ఎంజీ/100 ఎంఎల్ మధ్య, 11 మంది 301 నుంచి 550 ఎంజీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ స్థాయితో పట్టుబడ్డారు. పట్టుబడిన వారందరినీ చట్టపరమైన చర్యల్లో భాగంగా కోర్టుకు హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)-2023లోని సెక్షన్ 105 కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ఠంగా పదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. గత వారం 185 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పరిష్కారం గత వారం 2026 నవంబర్ 09 నుంచి 2026 నవంబర్ 14 వరకు) కోర్టులు 185 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను పరిష్కరించాయి. వీరిలో 15 మందికి జరిమానాతో పాటు జైలు శిక్ష, తొమ్మిది మందికి జరిమానాతో పాటు సామాజిక సేవ, 161 మందికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడపకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, తమతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

శంషాబాద్ కార్గో రోడ్డు పై కొండచిలువ ప్రత్యక్షం.



మహేశ్వరం నవంబర్ 15, (లోకల్ గైడ్ న్యూస్) : మైలార్దేవ్ పల్లి నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టకు వెళ్లే కార్గో రోడ్డుపై ఆదివారం కొండ చిలువ ప్రత్యేక్షమైంది. కార్గో రోడ్డు లోని జల్‌పల్లి సర్కిల్ వద్ద పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు ఒక పెద్ద కొండ చిలువ ప్రత్యేక్షమవ్వడంతో షాక్ గురయ్యారు. నిత్యం రద్దీగా ఉండే రహదారిపై కొండచిలువ కనిపించగానే అటు ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. కొండ చిలువను చూసిన పెట్రోలింగ్ పోలీసులు పి.మల్లేష్, బి.కళ్యాణ్ వెంటనే అప్రమత్తమై ఫారెస్ట్ అధికారులకు , స్నేక్ క్యాచర్ మహమూద్ కు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు , స్నేక్ క్యాచర్ ఎంతో చాకచక్యంగా కొండచిలువను పట్టుకొని సంచిలో వేసి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పామును పట్టుకోవడంతో అక్కడ ఉన్న వాళ్ళంతా ఊపిరి పీల్చుకున్నాడు. వన్యప్రాణుల సంరక్షణ వల్ల జీవవైవిధ్యం లోని మార్పులకు , పర్యావరణ సమతుల్యత దెబ్బ తినకుండా ఉంటుందని పి. మల్లేశ్, బి. కళ్యాణ్ తెలిపారు. కొండచిలువకు ఎలాంటి అపాయం జరగకుండా ,వాహన దారులకు ఎలాంటి నష్టం జరగకుండాడిప్యూటీ అటవీ శాఖ అధికారి ఇర్షాద్ అహ్మద్, స్నేక్ క్యాచర్ మహమూద్ , పెట్రోలింగ్ పోలీసులు పి. మల్లేశ్ , కళ్యాణ్ లు ప్రజల ప్రశంసలు అందుకున్నారు.

సింగరేణి నుంచి జియో స్టార్ వేదికపై మెరిసిన ఆలియా తండా బిడ్డ!

నిరుపేద కుటుంబం నుంచి జియో స్టార్ వరకు గుగులోత్ కళ్యాణ్ స్ఫూర్తిదాయక ప్రస్థానం



కారేపల్లి (సింగరేణి), నవంబర్ 15(లోకల్ గైడ్ న్యూస్) : పేదరికం విజయానికి అడ్డుకాదని తన కృషి, పట్టుదలతో నిరూపించాడు సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామం ఆలియా తండాకు చెందిన గుగులోత్ కళ్యాణ్ (తండ్రి రాము). నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ముందుకు సాగిన కళ్యాణ్, నేడు జియో స్టార్ వేదికపై ప్రత్యేక గుర్తింపు పొందడంతో పాటు ప్రత్యేకంగా సత్కారం అందుకున్నారు. చిన్న తండా నుంచి ప్రారంభమైన కళ్యాణ్ ప్రయాణం జియో స్టార్ వంటి ప్రతిష్ఠాత్మక వేదికపై గుర్తింపు పొందే స్థాయికి చేరుకోవడం ఆలియా తండాతో పాటు ఉసిరికాయలపల్లి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఆయన సాధించిన ఈ విజయం తండాలోని యువతకు ఆదర్శంగా, ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. కష్టాలను చూసి వెనకడుగు వేయకుండా లక్ష్య సాధన దిశగా ముందుకు సాగిన కళ్యాణ్ ప్రయాణం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. పేదరికం ప్రతిభకు అడ్డుకాదని, పట్టుదలతో కృషి చేస్తే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని ఆయన నిరూపించారని హర్షం వ్యక్తం చేస్తున్నారు. కళ్యాణ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి తన గ్రామానికి, తండాకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని గ్రామస్తులు, తండావాసులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరాలి: పబ్బు రాజు గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 15 (లోకల్ గడ) : చౌటు ప్పల్ మున్సి పాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వ ర్యంలో మున్సిపాలిటీ పరిధి తాళ్ల సింగారం లోని రెండవ వార్డులో నూతన వార్డు అధ్యక్షుల ఎన్నికను ఆ ది ఎా ం ం నిర్వహించారు. వార్డు అధ్యక్షులుగా సుర్వి నరేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా మారుపాక ప్రభాకర్ గౌడ్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నా మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోగుదాల రమేష్ గౌడ్ మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, గోషిక వినయ్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ పిఏసిఎస్ చైర్ పర్సన్ మస్తాన్ బాబు యాదవ్, బొబ్బిల మురళి , పర్నే శివారెడ్డి సుర్వి నరసింహ గౌడ్, బత్తుల విప్లవ గౌడ్, పందుల రాజేష్ గౌడ్, దుబ్బాక ఆకాష్ రెడ్డి, ఎర్రగొని లింగస్వామి యాదవ్ ,అంతటి బాలరాజ్ గౌడ్, వర్కాల వెంకటకుమార్, సయ్యద్ వయ్యూద్దీన్. మట్టపల్లి యాదగిరి, ఊదరి నరసింహ, కొండాపురం గణేష్, మారుపాక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో 22 ఏ, ఎల్ ఆర్ ఎస్ బాధితులకు న్యాయం చేయాలి.

పట్టా పాస్ బుక్, నాల , ప్లాట్ నంబర్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

తెలంగాణ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ డిమాండ్.

ప్రభుత్వానికి విజ్ఞప్తి - లక్షల మంది ప్రజల కష్టాలు తీర్చాలని కోరిక.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో సామాన్య ప్రజలు, రైతులు, ప్లాట్లు కొన్న మధ్యతరగతి కుటుంబాలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను వెంటనే పరిష్కరించి లక్షల మందికి న్యాయం చేయాలని తెలంగాణ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంకా వేల ఎకరాలు 22- ఏ నిషేధిత జాబితాలో ఉండటం వల్ల రిజిస్ట్రేషన్లు కావడం లేదని, కోర్టు తీర్పులు వచ్చి 22- ఏ నుండి తొలగించినా రెవెన్యూ రికార్డుల్లో అప్డేట్ చేయకపోవడం వల్ల రైతులు, ప్లాట్ల కొనుగోలుదారులు బ్యాంక్ లోన్లు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 2020లో ఎల్ ఆర్ ఎస్ కోసం రూ.10 వేలు చెల్లించిన లక్షల మంది బాధితులకు నాలుగేళ్లయినా ఆమోద పత్రాలు ఇవ్వలేదని, రశీదు ఉన్నా ఇళ్లు కట్టుకోలేక, రిజిస్ట్రేషన్ చేసుకోలేక అద్దె ఇళ్లలోనే ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణి స్థానంలో భూ భారతి వచ్చినా పట్టా పాస్ బుక్ లు, మ్యుటేషన్ లు నెలల తరబడి పెండింగ్ లో ఉన్నాయని, 30 రోజుల్లో పట్టా పాస్ బుక్ ఇచ్చే స్పష్టమైన విధానం తీసుకురావాలని, నాల కన్వర్షన్ కు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, లేఅవుట్ అప్రూవల్ తోనే ఆటోమేటిక్ నా ల ఇవ్వాలని, 2 ఎకరాల కంటే తక్కువ ఉంటే లేఅవుట్ కు పర్మిషన్ ఇవ్వకపోవడం వల్ల చిన్న రైతులు నష్టపోతున్నారని, రేరా అనుమతి ఉంటే చాలని, ఒకే సర్వే నంబర్ లో 50 ప్లాట్లు ఉన్నా ప్లాట్ నంబర్, లేఅవుట్ మ్యాప్ తో రిజిస్ట్రేషన్ చేయకపోవడం వల్ల కొనుగోలుదారులకు తమ ప్లాట్ ఏదో తెలియడం లేదని, దీనికి జి. ఓ. ఇవ్వాలని, లింక్ డాక్యుమెంట్స్ ను 1954 నుండి కాకుండా 13 ఏళ్లకు పరిమితం చేయాలని, మార్కెట్ వాల్యూ ప్రతి ఏడాది పెంచడం వల్ల రిజిస్ట్రేషన్ ఫీజులు భరించలేకపోతున్నారని, దీన్ని వెంటనే ఆపాలని, హెచ్ఎండిఏ/ డిటిసిపి పర్మిషన్లకు 6 నెలల నుండి ఏడాది పడుతోందని సింగిల్ విండో విధానం తీసుకురావాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కరిస్తే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది ప్రజల కష్టాలు తీరతాయని, అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట సూర్యాపేట రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, జలగం సత్యం గౌడ్. జిల్లా ప్రధాన కార్యదర్శి, వెన్న శ్రీనివాస్ రెడ్డి. రాష్ట్ర కార్యదర్శి, ఖమ్మం పాటి అంజయ్య గౌడ్. జిల్లా కార్యదర్శి ఐతగాని మల్లయ్య గౌడ్. జిల్లా సహాయ కార్యదర్శి, పట్టేటి కిరణ్. వెంకటరెడ్డి, రసీదు, మదనచారి. శేఖర్, రాపర్తి జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి అండగా వాకర్స్ అసోసియేషన్

ఇద్దరు బాధితులకు పదహారు వేలు ఆర్థిక సహాయం



పెద్దపల్లి జిల్లా నవంబర్ 15 (లోకల్ గైడ్) : ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, మానవతా విలువలను చాటుతూ సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారిని, ప్రమాదాల బారినపడి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని



ఆదుకోవాలనే సంకల్పంతో ముందుకు వచ్చి తమ వంతు సహాయాన్ని అందించారు. సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రినగర్‌కు చెందిన మంగళ రాము క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా, ఇటీవల రోడ్డు ప్రమాదంలో వాలీబాల్ క్రీడాకారుడు, హర్ష హైస్కూల్ కరస్పాండెంట్ ఇక్బాల్ గాయపడ్డారు. వీరి పరిస్థితిని తెలుసుకున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించి, ఇరువురికీ కలిపి పదహారు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, సమాజంలో ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి ఊహించని పరిస్థితుల్లో బాధిత కుటుంబాలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటాయని, అలాంటి సమయంలో చిన్నపాటి ఆర్థిక సహాయం కూడా వారికి ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు.సేవాభావంతో ఇలాంటి కార్యక్రమాలను చేపడుతూ, అవసరమైన వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు వాకర్స్ అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. సమాజంలో మానవత్వం, పరస్పర సహకారం, సేవా దృక్పథం పెంపొందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చొప్పరి సుమన్, ప్రధాన కార్యదర్శి నిట్టూరి శ్రీనివాస్, కోశాధికారి కామిని శ్రీకాంత్, సభ్యులు కొమురవెల్లి భాస్కర్, పల్ల సురేష్, రాజేంద్రప్రసాద్, ఉల్లంగుల శ్రీనివాస్, ఎనగందుల మల్లేశం, కోడెం అజయ్, వల్స మల్లేశం, పైడ ఆంజనేయులు, కట్ల రాజమౌళి, సుంక వేణు, మహమ్మద్ ఖాసీం, దూడం లింగమూర్తి, శ్రీగిరి సుధాకర్, కామిని వెంకటేశం, రామకృష్ణ, దేవరకొండ ప్రకాష్, రాఘవులు, జగన్, గెల్లు మధుకర్, బూడిద స్వామి, ఎలగందుల ఎల్లయ్య, కోయ్య డ సంతోష్, ఎం డి ముస్తఫా, సిరిపురం రమేశ్, రాజు, తిరుపతి, సలకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదిగి వ్యాపారవేత్తలుగా మారాలి

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్15 (లోకల్ గైడ్ న్యూస్) : మహిళా సంఘాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయం, మహిళా సమాఖ్య(వీవో) భవనాలను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, కుడా చైర్ పర్సన్ గుండు సుధారాణి లతో కలిసి ప్రారంభించిన రాష్ట్ర మంత్రి అనసూయ సీతక్క.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వ్యాపారవేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా సంఘాలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ఆదివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయం, మహిళా సమాఖ్య(వీవో) భవనాలను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో కలిసి రాష్ట్ర మంత్రి అనసూయ సీతక్క ప్రారంభించారు. అదేవిధంగా చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం మంత్రి చేతుల మీదుగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ.. పేదరికం లేని సమాజాన్ని చూడాలని, పేదరికంతో బాధపడకూడదు అనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో గరీబీ హఠావో నినాదంతో పేదరిక నిర్మూలనకు, నిరుపేదలకు ఇళ్లు, భూములు అందించేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని గుర్తు చేశారు.అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఇందిరమ్మ పేరుతో మహిళా శక్తిని బలోపేతం చేసే కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందన్నారు.మహిళలు సంతోషంగా, ఆర్థిక స్వావలంబనతో ఉన్నప్పుడే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని,తల్లి సంతోషంగా ఉంటేనే పిల్లల భవిష్యత్తు బాగుంటుందని పేర్కొన్నారు.మహిళలు సంతోషంగా ఉండాలని సంకల్పంతో మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి ద్వారా వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో దాదాపు 70 లక్షల మంది మహిళలు సంఘాల్లో సభ్యులుగా ఉన్నారని, గత 3 సంవత్సరాల్లో బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి ద్వారా మహిళా సంఘాలకు సుమారు రూ.70 వేల కోట్ల రుణాలు అందించినట్లు వివరించారు. ఒక్కో సంఘానికి రూ.10 లక్షల వరకు అందించే రుణాలపై వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తోందని, వడ్డీ మొత్తాన్ని తిరిగి మహిళల ఖాతాల్లో జమ చేస్తోందని చెప్పారు. గతంలో మహిళా సంఘాలు పొదుపు, కుటుంబ అవసరాలకే పరిమితమయ్యేవని, ప్రస్తుతం వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. మేడారం జాతర సందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు సుమారు రూ.3 కోట్ల రుణాలు అందించి వ్యాపార అవకాశాలు కల్పించామని, కేవలం 10 రోజుల్లో వారు సుమారు రూ.6 కోట్ల లాభాలు ఆర్జించారని తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన సరస్ మేళాలో గ్రామీణ మహిళలు తయారుచేసిన వస్త్రాలు, అల్లికలు, బొమ్మలు, ఇతర ఉత్పత్తుల విక్రయాలకు అవకాశం కల్పించగా, 10 రోజుల్లో సుమారు రూ.10 కోట్ల సంపాదించారని వివరించారు. హైదరాబాద్ హైటెక్ సిటీలో మహిళా సంఘాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచితంగా షాపులు కేటాయించారని పేర్కొన్నారు.మహిళలు వివిధ రంగాల్లో వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం ప్రత్యేక అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. నియోజకవర్గానికి ఒకటి మత్స్యకార మహిళలకు మొబైల్ ఫిష్ అవుట్‌లెట్లు అందించి, శిక్షణ కల్పిస్తున్నామని చెప్పారు. తన ములుగు నియోజకవర్గంలో గతంలో తలపై చేపల బుట్ట పెట్టుకుని విక్రయించిన మల్లమ్మ అనే మహిళకు వాహనం అందించి శిక్షణ ఇవ్వడంతో ప్రస్తుతం రోజుకు రూ.10వేల వరకు ఆదాయం పొందుతున్నారని ఉదాహరణగా వివరించారు.మహిళా సంఘాల సభ్యుల కుటుంబాలకు భరోసా కల్పించేందుకు బీమా సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే హసన్పర్తి మండలంలో మరణించిన 7 మంది సభ్యులకు రూ. 56లక్షల రుణాలను మాఫీ చేసినట్లు పేర్కొన్నారు.ప్రమాదవశాత్తు మరణించిన మహిళా సంఘం సభ్యురాలి కుటుంబానికి రూ.10 లక్షల ప్రమాద బీమా అందించినట్లు చెప్పారు. రుణం తీసుకున్న



మహిళ మరణిస్తే ఆమె కుటుంబాన్ని బ్యాంకుల నుంచి రుణ వసూలు ఒత్తిడికి గురిచేయకుండా రుణ బీమా సదుపాయం కల్పించామని వివరించారు. మహిళలకు నచ్చే విధంగా చీరలను అందిస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకుల నిర్వహణ బాధ్యతలు అప్పగించడంతో నెలకు రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఏర్పడిందన్నారు. మండల సమాఖ్యలకు బస్సులు కొనుగోలు చేసేందుకు రూ.30 లక్షల వరకు సహాయం, సబ్సిడీ కల్పిస్తున్నామని, ఒక్కో బస్సు ద్వారా నెలకు రూ.70 వేల వరకు మండల సమాఖ్య ఖాతాలో ఆదాయం జమ అవుతోందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలను కూడా మహిళా సంఘాలకు అప్పగించామని, గత సంవత్సరం వానాకాలం సీజన్‌లో మహిళల కష్టం, కృషి ఫలితంగా మహిళా సంఘాలకు కమిషన్ కింద సుమారు రూ.160 కోట్ల లాభం వచ్చినట్లు వివరించారు.గ్రామీణ ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ యూనిట్లు, గోదాముల నిర్వహణ, ఇందిర మహిళా శక్తి భవనాలు, ఆత్మగౌరవ భవనాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గోదాముల నిర్మాణానికి రూ.30 లక్షల వరకు సహాయం అందిస్తున్నామని, మహిళా శక్తి భవనాల పక్కన షెడ్ల నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో మహిళా సంఘాలకు మ్యారేజ్ ఫంక్షన్ హాళ్లు కూడా అందిస్తామని వెల్లడించారు. మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగడానికి ప్రోత్సాహాన్ని అందించాలని సూచించారు.మహిళల భద్రత, ఆత్మగౌరవానికి ప్రాధాన్యతనిస్తూ ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరుతోనే మంజూరు చేస్తున్నామని మంత్రి తెలిపారు.కల్తీ ఆహార పదార్థాలు వంటి సమస్యల నేపథ్యంలో మహిళలు ఇంటి పెరడులో కూరగాయలు, పండ్ల మొక్కలు పెంచాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కలెక్టరేట్‌లు, ఎంపీడీఓ కార్యాలయాలు, ఆసుపత్రులు, సచివాలయం తదితర ప్రాంతాల్లో మహిళా సంఘాల ద్వారా తయారుచేసిన భోజనం, సకినాలు, ఇతర సంప్రదాయ ఆహార పదార్థాలను విక్రయించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇప్పటికే సుమారు 250 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మహిళలు తయారుచేసే ఆహారంలో కల్తీ లేకుండా, నాణ్యతతో పాటు ప్రేమను అందిస్తారనే నమ్మకంతో వీటికి అమ్మ చేతి వంట అనే భావనతో ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు.బట్టల తయారీ, అల్లికలు, ఆభరణాల తయారీ, వస్త్రాల విక్రయం తదితర రంగాల్లో మహిళలు స్వయం ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. పెన్షన్ల మంజూరులోనూ మహిళా సంఘాలకు బాధ్యతలు అప్పగించామని మంత్రి తెలిపారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.భర్తను కోల్పోయిన మహిళలు, ఒంటరి మహిళలను గుర్తించి అర్హులైన వారికి పెన్షన్లు అందించేందుకు మహిళా సంఘాల ద్వారా సర్వే నిర్వహించామని చెప్పారు.అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల పరిశీలన అనంతరం సుమారు 4.5 లక్షల మంది అర్హుల తుది జాబితా సిద్ధమైందని, 19వ తేదీ తర్వాత వారి బ్యాంకు ఖాతాల్లో పెన్షన్ డబ్బులు జమ అవుతాయని వెల్లడించారు. మిగిలిన అర్హుల కోసం కూడా త్వరలో మరోసారి సర్వే నిర్వహించి పెన్షన్లు అందిస్తామని హామీ ఇచ్చారు.మల్లారెడ్డి పల్లి గ్రామంలో రూ. 20లక్షలతో గ్రామ పంచాయతీ భవనం,10 లక్ష్మలతో వీవో మహిళా భవనం, అంగన్‌వాడీ కేంద్రాలు, సీసీ రోడ్లు, రూ. 3.50కోట్లతో ఇక్కడ బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. పేద మహిళలకు మేలు జరగాలని ఉద్దేశంతోనే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని పేర్కొన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను అందిస్తున్నామని, సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని చెప్పారు. రాబోయే కాలంలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామని, విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామంలో మ్యారేజ్ హాళ్లు, పాఠశాలలకు ప్రహరీ గోడలు, గ్రంథాలయ భవనాలు, సీసీ రోడ్లు, మహిళా భవనాలకు అదనపు షెడ్లు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపాలని సర్పంచ్‌కు సూచించామని తెలిపారు. రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి నుంచి కట్టుబడి ఉందని, గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రుణమాఫీ అమలు చేయగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ చేస్తున్నారని పేర్కొన్నారు. సన్నధాన్యానికి బోనస్ అందిస్తూ, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు.ఈ మండలంలో సుమారు 574 పెన్షన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇంకా అర్హత ఉన్నవారు ఎవరైనా ఉంటే దరఖాస్తులు స్వీకరించి, వారికి కూడా పెన్షన్లు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులు, విద్యార్థులు, మహిళలు, పేదల పక్షాన నిలుస్తుందని, అభివృద్ధి, సం

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

రాష్ట్రస్థాయి పోటీలో సత్తాచాటిన సంఘమాల వేదశ్రీ

జామ్ పోటీలో ప్రథమ బహుమతి..విలువైన ల్యాప్‌టాప్ కైవసం



సైబరాబాద్, నవంబర్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : చిల్డ్రన్స్ డే సందర్భంగా టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ఆధ్వర్యంలో పెగా టెక్నాలజీస్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో కొత్తగూడ ఎంపీపీఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థిని సంఘమాల వేదశ్రీ అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించింది. ఈ పోటీల్లో భాగంగా నిర్వహించిన జస్ట్ ఏ మినిట్ (జామ్) కార్యక్రమంలో 'గ్రాస్‌రూట్స్ ఎంటర్‌ప్రెన్యూర్' అనే అంశంపై వేదశ్రీ మూడు నిమిషాల పాటు అనర్గళంగా, ఆత్మవిశ్వాసంతో ప్రసంగించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. తన వాక్చాతుర్యం, విషయ పరిజ్ఞానం, ప్రతిభతో అందరినీ ఆకట్టుకుని రాష్ట్రస్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ రమేష్ చేతుల మీదుగా విలువైన ల్యాప్‌టాప్‌ను బహుమతిగా అందుకుంది. వేదశ్రీ సాధించిన విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిని తీర్చిదిద్దిన ఆంగ్ల ఉపాధ్యాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ రాజ్‌లను అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు తమలోని ప్రతిభను వెలికితీసే వివిధ కార్యక్రమాల్లో పాల్గొనాలని, వేదశ్రీ విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లల ఆసక్తులను గుర్తించి, వారికి ఇష్టమైన రంగాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. సరైన ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఉంటే గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం రాష్ట్రస్థాయిలో అద్భుత విజయాలు సాధించగలరని ఈ విజయం నిరూపించింది.

అనుమతి లేకుండానగరంలో విచ్చలవిడిగా ఫ్లెక్సీల ఏర్పాటు చేస్తున్న పట్టించుకొని మున్సిపల్ అధికారులు

లక్షల రూపాయలు మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు



కరీంనగర్ నవంబర్ 15 లోకల్ గైడ్ ప్రతినిధి : కరీంనగర్ నగరంలో ప్రధాన కూడళ్ళు, ప్రధానరోడ్డు, మధ్యలో ఉన్న పోల్స్ వెంట ఎక్కడపడితే అక్కడ అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోక పోవడం సిగ్గుచేటైన చర్యని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో మున్సిపల్ అధికారులను విమర్శించారు. గత కొద్ది కాలంగా కరీంనగర్ నగరంలో మున్సిపల్ అధికారుల నుండీ ఎలాంటిఅనుమతి లేకుండా రాజకీయ నాయకులు, వ్యాపారవేతలు, వాణిజ్య సంస్థలు, పాల డైరీలు, విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ ప్రధాన కూడల్లు, జాతీయ నేతల విగ్రహాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ సైతం కనిపించకుండా కమ్మి వేస్తూ కరీంనగర్ అందాన్ని నగరానికి వచ్చేప్రజలకు కనిపించకుండా కమ్మివేస్తున్నారని, ఫ్లెక్సీలు రోడ్లపై కట్టడంతో పాదాచారులు,వాహనదారులు వెళుతున్నప్పుడు,గాలి, వర్షం వచ్చినప్పుడు తీవ్ర ఇబ్బందులు, యాక్సిడెంట్లు అవుతూ గాయాల పాలవుతున్నారని ఒక్కోసారి రోడ్డు కూడా కనిపించడం లేదని అనుమతి లేని వారిపై, రోడ్లపై, జాతీయ నేతల విగ్రహాల వద్ద, మధ్యల ఉన్న పోల్స్, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద కట్టే వారిపై వెంటనే మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని పైడిపల్లి రాజుడిమాండ్ చేశారు. అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా ఫ్లెక్సీలు కట్టడం వల్ల మున్సిపల్ కి లక్షల రూపాయలు గండి పడుతున్నాయని దీనిపై మున్సిపల్ కమిషనర్ వెంటనే ఉన్నత స్థాయి సమీక్ష ఏర్పాటు చేసి అక్రమంగా, అనుమతి లేకుండా కట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో చేపడతామని మున్సిపల్ అధికారులు పైడిపల్లి రాజు హెచ్చరించారు.

ఘనంగా పుట్ట వినయ్ కుమార్ కుమార్తెల నూతన వస్త్రాలంకరణ వేడుక

కుటుంబ సమేతంగా ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించిన..మిద్దెల మల్లారెడ్డి



శేరిలింగంపల్లి, నవంబర్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : శేరిలింగంపల్లి మండలానికి చెందిన స్వర్గీయ పుట్ట రాములమ్మ, పుట్ట రమేష్ గౌడ్‌ల దివ్య ఆశీస్సులతో పుట్ట ఉమామహేశ్వరి, సీనియర్ జర్నలిస్ట్ వినయ్ కుమార్ గౌడ్ దంపతుల కుమార్తెలు ఆరుషి పుట్ట, ఆభన పుట్ట నూతన వస్త్రాలంకరణ వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్తీక శుక్ల పంచమి శుభసందర్భంగా హైదరాబాద్ గండిపేట మండలం జన్వాడ గ్రామం ఇంద్రారెడ్డి నగర్‌లోని సమృద్ధి కన్వెన్షన్స్ అండ్ లాన్స్‌లో ఈ వేడుకను కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో వైభవంగా జరిపారు. ఈ శుభకార్యానికి ముఖ్య అతిథిగా మిద్దెల మల్లారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆరుషి, ఆభనలకు నూతన వస్త్రాలు అలంకరించి, వారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. చిన్నారులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో అమ్మమ్మ, తాతయ్య చింతకింది హేమలత, గోవర్ధన్ గౌడ్‌తో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, ఆత్మీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారుల సంప్రదాయ వేడుకను పురస్కరించుకుని బంధుమిత్రుల రాకతో కన్వెన్షన్ ప్రాంగణం సందడిగా మారింది. కుటుంబ సభ్యులు అతిథులకు ఆత్మీయ స్వాగతం పలికి, ప్రత్యేక ఏర్పాట్లతో ఆతిథ్యం అందించారు. ఈ సందర్భంగా పుట్ట కుటుంబ సభ్యులు మాట్లాడుతూ..తమ కుమార్తెల శుభకార్యానికి విచ్చేసి ఆశీర్వదించిన ముఖ్య అతిథి మిద్దెల మల్లారెడ్డి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ మిత్రులు, బంధువులు, కాలనీ వాసులు, నాయకులు, తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి బాటలు వేస్తున్న కట్టంగూరు గ్రామపంచాయతీ!







నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్ : కట్టంగూరు గ్రామపంచాయతీ సర్పంచ్ ముక్కమాల శ్యామల శేఖర్ చొరవతో, ఆపద్బాంధవ ఫౌండేషన్ సహకారంతో ఫాక్స్‌కాన్ కంపెనీ ఆధ్వర్యంలో గ్రామ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో జాబ్ మేళా నిర్వహించారు.ఈ జాబ్ మేళాకు 150 మందికి పైగా యువత ఉత్సాహంగా పాల్గొనగా, వివిధ దశల ఎంపిక ప్రక్రియ అనంతరం సుమారు 100 మంది వరకు ఉద్యోగాలకు ఎంపిక కావడం విశేషం. సర్పంచ్ అంటే కేవలం విద్యుత్ సమస్యలు, పారిశుధ్య పనులు, రోడ్ల మరమ్మతులకే పరిమితం కాకుండా, గ్రామ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారికి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేయడం అభినందనీయం.గ్రామాభివృద్ధి అంటే కేవలం మౌలిక సదుపాయాల కల్పన మాత్రమే కాదు.. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి వారి కుటుంబాల్లో ఆర్థిక భరోసా నింపడం కూడా! ఈ కార్యక్రమం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, సర్పంచ్ ముక్కమాల శ్యామల శేఖర్ చొరవను అభినందిస్తున్నారు. ఇలాంటి ఉపాధి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి గ్రామ యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాలని ఆకాంక్షిస్తున్నారు.ప్రజా ప్రతినిధి అంటే కేవలం సమస్యలను పరిష్కరించేవారు మాత్రమే కాదు.. ప్రజల భవిష్యత్తుకు బాటలు వేసేవారు కూడా అన్నారు . ఈ కార్యక్రమం లో వార్డ్ మెంబర్ లు ఏకుల సుజాత సైదులు ,ఏనుగు సైదులు శ్రీరాం సంధ్య వీరెశ్ ,పులకరమ శ్రీను, కళ్లెం నాగేశ్వర్ రావు తదితరుల పాల్గోన్నారు.

ఎరుపెక్కిన నల్లగొండ

ఎర్రజెండాల హోరు.. నినాదాల జోరు..
రైతు మహాప్రదర్శనతో దద్దరిల్లిన నల్లగొండ..
ఎటుచూసినా ఎర్రసైన్యమే.
నాటి సాయుధ పోరాట స్ఫూర్తి.. నేడు రైతాంగ మహాప్రదర్శన రూపంలో ప్రతిధ్వని.
దింసా నృత్యాలు.. కోలాటాలు.. చెక్కభజనలు.. డీజే సప్పులు.. ఎడ్లబండ్ల సందడి.
నాలుగు కిలోమీటర్ల మేర కదం తొక్కిన రైతాంగం..
విప్లవాల ఖిల్లాపై ఎర్రజెండాల ప్రభంజనం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : నల్లగొండ జిల్లా విప్లవాల ఖిల్లాగా వేరుగాంచిన నల్లగొండ జిల్లా కేంద్రం మరోమారు ఎర్రజెండాల రెపరెపలతో, రైతు నినాదాలతో ఎరుపెక్కింది. ఎన్నో ఉద్యమాలకు ఊపిరిపోసిన ఖిల్లా... చరిత్రలో ఎన్నో ప్రజా పోరాటాలకు వేదికైన నల్లగొండ మరోసారి ఎర్రజెండాల రెపరెపలతో పులకించిపోయింది. అడుగడుగునా రైతాంగ ఉత్సాహం.. వీధివీధినా విప్లవ నినాదాల హోరు.. ఎటుచూసినా ఎర్రజెండాల సందడితో జిల్లా కేంద్రం అట్టుడికిపోయింది.అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభల సందర్భంగా నల్లగొండ పట్టణంలో అదివారం నిర్వహించిన రైతుల మహాప్రదర్శన అట్టహాసంగా సాగింది.వేలాది మంది రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజాసంఘాల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొని తమ ఐక్యతను చాటుకున్నారు. ఈ మహాప్రదర్శనతో పట్టణ వీధులన్ని ఎర్రజెండాల రెపరెపలతో ఎరుపెక్కాయి. రైతాంగ ఐక్యతను చాటుతూ సాగిన ఈ మహాప్రదర్శనలో సంప్రదాయ కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆదివాసీల సంప్రదాయ దింసా నృత్యాలు అడుగడుగునా ఉత్సాహాన్ని నింపగా, కోలాటాల లయబద్ధమైన అడుగులు, చెక్కభజనల హోరు, డీజే సప్పుల దరువులతో పట్టణ వీధులు మారుమోగాయి.ఎర్రజెండాలు చేతబూనిన రైతులు, కార్మికులు, ప్రజాసంఘాల ప్రతినిధుల వినాదాలతో నల్లగొండ పురవీధులు ఉద్యమ గీతాన్ని ఆలపించాయి.ముఖ్యంగా కార్పొరేట్ శక్తుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా రూపొందించిన వినూత్న ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వ్యవసాయ రంగంపై కార్పొరేట్ పెత్తనాన్ని ప్రశ్నిస్తూ రూపొందించిన ప్రదర్శనలు రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను కళ్లకు కట్టినట్లు చూపించాయి. మొత్తంగా రైతు మహాప్రదర్శనతో నల్లగొండ పట్టణం పండుగ వాతావరణాన్ని తలపించగా, ఎర్రజెండాల నినాదాలు, కళారూపాలు, రైతాంగ ఐక్యత అఖిల భారత రైతు సంఘం మహాసభలకు ప్రత్యేక ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి పురిటిగడ్డగా, భూమి కోసం భుక్తి కోసం సాగిన మహత్తర పోరాట చరిత్రకు సాక్షిగా నిలిచిన నల్లగొండ జిల్లా మరోసారి రైతాంగ ఉద్యమానికి నాంది. పలికేందుకు సిద్ధమైంది. ఒకప్పుడు పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన వీర తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తిని చాటుతూ నల్లగొండ పట్టణంలో నిర్వహించిన రైతాంగ మహాప్రదర్శన చరిత్రలో నిలిచిపోయేలా సాగింది. మర్రిగూడ బైపాస్ నుంచి ఎన్జీ కళాశాల వరకు సాగిన ఈ భారీ ప్రదర్శన రైతాంగ ఐక్యతను, పోరాట స్ఫూర్తిని చాటిచెప్పింది. సుమారు నాలుగు కిలోమీటర్ల మేర రెండు గంటలకు పైగా సాగిన ఈ ప్రదర్శన పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఆదివాసీ, గిరిజనుల సంప్రదాయ నృత్యాలు, మహిళల కోలాటాలు, పురుషుల చిరుత భజనలు, డీజే సప్పులు, డప్పు చప్పుళ్లతో నల్లగొండ పట్టణం మార్మోగిపోయింది. ప్రదర్శనకు ముందు వరుసలో రెడ్ షర్ట్ వాలంటీర్లు నిర్వహించిన కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్రమశిక్షణతో సాగిన వారి కవాతు ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఎర్ర బండ్ల ప్రదర్శన గ్రామీణ రైతాంగ సంస్కృతిని ప్రతిబింబిస్తూ పట్టణ ప్రజల హృదయాలను దోచుకుంది. మరోవైపు కార్పొరేట్ శక్తులకు, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన గళం వినిపిస్తూ అంబానీ, అదానీ, మోదీ పేర్లతో ఏర్పాటు చేసిన భారీ దిష్టిబొమ్మను రైతులు దగ్ధం చేశారు. రైతుల సమస్యలు, కార్పొరేట్ ఆదిపత్యం, వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లపై తమ నిరసనను ఈ సందర్భంగా చాటిచెప్పారు.

ఆదివాసీ దింసా నృత్యాలు, కోలాటాలు, ఎడ్లబండ్ల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ....

అఖిల భారత రైతు సంఘం మహాసభల సందర్భంగా నిర్వహించిన రైతుల మహాప్రదర్శన నల్లగొండ పట్టణంలో కనువిందు చేసింది. ఈ మహాప్రదర్శనలో ఆదివాసీల సంప్రదాయ దింసా నృత్యాలు, కోలాటాలు, చెక్కభజనలు, డీజే సప్పులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎర్రజెండాలు చేతబూని రైతులు చేసిన నినాదాలతో నల్లగొండ పట్టణ వీధులు మారుమోగాయి. ఇక గ్రామీణ వ్యవసాయ సంస్కృతికి అద్దం పట్టిన ఎడ్లబండ్ల ప్రదర్శన సంప్రదాయ కళారూపాలు, రైతాంగ పోరాట స్ఫూర్తి కలగలిసి మహాప్రదర్శనకు ప్రత్యేక శోభను తీసుకొచ్చింది. సంప్రదాయాన్ని, రైతుల సంస్కృతి, గ్రామీణ జీవన విధానం, వ్యవసాయ వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ అలంకరించిన ఎడ్లబండ్ల వీధుల్లో సాగుతుంటే చూపరులు ఆసక్తిగా తిలకించారు. ఆధునిక ప్రదర్శనల నడుమ పల్లె జీవన పరిమళాలను గుర్తుచేసిన ఎడ్లబండ్ల సందడి. అందరినీ ఆకట్టుకుంది. ఒకవైపు ఆదివాసీ కళా వైభవం.. మరోవైపు రైతాంగ పోరాట స్ఫూర్తి.. ఇంకోవైపు ఎర్రజెండాల రెపరెపలు.. వీటన్నింటి కలయికతో నల్లగొండలో రైతు మహాప్రదర్శన అద్భుత దృశ్యంగా ఆవిష్కృతమైంది. పోరాటాల ఖిల్లా నల్లగొండలో రైతాంగ ఐక్యతను చాటిన ఈ మహాప్రదర్శన అఖిల భారత రైతు సంఘం మహాసభలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రదర్శన కేవలం ఊరేగింపుగా కాకుండా, రైతాంగ హక్కుల కోసం భవిష్యత్తులో సాగబోయే ఉద్యమాలకు సంకేతంగా నిలిచింది.

మహా ప్రదర్శనకు ఘన స్వాగతం....

రైతాంగ అగ్రనాయకులు ముందుండి నడిపించగా, వేలాదిగా తరలివచ్చిన రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు ప్రదర్శనలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ రైతాంగ మహా పాదర్శనకు నల్లగొండ పట్టణంలోని పలు ప్రజాసంఘాలు ఘన స్వాగతం పలికాయి. యుటీఎఫ్, సీఐటీయు, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐలాంటి ప్రజా సంఘాలు రోడ్డు వెంట నిలబడి ప్రదర్శనకు స్వాగతం లుకుతూ వారిపై పూలవర్షం కురిపించారు.

బ్లాక్ బెల్ట్ ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా మారబోయిన రవి యాదవ్

క్రీడాకారులకు బ్లాక్ బెల్టులు, ట్రోఫీలు అందజేసి అభినందించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు



సైబరాబాద్, నవంబర్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : ఏంఎస్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ ప్రదానోత్సవ కార్యక్రమానికి శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అకాడమీ నిర్వాహకులు శ్రీధర్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన క్రీడాకారులకు మారబోయిన రవి యాదవ్ చేతుల మీదుగా బ్లాక్ బెల్టులు, ట్రోఫీలు అందజేసి అభినందించారు. క్రీడాకారుల ప్రతిభను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..మార్షల్ ఆర్ట్స్ కేవలం క్రీడ మాత్రమే కాదని, విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో పాటు ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించే గొప్ప విద్య అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి చిన్న వయస్సు నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడాకారులు ఇదే స్ఫూర్తితో నిరంతరం సాధన చేస్తూ ఉన్నత స్థాయికి ఎదిగి, తమ ప్రతిభతో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించిన శ్రీధర్‌కు, ఏంఎస్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులకు మారబోయిన రవి యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రతి అర్హులైన కుటుంబానికి అండగా ప్రజా ప్రభుత్వం...

సంక్షేమమే లక్ష్యంగా ఆర్థిక భరోసా!

నూతన పింఛన్ల పంపిణీ । కళ్యాణలక్ష్మి -- షాదీ ముబారక్ చెక్కుల అందజేత





లోకల్ గైడ్ (15నవంబర్ కామారెడ్డి టౌన్) : మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని సొసైటీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సంక్షేమ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు గారు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ ఏలే మల్లికార్జున్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్లు, కళ్యాణలక్ష్మి -- షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు అండగా నిలుస్తూ, సామాజిక భద్రతతో పాటు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి గారు, సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు... ప్రతి పేద కుటుంబానికి భరోసా... ప్రతి ఇంటా సంతోషం -- ఇదే ప్రజా ప్రభుత్వ సంకల్పం

తెలంగాణ లో కొత్తగా 4లక్షల 63వెల857 మందికి పింఛన్లు మంజూరు..

ఈనెల19న ఖాతాల్లోకి నగదు,బదిలీ కానుంది

Sl. No.	DISTRICT	Total	Widow	Disabled	Toddy Tapers	Weavers	Single Women
1	Adilabad	13065	8729	2532	33	0	1771
2	Bhadradri-Kothagudem	15899	9522	3453	47	0	2877
3	Hanumakonda	11850	6330	3133	1254	285	848
4	Hyderabad	35730	24956	6043	13	4	4714
5	Jagtial	11097	5611	1941	1842	101	1602
6	Jangaon	9493	5264	2326	1170	215	518
7	Jayashankar-Bhupalpalli	6457	3773	1461	587	98	538
8	Jogulamba-Gadwal	9648	5086	2993	275	282	1012
9	Kamareddy	11727	7305	2424	388	4	1606
10	Karimnagar	14284	7056	4019	1503	379	1327
11	Khammam	22801	11715	6827	1222	79	2958
12	Komarabheem-Asifabad	7712	5019	1414	34	2	1243
13	Mahabubabad	12204	7159	2756	1030	19	1240
14	Mahabubnagar	12659	7542	3377	251	19	1470
15	Mancherial	10245	6233	2072	325	22	1593
16	Medak	11269	7514	1953	545	0	1257
17	Medchal-Malkajgiri	25671	18010	5203	150	18	2290
18	Mulugu	4087	2624	786	97	15	565
19	Nagarkurnool	11873	7717	2365	360	0	1431
20	Nalgonda	26546	12866	7007	3492	465	2716
21	Narayanpet	7405	5108	733	146	53	1367
22	Nirmal	8953	4841	2675	168	1	1268
23	Nizamabad	18481	10868	3989	752	1	2971
24	Peddapalli	11543	6636	2352	1225	60	1270
25	Rajanna-Sircilla	7327	3118	1743	1066	910	490
26	Rangareddy	30232	20249	5712	1505	123	2643
27	Sangareddy	18290	13087	2491	456	5	2251
28	Siddipet	11073	6865	1878	1353	56	921
29	Suryapet	17914	9121	3747	2546	46	2454
30	Vikarabad	14587	9905	2442	374	3	1863
31	Wanaparthy	8300	4636	2439	144	63	1018
32	Warangal	11707	6625	2945	924	191	1022
33	Yadadri-Bhuvanagiri	13728	6806	2993	2167	932	830
	Total	463857	277894	100224	27444	4451	53844

వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, నవంబర్15(లోకల్ గైడ్ న్యూస్) : రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 4,63,857 మందికి ప్రభుత్వం పింఛన్లను మంజూరు చేసింది. ఇప్పటికే మంత్రులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 19న లబ్ధిదారుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోకి పింఛన్ సొమ్మును జమ చేసేందుకు సెర్ప్ (గ్రామీణ్రా) ఏర్పాట్లు పూర్తి చేసిందని అన్నారు. ఇందుకోసం ఆర్థిక శాఖ ఆమోదంతో ప్రభుత్వం అదనపు బడ్జెట్‌ను కూడా విడుదల చేసిందని తెలిపారు.లబ్ధిదారుల వివరాలు: 1).వితంతువులు: 2,77,894 2).దివ్యాంగులు: 1,00,224 3).ఒంటరి మహిళలు: 53,844 4). గీత కార్మికులు: 27,444 5).చేనేత కార్మికులు: 4,451 మొత్తం పింఛన్లు పంపిణీ చేయాలని ఆయన కోరారు.

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రారంభం -- ప్రతి కుటుంబానికి 5 లక్షల ఆర్థిక భరోసా!

ప్రజా సంక్షేమంలో మరో చారిత్రాత్మక అడుగు -- నవంబర్ 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రారంభం

లోకల్ గైడ్ (15నవంబర్ కామారెడ్డి టౌన్) : తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పాలన సాగిస్తున్న ప్రజా ప్రభుత్వం, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా మరో కీలకమైన సంక్షేమ పథకాన్ని ప్రారంభించనుంది. కుటుంబంలో అనుకోని కారణాల వల్ల సభ్యులు ఎవరైనా మరణించినప్పుడు, ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా అండగా నిలవాలనే గొప్ప సంకల్పంతో రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పించే "ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం" ను 2026 నవంబర్ 19వ తేదీన ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం ద్వారా ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసాను కల్పించడం ప్రధాన లక్ష్యం.

ప్రతి గ్రామానికి చేరాలి... ప్రతి కుటుంబానికి తెలియాలి!

ఈ ప్రతిష్టాత్మక సంక్షేమ పథకం యొక్క ప్రాముఖ్యతను, ప్రభుత్వ సదుద్దేశాన్ని కామారెడ్డి జిల్లాలోని ప్రతి గ్రామానికి, ప్రతి మండలానికి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలపై ఉంది. కావున జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మరియు డిసిసి కార్యవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు మరియు పార్టీ క్రియాశీల కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగుతూ ఈ పథకంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి. ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించడంతో పాటు, ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు తెలియజేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వ ఆదేశాలు, పార్టీ నాయకత్వం సూచనల మేరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ కార్యక్రమంలో భాగస్వాములై, ప్రజా సంక్షేమ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరుతున్నాను

నూతన వధూవరులను ఆత్మీయంగా ఆ

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

రామగిరి మహేష్ కుమార్ కు డాక్టరేట్ పట్టా




బెల్లంపల్లి (లోకల్ గైడ్) : ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీలో ఫిషరీస్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందిన బెల్లంపల్లి ఎమ్మార్పీఎస్ పట్టణ మాజీ అధ్యక్షులు డాక్టర్ రామగిరి మహేష్ కుమార్ ను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగను టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని తన నివాసంలో ప్రత్యేకంగా అభినందించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దళిత సమాజం కేవలం సామాజిక న్యాయం కోసమే కాకుండా,విద్య,ఉద్యోగ,పరిశోధన,విజ్ఞాన శాస్త్రం,పరిపాలన అన్ని రంగాల్లోను ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఉన్నత విద్య అభ్యసించి డాక్టరేట్ వంటి ప్రతిష్ఠాత్మక పట్టాలను సాధించడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలని,ప్రతి ఒక్కరిలో విద్య పట్ల ఆసక్తి,ఉన్నత లక్ష్యాలను సాధించాలనే పట్టుదల పెరగాలని ఆశించారు.డాక్టర్ రామగిరి మహేష్ కుమార్ సాధించిన ఈ విద్యా విజయం వ్యక్తిగత విజయానికే పరిమితం కాకుండా బెల్లంపల్లి ప్రాంతానికి,యువతకు ముఖ్యంగా ఉన్నత విద్యను అభ్యసించాలని కలలు కనే దళిత విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అభినందనలు తెలిపారు.

పట్టణ నూతన అధ్యక్షుడిగా చంద్రశేఖర్ మాదిగ..

బెల్లంపల్లి పట్టణ ఇంచార్జి రామగిరి మహేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ బెల్లంపల్లి పట్టణ నూతన అధ్యక్షుడిగా చంద్రశేఖర్ మాదిగ నియమితులయ్యారు.హైదరాబాద్‌లో మందకృష్ణ మాదిగ నివాసంలో ఆయన చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలియజేశారు.మాదిగ హక్కుల సాధన,సామాజిక న్యాయం,ఎమ్మార్పీఎస్ ఆశయాల కోసం కృషి చేస్తు పట్టణంలో సంఘటనా నిర్మాణాన్ని బలోపేతం చేయాలని ఆకాంక్షించారు..

క్రిస్మస్ కానుక 50వేలకు పెంచాలి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ కానుకగా చర్చిలకు ఇచ్చే వైట్ వాష్,లైటింగ్ అండ్ డెకరేషన్ కొరకు 30వేల రూపాయలను 50వేల వరకు పెంచాలని మంచిర్యాల డిస్ట్రిక్ట్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.బెల్లంపల్లి మండలం బేతేస్తా పెంతకొస్తు ప్రార్థన మందిరం నెంబర్ 2ఇంక్లైన్ బస్తీలో పాస్టర్ ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జి పాస్టర్ కెవి స్టాలిన్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి గత సంవత్సరం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చర్చిలకు క్రిస్మస్ కానుకగా వైట్ వాష్,లైటింగ్ డెకరేషన్ కొరకు తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఒక్కో నియోజకవర్గానికి 30వేలు కేటాయించారని పేర్కొన్నారు.ఒక నియోజకవర్గంలో 50చర్చిలకు ఇచ్చారని కానీ,ఆ నిధులు జనవరిలో విడుదల చేశారని,ఈ సంవత్సరం కూడా అదేవిధంగా కాకుండా 50వేల రూపాయలకు పెంచి 70చర్చిలకు నవంబరు 25లోపే ఇచ్చి డిసెంబర్ నెలలో జరిగే క్రిస్మస్ పండుగను తెలంగాణ రాష్ట్రంలో వున్న క్రైస్తవులు అందరు సంతోషంగా సంబరాలు జరుపుకునే విధంగా కృషి చేయాలని కోరారు.ఆ దిశగా తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బెల్లంపల్లి నియోజకవర్గం కమిటీ ప్రెసిడెంట్ పాస్టర్ జి చిరంజీవి స్వామి జాకబ్,జనరల్ సెక్రెటరీ పాస్టర్ రాజ్ కుమార్,జాయింట్ సెక్రటరీ పాస్టర్ శంకర్ స్వామి,ట్రెజరర్ పాస్టర్ దాసు,పాస్టర్ పుల్లయ్య,పాస్టర్ ప్రకాష్,పాస్టర్ లూకా,పాస్టర్ పులకేశి,పాస్టర్ పీటర్ బాబు,పాస్టర్ దేవిడ్,వసంత్ కుమార్,కాలేబు తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్ర నగర్ నియోజకవర్గంలో ఘనంగా చట్ పూజ కార్యక్రమాలు.





రాజేంద్ర నగర్, నవంబర్ 15, (లోకల్ గైడ్):రాజేంద్ర నగర్ నియోజకవర్గంలో ఛట్ పూజ కార్యక్రమాలు ఆదివారం ఎంతో ఘనంగా జరిగాయి. లక్ష్మీగూడ, శంషాబాద్ లోని కామని చెరువు, రాజేంద్ర నగర్ హనుమాన్ నగర్ పత్తి కుంట తదితర ప్రాంతాల్లో ఒరిస్సా, బీహార్ రాష్ట్రాలకు చెందిన సోదరీ, సోదరులు ఎంతో భక్తి శ్రద్దలతో గంగమ్మ కు ప్రత్యేక పూజలు చేశారు. వారి సంస్కృతి, సాంప్రదాయాలను ఉట్టి పడేలా పూజలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఛట్ పూజల సందర్భంగా మైలార్దేవ్ పల్లి ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్, రాజేంద్ర నగర్ ఆర్. వెంకటేష్ , అత్తా పూర్ ఇన్స్ పెక్టర్ సీతయ్య శంషాబాద్ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. అదే విధంగా ఆయా ప్రాంతాల్లోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ ఇచ్చిన రెండున్నర లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది?

అశోక్‌నగర్‌లో నిరుద్యోగులతో కలిసి మళ్లీ చాయ్ తాగాలి

వినూత్నంగా కుర్చీ ఏర్పాటు చేసి బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకుల నిరసన



లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 15 : ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన ఉద్యోగాల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. శనివారం రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్వీ నాయకులు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. 2023 ఎన్నికలకు ముందు హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో నిరుద్యోగ యువతతో కలిసి చాయ్ తాగిన రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని విద్యార్థి నాయకులు గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నా, కనీసం పది వేల ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేదని వారు ఆరోపించారు. ఈ మేరకు కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్వీ నాయకుడు మీసాల వర్షిత్ (చిక్కి) ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి అశోక్‌నగర్‌కు వచ్చి నిరుద్యోగ యువతతో కలిసి చాయ్ తాగాలని, వారికి ఇచ్చిన ఉద్యోగాల హామీపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అశోక్‌నగర్‌లో రాహుల్ గాంధీ కోసం ప్రత్యేకంగా ఒక కుర్చీ ఏర్పాటు చేసి, విద్యార్థి నాయకులు చాయ్ తాగుతూ తమ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు లక్కాల్లా శివ, రాజేష్ నాయక్, నరేష్, జునైద్, సాయి తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రణాళిక

రైతులకు వ్యవసాయ శాఖ పలు రకాల రాయితీ పథకాలు..

దరఖాస్తులకు సోమవారం ఒక్కరోజే అవకాశం



లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 15 : ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించడంతో పాటు, అవసరమైన వ్యవసాయ వనరులను అందించేందుకు ఆమనగల్ మండల వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా విత్తనాలు, డ్రిప్ పరికరాలు, స్ప్రింక్లర్లు, సోలార్ ఫెన్సింగ్, మల్చింగ్ కవర్లు, కూరగాయల పందిళ్లు అవసరమైన రైతుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆమనగల్ మండలంలోని ఆసక్తి కలిగిన రైతులు నవంబర్ 16వ తేదీ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు సోమవారం ఒక్కరోజు మాత్రమే అవకాశం ఉన్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన వ్యవసాయ విస్తరణ అధికారులు: ఆమనగల్ క్లస్టర్ -- 6305920207 మీనాక్షి, రాంనుంతల క్లస్టర్ -- 6305920210 భూదేవి, ఆకుతోటపల్లి క్లస్టర్ -- 6305920208 ప్రభావతి, పోలేపల్లి క్లస్టర్ -- 6305920209 రైతులు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి పథకాలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలని, అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగు ప్రణాళికలను రూపొందించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి. శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

పేద ఇంటి ఆడబిడ్డకు ఆర్థిక సహాయం..



బెల్లంపల్లి (లోకల్ గైడ్) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 3వ వార్డు అంబేద్కర్ నగర్ కు చెందిన కొంక మల్లేష్ కుమార్తె కొంక అనూష గారి వివాహానికి 5వేల116లు ఆర్థిక సహాయం 3వ వార్డు కౌన్సిలర్ బెడ్డల సౌజన్య అందజేసారు.కొంక మల్లేష్ కుటుంబం ఆర్థిక పరిస్థితిని గమనించి,కుటుంబానికి బాధ్యతతో 3వ వార్డు నాయకురాలిగా పేద ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు.ఎల్లప్పుడు పేద ప్రజలను కాపాడుతు వారికి సహాయం చేయడానికి ముందు ఉంటానని తెలిపారు.కౌన్సిలర్ ఎన్నికల్లో పేదలైన మమ్మల్ని గుర్తించి,పేద నాయకురాలు అయితేనే పేద కుటుంబాల ఆర్థిక పరిస్థితులను,సమస్యలను తీరుస్తారని నమ్మి,3వ వార్డు ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించిన సందర్భంగా వారి రుణం తీర్చుకోవడానికి ఎల్లప్పుడు ముందుంటానని తెలిపారు.ఎన్నికలు వస్తేనే పేద ప్రజలపై కపట ప్రేమ చూపించే నాయకులు ఎన్నికలు ఉన్నా లేకున్నా 3వ వార్డులోని పేద కుటుంబాలందరి ఆర్థిక పరిస్థితులను గమనించి,వారికి ఆర్థిక సహాయం చేయాలని ప్రతిపక్ష నేతలకు పిలుపునిచ్చారు.

ఎదుల నుండే సాగునీరు అందించాలి: పల్లా వెంకట్ రెడ్డి

ప్రాజెక్టు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 15 (లోకల్ గైడ్) : మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు ఎదుల నుండి సాగునీరు అందించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కేంద్రంలో కళాశ్రీ ఫంక్షన్ హాల్ లో జరిగిన శుభకార్యానికి హాజరై అక్కడ ఎమ్మెల్సీ నెలికంటి సత్యం తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ప్రాజెక్టులను పూర్తి చేసి బీడు భూములను సస్యశ్యామలం చేయాలని కోరారు. ఎల్ ని నో ప్రభావంతో వాతావరణ మార్పుల వల్ల రాష్ట్రంలో తీవ్ర కరువు ఏర్పడిందన్నారు, రైతులను, పేద ప్రజలను ప్రభుత్వం ముందస్తు ఆదుకోవాలని కోరారు. పంటల సాగులంలో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం, పంట బీమా అందించడంతోపాటు పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రైతులు సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వ తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ శివన్న గూడెం ప్రాజెక్టును పూర్తి చేసి తద్వారా డిపిఆర్ ప్రభుత్వ అనుమతులు జారీచేసి సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు సాగునీరు అందించేందుకు రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటు చేసి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి, సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, టంగుటూరి రాములు, బత్తుల సుధాకర్, అంజయ్య, నీల బిక్షపతి, దాసరి మనోహర్, ఉబ్బు దర్శన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అర్హులైన కుటుంబానికి అండగా ప్రజా ప్రభుత్వం...

సంక్షేమమే లక్ష్యంగా ఆర్థిక భరోసా!

నూతన పింఛన్ల పంపిణీ । కళ్యాణలక్ష్మి


-- షాదీ ముబారక్ చెక్కుల అందజేత

లోకల్ గైడ్ (15నవంబర్ కామారెడ్డి టౌన్) : మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని సొసైటీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సంక్షేమ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు గారు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ ఏలే మల్లికార్జున్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్లు, కళ్యాణలక్ష్మి -- షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు అండగా నిలుస్తూ, సామాజిక భద్రతతో పాటు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి గారు, సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు... ప్రతి పేద కుటుంబానికి భరోసా... ప్రతి ఇంటా సంతోషం -- ఇదే ప్రజా ప్రభుత్వ సంకల్పం

ఆమనగల్లు మండల పరిషత్ సాధారణ సమావేశానికి సర్పంచులు,

అధికారులు హాజరుకావాలి

ఎంపీడీవో జయరాం విజయ్



లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 15 : ఆమనగల్లు మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల 16వ తేదీ సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జయరాం విజయ్ తెలిపారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని గ్రామాలకు సంబంధించిన ప్రజా సమస్యలు, గ్రామాల అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి అవసరమైన నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు. కావున ఆమనగల్లు మండలంలోని సర్పంచులు, అన్ని శాఖల సంబంధిత అధికారులు నిర్దీష్ట సమయానికి సమావేశానికి తప్పనిసరిగా హాజరై, సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో జయరాం విజయ్ విజ్ఞప్తి చేశారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయం, కామారెడ్డిజిల్లా కేంద్రం లో

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు -- రెండవ రోజు కార్యక్రమం



లోకల్ గైడ్(15నవంబర్ కామారెడ్డి టౌన్) : 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు జిల్లా కేంద్ర గ్రంథాలయం, కామారెడ్డిలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ మద్ది చంద్రకాంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ పుస్తక ప్రదర్శనలో వివిధ అంశాలకు సంబంధించిన పుస్తకాలను ప్రదర్శించడం జరిగింది. ముఖ్యంగా సాహిత్య పుస్తకాలు, ఆధ్యాత్మిక గ్రంథాలు, నవలలు, ప్రముఖుల ఆత్మకథలు, స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలు, బాలల కోసం బాలానందం, చందమామ కథల పుస్తకాలు తదితర అనేక రకాల పుస్తకాలను పాఠకుల సందర్శనార్థం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ మద్ది చంద్రకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ, గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని, పుస్తక పఠనం ద్వారా ప్రతి ఒక్కరిలో జ్ఞానం, ఆలోచనా శక్తి, సృజనాత్మకత పెంపొందుతాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత ప్రతిరోజూ పుస్తక పఠనానికి కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక యుగంలో కూడా పుస్తకాల ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. పుస్తక పఠనంపై ప్రజల్లో, విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ం

అర్హులందరికీ రాజీవ్ యువ వికాసం అమలు చేయాలి!

సబ్ హెడ్ లైన్: ఖాళీ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి --

పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి. రాకేష్ డిమాండ్



ఖమ్మం, నవంబర్ 15 (లోకల్ గైడ్) : నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాస పథకాన్ని దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ అమలు చేయాలని ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి. రాకేష్ డిమాండ్ చేశారు. ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జిల్లా అధ్యక్షులు ప్రేమ్ సింగ్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్నారని, పరిమిత లక్ష్యంతో అనేకమంది అర్హులకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం అదనపు బడ్జెట్ కేటాయించి ప్రతి అర్హుడికి రుణాలు, సబ్సిడీలు అందించాలని, ఎంపిక ప్రక్రియలో రాజకీయ జోక్యం, అవినీతికి తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, శాఖల వారీగా ఖాళీల వివరాలు ప్రకటించి స్పష్టమైన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని జిల్లా కార్యదర్శి జక్కుల భరత్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అందించాలని, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. యువతకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం కాలయాపన చేయడం సరికాదని, నిరుద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే నిరుద్యోగ యువతను ఏకం చేసి పి.వై.ఎల్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఎన్.వి. రాకేష్, జక్కుల భరత్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్. ధరణి కృష్ణ, నాయకులు తోట రమేష్, మామిడాల వెంకటేష్, పరికపల్లి మధు, కొత్త రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : మంచిర్యాల జిల్లా సోమగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని శిశుమందిర్ పాఠశాల క్రీడా మైదానంలో భైరవేణి సిద్ధయ్య,విజయ్ ల ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాసిపేట ఎస్సై శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.యువత చదువుతో పాటు క్రీడల్లోను రాణిస్తు గ్రామానికి,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ప్రతి ప్రతిరోజు క్రమం తప్పకుండా క్రీడల్లో పాల్గొంటు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.అదేవిదంగా చందనగిరి శ్రీనివాస్ క్రీడాకారులను పరిచయం చేసుకుని,వాలీబాల్ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు యువత చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని సూచించారు.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ,ఐక్యత,స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.సోమగూడెంలో క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సోమగూడెం గ్రామ సర్పంచ్ పొన్నాల మౌనిక,ఉపసర్పంచ్ ముత్తె విజయ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు దూద మహేష్,దుర్గం గోపాల్,తోట సురేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు పొన్నాల అక్షయ్ కుమార్,పెద్దనపెల్లి సర్పంచ్ కలవల శరత్,దాగం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు

25వ డివిజన్ గాంధీ పార్కులో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ

కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ వెంకటేశ్వర్లు



ఖమ్మం : లోకల్ గైడ్ : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ , చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదినాన్ని పురస్కరించుకుని 25వ డివిజన్ గాంధీ పార్కులో వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా నూతనంగా పెన్షన్లు పొందిన మహిళలతో కలిసి 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల ఆశాజ్యోతిగా , ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాతగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతరం ప్రజాసేవకు అంకితమై పనిచేస్తున్నారని కొనియాడారు . భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు , సుఖసంతోషాలు ప్రసాదించడంతో పాటు మరిన్ని ఉన్నత రాజకీయ విజయాలు అందించాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఎస్.కె. కాజా , మృదులాకర్ శ్రీను, ఎండీ మహమ్మద్ అలీ , ఎస్.కె. షబ్బీర్ , జీడిమెట్ల వెంకన్న , ఎస్.కె. ఇస్మాయిల్ , కె. రమేష్ , భద్రం , ఎస్.కె. కాసిం , మహేష్‌తో పాటు డివిజన్ మహిళలు , కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు .

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

సుస్మిత కుటుంబాన్ని పరామర్శించిన ఎఫూ నాయకులు.



లోకల్ గైడ్, మహబూబాబాద్, నవంబర్ 15 : మహబూబాబాద్ జిల్లాలోని నడివాడ గ్రామంలో సుస్మిత అనే అమ్మాయి ఆత్మహత్యకు గురైన విషాద ఘటన తెలిసి, తెలంగాణ కార్మిక సమైక్య నాయకులు ఆదివారం ఆమె తల్లిదండ్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ కార్మిక సమైక్య రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కొండపల్లి లక్ష్మీ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వాక్కుడు భద్ర, రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనుబత్తుల ఎల్లమ్మ, జిల్లా కమిటీ సభ్యురాలు ఎస్.కె. నిశాల్, రాష్ట్ర కమిటీ సభ్యుడు పార్నంది వీరస్వామి, పుచ్చకాయల రవీంద్ర తదితరులు సుస్మిత చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. సుస్మిత మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

కొత్తగూడలో ఘనంగా బిర్సా ముండా జయంతి

గుగులోతు సురేష్ నాయక్



లోకల్ గైడ్, కొత్తగూడ, నవంబర్ 15 : మహబూబాబాద్ జిల్లా కొత్తగూడలో భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన యువకులు సంప్రదాయ వేషధారణలో, కొమ్ము డోలు వాయిద్యాలతో చేసిన ఆదివాసీ నృత్యం అందరినీ ఆకట్టుకుంది. పులి వేషధారణతో చేసిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు గుగులోతు సురేష్ నాయక్ మాట్లాడుతూ, బిర్సా ముండా ఆదివాసీల హక్కుల కోసం బ్రిటిష్ పాలకులతో ధైర్యంగా పోరాడిన గొప్ప యోధుడని అన్నారు. బ్రిటిష్ పాలకులు, జమీందారులు, వడ్డీ వ్యాపారులు ఆదివాసీల భూములను ఆక్రమిస్తూ దోపిడీ చేసేవారని, దానికి వ్యతిరేకంగా బిర్సా ముండా ఆదివాసీలను ఏకం చేసి జల్, జంగల్, జమీన్ హక్కుల కోసం ఉల్గులాన్ మహా తిరుగుబాటుకు నాయకత్వం వహించారని తెలిపారు. ఆయనను ఆదివాసీలు ప్రేమగా ధర్తీ ఆబా అని పిలుచుకుంటారని, ఆయన త్యాగం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. నేటి యువత బిర్సా ముండా ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యలో రాణించాలని, మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని, ఆదివాసీ హక్కుల పరిరక్షణకు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కామారెడ్డి జిల్లాకేంద్రం లో జనజాతి గౌరవ్ దివస్‌ను ఘనంగా నిర్వహించాం

-- జడ్పీ సీఈఓ చందర్నాయక్..





(లోకల్ గైడ్ 15నవంబర్ కామారెడ్డి టౌన్) : భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న జనజాతి గౌరవ్ దివస్ సందర్భంగా ఈరోజు కామారెడ్డి కలెక్టరేట్‌లో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని వీక్షించినట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (జడ్పీ సీఈఓ) చందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ చందర్‌తో పాటు గిరిజన శాఖ అధికారి సౌజన్య, హాస్టల్ సంక్షేమ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని గిరిజన సంక్షేమ వసతి గృహాలు, ఎంపిక చేసిన గ్రామాల్లో జనజాతి గౌరవ్ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. భగవాన్ బిర్సా ముండా చేసిన పోరాటం, త్యాగాలు, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జడ్పీ సీఈఓ చందర్ అన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో మంచిర్యాలకు తృతీయ స్థానం.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : ఈనెల14,15తేదీల్లో జరిగిన12వ రాష్ట్రస్థాయి జూనియర్స్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటల్లో మంచిర్యాల జిల్లా జట్టు తృతీయ స్థానంలో నిలిచింది.నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో రాష్ట్రంలోని ఆయా జిల్లా జట్లు పాల్గొన్నాయి.ఈ పోటీల్లో పాల్గొన్న మంచిర్యాల జిల్లా జూనియర్స్ బాలుర జట్టు మూడో స్థానంలో నిలిచింది ఈ సందర్భంగా జిల్లా జట్టు క్రీడాకారులను అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి కిరణ్ కుమార్ ఆర్గనైజింగ్ కార్యదర్శి,కోచ్ లు జిశాన్,అంజని ప్రసాద్ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

రెండు రోజుల్లోనే చైన్ స్నాచర్ల ఆటకట్టు!

ఇద్దరు నిందితుల అరెస్ట్.. 3 తులాల పుస్తెల తాడు స్వాధీనం...

కేసును ఛేదించిన ఇబ్రహీంపట్నం పోలీసులు



ఇబ్రహీంపట్నం, నవంబర్ 15 (లోకల్ గైడ్) : ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలోంచి బంగారు పుస్తెల తాడును లాక్కెళ్లిన ఇద్దరు చైన్ స్నాచర్లను ఇబ్రహీం పట్నం పోలీసులు కేవలం రెండు రోజుల్లోనే పట్టుకు న్నారు. నిందితుల వద్ద నుంచి చోరీకి గురైన 3 తులాల బంగారు ఆభ రణాన్ని పూర్తిస్థాయిలో రికవరీ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో రోడ్డుపై ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న ఒక మహిళను ఇద్దరు దుండగులు లక్ష్యంగా చేసుకున్నారు. ద్విచక్ర వాహనంపై వేగంగా వచ్చిన వారు, ఆమె మెడపై కొట్టి 3 తులాల బంగారు పుస్తెల తాడును బలవంతంగా లాక్కొని పరారయ్యారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఇబ్రహీంపట్నం ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి, క్రైమ్ సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారం ఆధారంగా చాకచక్యంగా దర్యాప్తు చేపట్టి, ఘటన జరిగిన 48 గంటల్లోనే నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

నిందితుల వివరాలు

ఈర్లపల్లి కరుణాకర్ 28 బైక్ మెకానిక్. మంచాల గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ సమీపంలో నివాసం ఉంటున్నాడు స్వస్థలం పోచారం గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం,ఒరుగంటి శివప్రసాద్ అలియాస్ శివ అలియాస్ రజనీకాంత్ గౌడ్ 30 డ్రైవర్. మంచాల గ్రామానికి చెందినవాడు. నిందితుల వద్ద నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసులు, వారిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. కోర్టు ఆదేశాల మేరకు వారిని రిమాండ్‌కు తరలించారు. తక్కువ సమయంలోనే కేసును ఛేదించి బాధితురాలి సొత్తును రికవరీ చేసిన ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి, క్రైమ్ సిబ్బంది యాదగిరి, రాజు, బాబూరావు, చంద్రశేఖర్, మధులను ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. సవరణలో చేసిన ముఖ్య మార్పులు.

చీకటి గుడిగా మారిన కాకతీయుల కాలం

నాటి త్రికుటాలయానికి పూర్వ వైభవానికి స్థానికుల కృషి!





కరీంనగర్ నవంబర్ 15 లోకల్ గైడ్ ప్రతినిధి : కరీంనగర్ జిల్లా కొత్తపల్లి కాకతీయుల పాలనాకాలంలో 12వ శతాబ్దం నుంచి 14వ శతాబ్దం వరకు నిర్మించబడిన చారిత్రక ప్రాధాన్యత కలిగిన కొత్తపల్లి త్రికుటాలయానికి పూర్వ వైభవం తీసుకురావడానికి స్థానిక దేవాలయ ప్రతినిధులు ఐక్యంగా ముందుకు వచ్చారు. ఒకప్పుడు ఎంతో ప్రసిద్ధి గాంచిన ఈ పురాతన దేవాలయానికి వేలాది మంది భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకునేవారు. అయితే కాలక్రమేణా అధికారుల నిర్లక్ష్యం, పాలకుల నిర్లక్ష్యం కారణంగా 1960వ దశకం నుంచి దేవాలయం పూర్తిగా నిరాదరణకు గురై, పూజా కార్యక్రమాలు నిలిచిపోయి, చీకటి గుడిగా పేరుపొందింది. సరైన నిర్వహణ లేకపోవడంతో దేవాలయ పరిసరాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారే పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితిని మార్చి, చారిత్రక వారసత్వాన్ని కాపాడాలనే సంకల్పంతో కొత్తపల్లికి చెందిన కొంతమంది దేవాలయ ప్రతినిధులు ఐక్యంగా ఏర్పడి దేవాలయానికి పూర్వ వైభవం తీసుకురావాలని నిర్ణయించుకున్నారు. ఈనెల నవంబర్ 7వ తేదీన కొత్తపల్లి చిన్నగుట్ట స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 3వ గిరి ప్రదక్షిణ సందర్భంగా శ్రీ సురేష్ ఆత్మారాం మహారాజ్ ఈ పురాతన త్రికుటాలయానికి తీసుకువచ్చి దర్శనం చేయించారు. గురువు దేవాలయ చారిత్రక ప్రాధాన్యతను గుర్తించి, ఈ ఆలయానికి పూర్వ వైభవం తీసుకురావడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని స్థానిక ప్రతినిధులకు సూచించారు. చరిత్రకారులు, శిల్పకళా నిపుణులు ప్రశంసించేంతటి అద్భుతమైన నిర్మాణ శైలి కలిగిన ఈ ఆలయాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు అందించాలని పిలుపునిచ్చారు. గురువుగారి సూచనలతో స్ఫూర్తి పొందిన దేవాలయ ప్రతినిధులు అప్పటి నుంచి నిరంతరంగా పునరుద్ధరణ పనులు చేపడుతున్నారు. దేవాలయానికి పూర్వ వైభవం కోసం జోసీబీ సహాయంతో దేవాలయం చుట్టూ పెరిగిన చెట్లు, పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేయడం. ఆలయం లోపల ఆంజనేయ స్వామి వారి చిత్రపటాన్ని ఏర్పాటు చేయడం. ప్రతిరోజూ దీపారాధన నిర్వహిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని పునరుద్ధరించడం. దేవాలయం లోపల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి వెలుగులు నింపడం. భక్తులు సులభంగా దర్శించుకునేలా ఆలయ పరిసరాలను సిద్ధం చేయడం. వచ్చే డిసెంబర్ 4వ తేదీ శుక్రవారం నిర్వహించనున్న కొత్తపల్లి చిన్నగుట్ట నాలుగవ గిరి ప్రదక్షిణ సందర్భంగా ఈ పురాతన త్రికుటాలయం చుట్టూ కూడా భక్తులు ప్రదక్షిణ చేసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం దేవాలయ కమిటీ సభ్యులు నిర్విరామంగా కృషి చేస్తున్నారు. స్థానికుల సంకల్పం ఒక్కటే నిరాదరణకు గురైన చారిత్రక దేవాలయానికి మళ్లీ ఆధ్యాత్మిక శోభను తీసుకురావడం, కాకతీయుల నాటి వారసత్వాన్ని కాపాడడం, భవిష్యత్ తరాలకు ఈ చారిత్రక సంపదను అందించడం. ప్రభుత్వ అధికారులు, పురావస్తు శాఖ, ప్రజాప్రతినిధులు, భక్తులు, దాతలు ఈ దేవాలయ పరిరక్షణకు సహకరించి ఆలయ పునరుద్ధరణకు అండగా నిలవాలని స్థానిక దేవాలయ ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు. చరిత్రను కాపాడుకుందాం... ఆధ్యాత్మిక వైభవాన్ని పునరుద్ధరిద్దాం! కొత్తపల్లి త్రికుటాలయ పునరుద్ధరణ కోసం బండ గోపాల్ రెడ్డి,వుమ్మెంతుల లక్ష్మారెడ్డి, పెద్ది కొమురయ్య, గుండేటి సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి వూట్కూరి స్థానికులు పాల్గొన్నారు.

ప్రజల గుమ్మాలకే సంక్షేమ పథకాలు...

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రజా ప్రభుత్వం

లబ్ధిదారులకు చేయూత పింఛనుల మంజూరు పత్రాలను అందజేసిన మంత్రి





తిరుమలాయపాలెం, నవంబర్ - 15: లోకల్ గైడ్ : పేదవాళ్ల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రజల గడపకు చేర్చడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ తో కలిసి తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామంలో కొత్త చేయూత పింఛను మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గతంలో తమ భర్తలు మరణించి సంవత్సరాలు గడుస్తున్నా ఆసరా పింఛన్ వస్తుందని ఎంతో ఎదురుచూశారని కానీ అప్పటి ప్రభుత్వం ఇవ్వలేదని, ప్రజా ప్రభుత్వం లో అర్హులందరికీ చేయూత పింఛనులు అందిస్తున్నామని తెలిపారు. ఈనాడు రాష్ట్రంలో ఎవరిని కదిపినా ప్రజా ప్రభుత్వం పేదోళ్ళ పక్షాన నిలుస్తుందని అంటున్నారని అన్నారు. పేదవాడి ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ఇళ్లు ఇవ్వాలనే సదుద్దేశంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందని మంత్రి తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుల పేరుతో గతంలో వేల కోట్లు ఖర్చు పెట్టారే తప్ప పేదవారికి ఇళ్ల నిర్మాణం పట్టించుకోలేదని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడతలో 4.5 లక్షలు, రెండవ విడతలో 2.5 లక్షల ఇళ్లతో పాటు హైదరాబాద్ నగరంలో మరో లక్ష, వెరసి 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 45,000 కోట్ల రూపాయలతో పేదింటి ఆడబిడ్డల కోసం ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టి చూపిస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ఫైనల్ బిల్లులను కూడా ఏ ఒక్క రూపాయి లంచం లేకుండా నేలాఖరులోపు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తామని మంత్రి తెలిపారు. ?రైతును రాజును చేస్తామన్న మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీని విజయవంతంగా అమలు చేశామని, ఎకరాకు రెండు విడతల్లో రూ.12 వేల రైతు భరోసాతో పాటు సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్న ఘనత ఈ ప్రభుత్వానిదేనని మంత్రి అన్నారు. నిరుపేదలకు ఆసరా పింఛన్లు, పేదల వైద్యం, ?వితంతువులు, వికలాంగులు, వివిధ వ్యాధులతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు పూర్తి భద్రత కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల కొత్త ఆసరా పింఛన్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఎలాంటి కుల, మత భేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు.వైద్య రంగానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ తిరుమలాయపాలెంలో సుమారు రూ.26.5 కోట్లతో 100 బెడ్ల ఆసుపత్రిని, రూ.46 కోట్లతో ఐటీఐ కాలేజీని నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు.? అభివృద్ధి, మౌళిక వసతుల కల్పనలో భాగంగా సిమెంట్ రోడ్ల నిర్మాణం, ఇండ్ల మీద వెళుతున్న విద్యుత్ వైర్ల మార్పు కోసం సుమారు రూ.10 కోట్లు వెచ్చించి పిక్టింగ్ పనులు చేపట్టామని తెలిపారు. ఎక్కడా సంక్షేమానికి, అభివృద్ధికి విఘాతం కలగకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ ముందుకు దూసుకుపోతోందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, తిరుమలాయపాలెం మండలం ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ లూథన్ విల్సన్, ప్రజాప్రతినిధులు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహానీయుల విగ్రహాలకు అడ్డుగా నిర్మిస్తున్న పంచాయతీ భవన నిర్మాణం వెంటనే ఆపాలి.

ఎమ్మెల్యే శంకరన్న ఆగిర్యాల. గ్రామాలన్నీ సందర్శించి నిజ నిజాలు నిగ్గు తేల్చాలి..

ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు పెంటనోళ్ళ నర్సింహా మాదిగ ,



లోకల్ గైడ్ న్యూస్ 15 కొందుర్గ్ : రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలంలోని ఆగిర్యాల గ్రామంలో, దళితుల ఆత్మగౌరవానికి అడ్డుగా నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం చేపడతిన్నారని, మహానీయుల విగ్రహాలకు కనీస గౌరవం లేకుండా,మినీ విగ్రహ ల చౌరస్తాను ,ఆక్రమించి పంచాయతీ భవన నిర్మాణం తలపెట్టినారు అని ,గ్రామ ప్రజా పరిపాలన భవనం వెంటనే ఆపాలని వారు కొద్ది రోజుల క్రితం ప్రజా వినతులను సమర్పించి మరోచోటనిర్మించాలని గ్రామ సర్పంచ్ కు పరిపాలన అధికారులకు వినతులు సమర్పించిన పలితం లేఖ పోవటం వల్ల,డా,బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నేటికి తొమ్మిది రోజులుగా రిలే నిరాహార దీక్ష చేరుతున్నారు,ఈ దీక్షకు మొదట దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సాగిన రోజు రోజు వారికి మద్దతుగా రాజకీయ పార్టీలు సైతం సంపూర్ణ మద్దతు ప్రస్తుంచ దీక్షలో కూర్చోవటం పోరాటానికి మరింత బలం చేకూరుతుంది,,నిన్న భారతీయ జనతా పార్టీ అండగా నిలువుగా మొన్న భారత రాష్ట్ర సమితి దీక్షకు సంపూర్ణ మద్దతు తెలిపింది,..

నేడు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సంపూర్ణ మద్దతు..


ఈసందర్భంగా, రంగారెడి జిల్లా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాజీ అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహులు మాదిగ మాట్లాడుతూ..

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నా..మీకు మా ప్రత్యేక విజ్ఞప్తి!...

షాద్‌నగర్ నియోజకవర్గంలో మీరు ప్రభుత్వ కళాశాల ఏర్పాటు, సంచార జాతుల పిల్లల కోసం పాఠశాల నిర్మాణం వంటి ఎన్నో వినూత్న మంచి కార్యక్రమాలు చేపడుతున్నప్పుడు మేము మిమ్మల్ని మనస్ఫూర్తిగా అభి నందించాం,.కానీ ఆగిర్యాల గ్రామంలో జరుగుతున్న ఈ సమస్యపై మీకు కొందరు నాయకులు తప్పుడు సమాచారం అందిస్తూ ఉండవచ్చని మా అనుమానం.దయచేసి మీరు ఆ గ్రామ పర్యటన చేపట్టండి ఎవరో చెప్పిన మాటలను మాత్రమే నమ్మకుండా, ఒక్కసారి మీరు స్వయంగా ఆగిర్యాల గ్రామానికి వచ్చి పరిస్థితిని పరిశీలించండి. ప్రజలకు ఉపయోగపడే గ్రామ పంచాయతీ భవనం సువిశాల ప్రదేశములో నిర్మాణం చేఎట్టేలా చర్యలకు ఆదేశించండి గ్రామంలో సభలు సమావేశాలకు నిర్వహించు కోవడానికి,గ్రామ సర్పంచ్, వార్డునభ్యులకు గ్రామ ప్రజలకు సౌకర్యవంతంగా ఉండాలి. కానీ ప్రస్తుతం నిర్మిస్తున్న స్థలం అందుకు అనుకూలంగా లేదని మీరు ప్రత్యేక సమయం కేటాయించి గ్రామంలో విభేదాలకు తావు లేకుండా నవ భారత నిర్మాతల దేశ నాయకుల గౌరవాన్ని కాపాడుతూ గ్రామంలో పంచాయతీ భవనము సమస్యకు పరిష్కారం చూపుతూ గ్రామంలో శాంతి సోదరా భావం నింపాలని కోరుతున్నాం అని దీక్ష ప్రదేశం నుండి తన అభిప్రాయం తెలిపారు.. ఈ కార్యక్రమంలో కొందుర్గ్ మండల ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు ఆనేగళ్ళ ఆనంద్ మాదిగ, కొందుర్గు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గూడెం చెన్నయ్య మాదిగ, కొందుర్గు మండల ప్రధాన కార్యదర్శి గోపి అనంత రాములు మాదిగ, మొగిలిగిద్దా నందు మాదిగ, గొర్లకడి శ్రీనివాస్ మాదిగ, ఆనేగళ్ళ నర్సిములు మాదిగ, సతీష్ మాదిగ, విక్రమ్ మాదిగ, సుదర్శన్ మాదిగ, నగేష్ మాదిగ, భీమయ్య మాదిగ, చేదురువల్లి రమేష్ మాదిగ, యాదగిరి మాదిగ, రాకేష్ మాదిగ, గణేష్ మాదిగ, యాదయ్య మాదిగ, నరేష్ మాదిగ,శ్రీను మాదిగ, శ్యామ్ సుందర్ మాదిగ,జగన్ మల్లేష్ రమేష్ రాజు మరియు గ్రామ యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు

ఈ నెల 16న ఉచిత కంటి వైద్య శిబిరం

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో నిర్వహణ



లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 15 : ఆమనగల్లు పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు కంటి వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, ప్రజా సంబంధాల అధికారి ఎం.ఏ. పాషా తెలిపారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రాంరెడ్డి లయన్ ఐ హాస్పిటల్ విజన్ సెంటర్‌లో ఈ శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. కావున ఆమనగల్లు మండలంలోని ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా కంటి చూపు మందగించిన వారు శిబిరానికి హాజరయ్యే సమయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, తమ ఫోన్ నంబర్ వివరాలను వెంట తీసుకురావాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నిర్వహిస్తున్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అవసరమైన వారందరూ వినియోగించుకోవాలని లయన్స్ క్లబ్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

తిలక్ స్టేడియంలో ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్...

బెల్లంపల్లి (లోకల్ గైడ్) : బెల్లంపల్లి నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు పట్టణంలోని సింగరేణి సంస్థ తిలక్ స్టేడియం ఆవరణలో బెల్లంపల్లి ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ప్రారంభించారు.ఈ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిలుగా టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి,బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్ఐ రామకృష్ణ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,ప్రతి రోజు క్రమం తప్పకుండా క్రీడమైదానాలలో ఉంటు వ్యాయామం చేస్తు ఆరోగ్యంగా దృఢంగా ఉండాలని సూచించారు.ఈ టోర్నమెంట్‌లో వివిధ మండలాలకు చెందిన క్రికెట్ జట్లు పాల్గొంటు తమ ప్రతిభను చాటుకోనున్నాయి.యువ క్రికెటర్లలో ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించడమే ఈ టోర్నమెంట్ ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు రేగుంట రాజలింగు,క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు వంశీ,సాయిరాం,అనీష్,తాహేర్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీల కు రేచిని పిఈటి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : ఈనెల17నుండి 24వరకు గోవాలో జరుగనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ జాతీయ స్థాయి పోటీలకు బెల్లంపల్లి వాస్తవ్యుడు,రేచిని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నిట్టూరి సంతోష్ కుమార్ ఎంపికయ్యారు.సంతోష్ తెలంగాణ రాష్ట్ర ఫుట్ బాల్ జట్టు తరపున పాల్గొంటున్నందుకు ప్రధానోపాధ్యాయుడు మసాడీ ప్రదీప్,ఉపాధ్యాయ సంఘాల నాయకులు బగ్గాని రవికుమార్ బటారి వెంకటేశ్వర్లు,దాసరపు సతీష్ కుమార్ లు ప్రత్యేకంగా అభినందించారు.జాతీయస్థాయి పోటీల్లోను రాణించాలని వారు ఆకాంక్షించారు.

లబ్ధిదారులకు నూతన పెన్షన్ మంజూరి పత్రాల పంపిణీ..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన ప్రతి ఒక్కరికీ అండగా నిలవాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని జిల్లా డిసిసి మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పేర్కొన్నారు.మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు దండేపల్లి మండలంలోని భారతి తీర్థ గార్డెన్స్‌లో దండేపల్లి మండలానికి చెందిన 661మంది చేయూత పెన్షన్ లబ్ధిదారులకు నూతన పెన్షన్ మంజూరి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు.ముఖ్యంగా వితంతువులకు,ఒంటరి మహిళలకు,వికలాంగులకు,చేనేత కార్మికులకు,గీత కార్మికులకు,పైలీరియా బాధితులకు అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఒక ఆర్థిక భరోసాగా నిలుస్తోందని ఆనందం వ్యక్తం చేశారు.మంచిర్యాల ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో దండేపల్లి మండలంలో 661మంది లబ్ధిదారులకు నూతన పెన్షన్ మంజూరి పత్రాలను అందించడం సంతోషంగా ఉందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని,అర్హత ఉన్న ఎ ఒక్కరు సంక్షేమ పథకాలకు దూరం కాకూడదన్నదే తమ ఆకాంక్ష అని అన్నారు.ప్రజల సమస్యలను తెలుసుకుంటు వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎమ్మెల్యే నాయకత్వంలో నిరంతరం కృషి చేస్తామని,ప్రజా సంక్షేమమే తమ ప్రధాన బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు,సింగిల్ విండో చైర్మన్ ముత్యాల శ్రీనివాస్,వైస్ చైర్మన్ బిల్లకూరి శంకరయ్య,జిల్లా ఆర్ జి పి ఆర్ ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి,దండేపల్లి మండల ఎంపిడిఓ ప్రసాద్,పలువురు సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు మెంబర్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,సింగిల్ విండో డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ క్రీడా మైదానం అభివృద్ధికి కృషి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఎఎంసి 2వ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మత్తమారి జగన్,అసోసియేషన్ సభ్యులు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్ ను ఆదివారం కలిసి క్రీడమైదానంలో నెలకొన్న పలు సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా క్రీడ మైదానం అభివృద్ధి,వాకింగ్‌కు వచ్చే ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు,నీటి కొరతను అధిగమించేందుకు బోర్‌వెల్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను ఆయనకు వివరించారు.సానుకూలంగా స్పందించిన బండి ప్రభాకర్ సమస్యలన్నింటినీ బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ దృష్టికి తీసుకెళ్లి ఆయన సహకారంతో ఏఎంసి క్రీడ మైదానం అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా క్రీడా మైదానంలో నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు బోర్‌వెల్ ఏర్పాటు చేయించేలా కృషి చేస్తానని తెలిపారు.ప్రజల ఆరోగ్యం,సౌకర్యాలు,పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ ఎల్లప్పుడు ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.

చెరుకూరి తోటలో ఘనంగా జరిగిన మున్నూరుకాపుల వన సమారాధన మహోత్సవం

ఈ మహోత్సవానికి పలువురు ప్రముఖులు హాజరై ఉత్తేజిత ప్రసంగాలు చేశారు





ఖమ్మం: లోకల్ గైడ్ : మున్నూరుకాపు సంఘం ఖమ్మం జిల్లా జి శాఖ ఆధ్వర్యాన గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి వారి మామిడి తోటలో ఆదివారం ఏర్పాటు చేసిన వన సమారాధన మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై ఉత్తేజిత ప్రసంగాలు చేశారు.ప్రభుత్వ సలహాదారు వీ.హనుమంతరావు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ మంత్రి జోగు రామన్న,ఆర్టీసీ మాజీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్,మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను,సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు, కోశాధికారి కంచి సత్యనారాయణ, ప్రముఖులు ఆకుల రాజయ్య, ఎడవల్లి కృష్ణ,కొడిమ్యాల మధుసూదన్,మరిశెట్టి రాఘవయ్య,గాలి అనిల్ కుమార్,తూడి ప్రవీణ్ కుమార్,రౌతు కనకయ్య,ఎర్రా నాగేంద్ర బాబు, పగడాల మంజుల,వాసుదేవుల వెంకటనర్సయ్య,కాసా హనుమంతరావు తదితరులు ప్రసంగించారు.ఈ మహోత్సవానికి వద్దిరాజు కిషన్,రమేష్ హజూరీ, ఆకుల రజిత్ కుమార్,ఊసా రఘు,కంచి సత్యనారాయణ,ఆవుల రామారావు,దిండిగల రాజేందర్,చెరుకూరి శేషగిరిరావు,బాపట్ల మురళి,వద్దిరాజు వెంకటేశ్వర్లు,భీమా శ్రీధర్, బండారు రుక్మేందర్,చందా గోపీ,రావి రాంబాబు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.ఈ వన సమారాధన మహోత్సవానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి మున్నూరుకాపు కుల బాంధవులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.తెలంగాణలోని వివిధ జిల్లాలు, ఆంధ్రప్రదేశ్ నుంచి పలువురు ప్రముఖులు హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","వర్ధిల్లాలి వర్ధిల్లాలి మున్నూరుకాపుల ఐక్యత వర్ధిల్లాలి","జై బీసీ జైజై బీసీ"అనే నినాదాలు మిన్నంటాయి.

కేక్ కట్ చేసి మంత్రి తుమ్మలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

చర్ల : లోకల్ గైడ్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ఆదివారం చర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ రైతు బండారు రామకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా రాష్ట్రంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనులు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ఆయన చేసిన కృషిని ప్రస్తావించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేసిన ఘనత ఆయనకు దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు, చర్ల పీఏసీఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్, మాజీ మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, బండారు రామకృష్ణ, మేడిచర్ల కుమార్, అలవాల మహేష్ నాయుడు (బాలు), సుందరి సురేష్, తోట మల్ల వరప్రసాద్, చర్ల సొసైటీ డైరెక్టర్ సుందరి పెద్దిరాజు, లింగాపురం ఉపసర్పంచ్ తడికల నరేష్, కాకర్ల కుమార్, ఎస్సీ సెల్ నాయకులు చల్లా పవన్, కణితి శ్రీనివాసరావు, మచ్చ ప్రసాద్, విస్సంపల్లి నాగేశ్వరరావు, మోడెం ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

60వేల కోట్ల బకాయిలు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలి



బెల్లంపల్లి (లోకల్ గైడ్) : సింగరేణి సంస్థలో తీవ్రమైన ఆర్థిక సంక్షోభం వల్ల సంస్థ అభివృద్ధికి కావలసిన నిధులు లేకపోవడం,ట్రాన్స్ కో,జెన్కో సంస్థల నుండి 60వేల కోట్ల బకాయిలు చెల్లించడానికి సుమోటోగా తీసుని ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని ఏఐటీయూసీ కేంద్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటస్వామి,బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ లు హైకోర్టుకు విజ్ఞప్తి చేసారు.ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతు సింగరేణి సంస్థలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించి 2సంవత్సరాలు గడిచినప్పటికీ కంపెనీ స్థాయిలో జరిగిన స్ట్రక్చర్ సమావేశాలలో జరిగిన ఒప్పందాలను పారిశ్రామిక వివాదాల చట్టం1947 సబ్ సెక్షన్ 22సెక్షన్ 2ప్రకారం జరిగిన ఒప్పందాలను అమలు చేయకుండా నాన్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ సింగరేణి మేనేజ్మెంట్ అబ్నార్మల్ పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు.కంపెనీ గత 2సంవత్సరాలుగా సేఫ్టీకి సంబంధించిన మెటీరియల్ సప్లై చేయకపోవడం,కావలసిన నిధులు లేకపోవడం సింగరేణి కార్మికులకు రక్షణ పరికరాలు సప్లై చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందిని ధ్వజమెత్తారు.యజమాన్యం ప్రభుత్వం చేసే తప్పుడు విధానాల వల్ల పరోక్షంగా ఉత్పత్తికి ఉత్పాదకతలకు నష్టం వాటిల్లుతుందని,అందుకే సింగరేణి యాజమాన్యం,ప్రభుత్వం గుర్తింపు సంఘంతో జరిగిన స్ట్రక్చర్ మీటింగ్ మినిట్స్ ను ఆగస్టు 27న జరిగిన అగ్రిమెంటును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేసారు.సింగరేణి కంపెనీకి బకాయి పడ్డ 60వేల కోట్ల రూపాయలను తక్షణమే చెల్లించాలని,మెడికల్ బోర్డు ద్వారా ప్రతీ నెల మెడికల్ బోర్డును క్రమం తప్పకుండా నిర్వహిస్తు1981వ సంవత్సరంలో ఎం కొమురయ్య నాయకత్వంలో జరిగిన వాలంటరీ రిటైర్మెంట్ స్కీమ్ ప్రకారం అల్లుళ్లకు కొడుకులకు డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సింగరేణి కంపెనీ మ్యానువల్ ప్రకారం కంపెనీ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం మెడికల్ ఫిట్నెస్ అయిన డిపెండెంట్ అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని,ఎలాంటి విజిలెన్స్ విచారణలో తావు లేకుండా మెడికల్ ఫిట్నెస్ అయిన డిపెండెంట్ లు అందరికీ ఉద్యోగ నియమకా పత్రాలు తక్షణమే ఇవ్వాలని కోరారు.నవంబర్ 18,19లలో సింగరేణి వ్యాప్తంగా అన్ని జియం ఆఫీసులో ముందు జరుగుతున్న 2రోజుల రిలే నిరాహార దీక్షలో కార్మికులు,డిపెండెంట్లు అధిక సంఖ్యలో పాల్గొని నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో నాయకులు చిప్ప నరసయ్య,ఆడపు రాజమౌళి,బొంతల లక్ష్మీనారాయణ,రత్నం ఐలయ్య,ఉప్పల్ శంకర్,మాచర్ల శంకర్,గాలిపెల్లి సతీష్,నంది అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి భరోసా.. ఇబ్రహీంపట్నం మల్ రెడ్డి యువశక్తి జాబ్‌మేళా సక్సెస్

400 మందికి పైగా నిరుద్యోగులకు కొలువుల వరం

14 ప్రముఖ కంపెనీల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలులి

స్థానిక పరిశ్రమల్లో మన యువతకే తొలి ప్రాధాన్యత ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం, నవంబర్ 15 (లోకల్ గైడ్) : నిరుద్యోగ యువతకు సొంత గడ్డపైనే ఉపాధి కల్పించాలన్న సంకల్పంతో 'మల్‌రెడ్డి యువశక్తి' ఆధ్వర్యంలో ఆదివారం ఇబ్రహీంపట్నం ప్రజాభవన్‌లో నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు అపూర్వ స్పందన లభించింది. ఉదయం నుంచే నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి యువతీయువకులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ప్రజాభవన్ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమాన్ని మల్‌రెడ్డి యువశక్తి కన్వీనర్ స్నేహారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి ప్రారంభించి, ఉద్యోగార్థులకు దిశానిర్దేశం చేశారు.

565 మంది హాజరు.. 400 మందికి పైగా ఎంపిక

ఈ ఉద్యోగ మేళాలో రేడియంట్, ప్రీమియర్ ఎనర్జీస్, ఫాక్స్‌కాన్, బీటీఎఫ్, కేన్స్ టెక్నాలజీ సహా మొత్తం 14 ప్రముఖ కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొని ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు. మేళాకు హాజరైన 565 మంది అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలను పరిశీలించి ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీరిలో ప్రతిభ కనబరిచిన 400 మందికి పైగా అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు ఆయా సంస్థల ప్రతినిధులు వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు ఈ-మెయిల్, ఎస్ఎంఎస్ ద్వారా అధికారిక సమాచారంతో పాటు ఆఫర్ లెటర్లను పంపించనున్నట్లు తెలిపారు.

తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి..ఎమ్మెల్యే మల్‌రెడ్డి

జాబ్‌మేళాకు ముఖ్య అతిథిగా హాజరైన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రతి స్టాల్‌ను సందర్శించి, కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమల్లో స్థానిక యువతకే ఉద్యోగాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. అనంతరం అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని, ఉన్నత శిఖరాలకు చేరుకుని తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన పలువురికి ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఒకే వేదికపై 14 కంపెనీలు పాల్గొని వందలాది మందికి ఉపాధి చూపడంతో స్థానిక యువత హర్షం వ్యక్తం చేస్తోంది.

సంఘం అంటే వనభోజనాలు కాదు..

కాపులందరి ఐక్యత కోరుకోవడం

రాబోయే ఎన్నికల్లో ఖమ్మం కార్పొరేషన్

కైవసం దిశగా కాపులు కదలాలి

మేకల సంగయ్య కాపు సంఘానికి కూడబెట్టిన

ఆస్తులపై వివరణ ఇవ్వాలి

కార్తీక వన సమారాధనలో తెలంగాణ మున్నూరు కాపు

సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండాల(ఆర్జీసీ) కృష్ణ

ఏపీ నుంచి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి

అంబటి రాంబాబు

ఉర్రూతలూగించిన సాంస్కృతిక కార్యక్రమాలు





(ఖమ్మం, నవంబర్ 15: లోకల్ గైడ్) : అవకాశవాదం, వ్యక్తిగత ప్రయోజనాల కోసమే కొందరు విభజిత రాజకీయాలకు పూనుకుని పిచ్చివాగుడు వాగుతున్నారని తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండాల(ఆర్జీసీ) కృష్ణ మండిపడ్డారు. సంఘం అంటే ఒకచోట చేరి భోజనాలు చేయడం కాదని, విడిపోయినా కూడా కాపులను ఐక్యంగా ముందుకు తీసుకెళ్లడమని ఉద్ఘాటించారు. ఆదివారం ఖమ్మంలోని కాళ్ళ రామారావు మామిడి తోటలో అట్టహాసంగా నిర్వహించిన మున్నూరు కాపు కార్తీకమాస వన సమారాధన ఉత్సవం కృష్ణ అధ్యక్షతన జరిగింది. తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం, మున్నూరు కాపు జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేదికకు అధ్యక్షుడిగా వ్యవహరించిన ఆయన మాట్లాడుతూ వన భోజనాలు నిర్వహించి గొప్పలు చెప్పుకునే నాయకులు ఏనాడు కాపు కులస్తులకు అండగా నిలవలేదని విమర్శించారు. సంఘం అంటే కేవలం భోజనాలు పెడితే సరిపోదని, కాపులకు ఆపద వచ్చినప్పుడు అండగా నిలబడే ఒక ధైర్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. 2014 ఎన్నికల్లో ఒక కాపు సంఘం ముద్దుబిడ్డగానే గుర్తించి కేసీఆర్ తనకు ఖమ్మం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించారని వివరించారు. తనను మనస్ఫూర్తిగా నమ్మిన కారణంగానే ఆయన తన ఇంట్లో బస చేశారని గుర్తు చేశారు. దీన్ని కూడా కొందరు హర్షించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పని చేస్తున్న సమయంలోనూ అనేక రకాలుగా కుట్రలు పన్ని మార్కెట్లో గొడవలు సృష్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో కాపు కులస్తుడైన వి. హనుమంతరావు కూడా ప్రత్యర్థులకు మద్దతు పలికి తనకు వ్యతిరేకంగా విషం చిమ్మడం విచారకరమని పేర్కొన్నారు. కాపు సంఘం అధ్యక్షుడిగా పని చేసిన మేకల సంగయ్య సంఘం సంక్షేమం కోసం అనేక ఆస్తులను కూడపెట్టారని గుర్తు చేశారు. ఆ ఆస్తులు ప్రస్తుతం కొందరు కబ్జాలో ఉండిపోవడం దురదృష్టకరమన్నారు. సదరు ఆస్తులపై స్పష్టమైన వివరణ ఇవ్వకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. గడచిన 11 ఏళ్లుగా ఒకే ఒక్కరు ఆ సంఘానికి నాయకుడిగా వ్యవహరిస్తున్నారని సదరు నాయకుడు వన భోజనాలు తప్ప మున్నూరు కాపుల సంక్షేమంపై ఏనాడు చర్చించిందిలేదని దుయ్యబట్టారు. రాబోయే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేషన్ కైవసమే ప్రధాన ఎజెండా కాపులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గతంలో రాపర్తి రంగారావు, నాగమల్లిక పని చేశారని, భవిష్యత్తులోనూ కార్పొరేషన్ వేదికగా మున్నూరు కాపుల నాయకత్వం వర్ధిల్లాలని దిశా నిర్దేశం చేశారు. తొలుత ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాపు సంఘ నాయకులు శభాసు శ్రీనివాస్ ఎర్ర శ్రీకాంత్ పొదిల దేవేందర్ తదితరులకు సభా వేదిక నుంచి నివాళి అర్పించారు నిమిషం పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

(ఖమ్మం, నవంబర్ 15: లోకల్ గైడ్) : అవకాశవాదం, వ్యక్తిగత ప్రయోజనాల కోసమే కొందరు విభజిత రాజకీయాలకు పూనుకుని పిచ్చివాగుడు వాగుతున్నారని తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండాల(ఆర్జీసీ) కృష్ణ మండిపడ్డారు. సంఘం అంటే ఒకచోట చేరి భోజనాలు చేయడం కాదని, విడిపోయినా కూడా కాపులను ఐక్యంగా ముందుకు తీసుకెళ్లడమని ఉద్ఘాటించారు. ఆదివారం ఖమ్మంలోని కాళ్ళ రామారావు మామిడి తోటలో అట్టహాసంగా నిర్వహించిన మున్నూరు కాపు కార్తీకమాస వన సమారాధన ఉత్సవం కృష్ణ అధ్యక్షతన జరిగింది. తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం, మున్నూరు కాపు జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేదికకు అధ్యక్షుడిగా వ్యవహరించిన ఆయన మాట్లాడుతూ వన భోజనాలు నిర్వహించి గొప్పలు చెప్పుకునే నాయకులు ఏనాడు కాపు కులస్తులకు అండగా నిలవలేదని విమర్శించారు. సంఘం అంటే కేవలం భోజనాలు పెడితే సరిపోదని, కాపులకు ఆపద వచ్చినప్పుడు అండగా నిలబడే ఒక ధైర్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. 2014 ఎన్నికల్లో ఒక కాపు సంఘ ముద్దుబిడ్డగానే గుర్తించి కేసీఆర్ తనకు ఖమ్మం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించారని వివరించారు. తనను మనస్ఫూర్తిగా నమ్మిన కారణంగానే ఆయన తన ఇంట్లో బస చేశారని గుర్తు చేశారు. దీన్ని కూడా కొందరు హర్షించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పని చేస్తున్న సమయంలోనూ అనేక రకాలుగా కుట్రలు పన్ని మార్కెట్లో గొడవలు సృష్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో కాపు కులస్తుడైన వి. హనుమంతరావు కూడా ప్రత్యర్థులకు మద్దతు పలికి తనకు వ్యతిరేకంగా విషం చిమ్మడం విచారకరమని పేర్కొన్నారు. కాపు సంఘం అధ్యక్షుడిగా పని చేసిన మేకల సంగయ్య సంఘం సంక్షేమం కోసం అనేక ఆస్తులను కూడపెట్టారని గుర్తు చేశారు. ఆ ఆస్తులు ప్రస్తుతం కొందరు కబ్జాలో ఉండిపోవడం దురదృష్టకరమన్నారు. సదరు ఆస్తులపై స్పష్టమైన వివరణ ఇవ్వకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. గడచిన 11 ఏళ్లుగా ఒకే ఒక్కరు ఆ సంఘానికి నాయకుడిగా వ్యవహరిస్తున్నారని సదరు నాయకుడు వన భోజనాలు తప్ప మున్నూరు కాపుల సంక్షేమంపై ఏనాడు చర్చించిందిలేదని దుయ్యబట్టారు. రాబోయే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేషన్ కైవసమే ప్రధాన ఎజెండా కాపులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గతంలో రాపర్తి రంగారావు, నాగమల్లిక పని చేశారని, భవిష్యత్తులోనూ కార్పొరేషన్ వేదికగా మున్నూరు కాపుల నాయకత్వం వర్ధిల్లాలని దిశా నిర్దేశం చేశారు. తొలుత ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాపు సంఘ నాయకులు శభాసు శ్రీనివాస్ ఎర్ర శ్రీకాంత్ పొదిల దేవేందర్ తదితరులకు సభా వేదిక నుంచి నివాళి అర్పించారు నిమిషం పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

కాపుల శాతం తగ్గడంపై ప్రశ్నించేది ఎవరు..

మున్నూరు కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చందు జనార్ధన్

స్వాతంత్రం వచ్చిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోనూ, రాష్ట్రం విడిపోయిన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ కాపుల సంఖ్యాబలం 18 శాతంగా ఉందని, తాజాగా ఆ సంఖ్య 3.5 శాతానికి తగ్గిపోయిందని మున్నూరు కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చందు జనార్ధన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఏ సంఘ నాయకుడు ప్రశ్నించిన దాఖలాలు లేవన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ ఏబిసిడి వర్గీకరణ విషయంలో తమకు ఒక శాతం అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఒక ఉద్యమమే లేవనెత్తారని తెలిపారు. అలా ప్రశ్నించిన కారణంగా ప్రస్తుతం సీఎం పరిశీలనలో వారి సమస్య ఉందని పేర్కొన్నారు. అలాంటిది మున్నూరు కాపుల సంఖ్యాబలం తగ్గడంపై ప్రశ్నించకపోవడం వల్లే ప్రభుత్వాలు కాపులను బలహీనం చేస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణ మంత్రివర్గంలో కూడా గతంలో ఐదు నుంచి ఆరుగురు మంత్రులు ఉండేవారని, తాజాగా తెలంగాణ క్యాబినెట్లో ఒక్క కాపు నేత కూడా లేకపోవడం శోచనీయమన్నారు. అధికార యంత్రాంగంలో క్రమంగా మున్నూరు కాపులు నిర్వీర్యం అవుతున్నారని ఆవేదన చెందారు. ముఖ్యంగా వ్యాపారపరంగా, ఉద్యోగ పరంగా, అనగదొక్కబడుతున్న మున్నూరు కాపు కుటుంబ సభ్యులను మనందరం ఐక్యంగా పోరాడి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడానికి కూడా వెనకాడవద్దని తెలిపారు. తోటి నాయకత్వంపై కక్షపూరితంగా వ్యవహరిస్తే ఐక్యత చాటలేరని గుర్తు చేశారు. కాపు కులస్తులు ఏ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ సమస్య వస్తే పరిష్కారం కోసం ఏకతాటిపై ముందుకు కదలాలని పిలుపునిచ్చారు.


రాష్ట్రాలు విడిపోయిన రాంబాబు మీ వాడే..

ఏపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు

తెలుగు రాష్ట్రం రెండుగా విడిపోయినా అంబటి రాంబాబు ఎప్పటికీ ఇరు రాష్ట్రాల మున్నూరు కాపు కుటుంబీకుడేనని ఏపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ తనపై దాడి చేసిన సమయంలో తెలంగాణ నుంచి కూడా పలువురు కాపు కులస్తులు తనకు ఫోన్ చేసి విచారం వ్యక్తం చేశారని, కారకులపై కఠిన చర్యకు డిమాండ్ చేశార

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

ముచ్చటైన మరో మూడు పక్షులు



పసుపు చెంప పిట్ట , పసుపు గొంతు బుల్‌బుల్ పిట్ట , లీసెర్ విజిలింగ్ డక్ బేబీ శేషాచల అడవుల్లో గుర్తించిన గరుడ అట్లాస్ బృందం తిరుపతి ప్రాంతంలో ఇప్పటివరకు 274 పక్షిజాతుల గుర్తింపు

తిరుపతి సిటీ: తిరుపతి శేషాచల అడవుల్లో తిరుపతి నేచర్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ సహకారంతో మరో మూడు అరుదైన పక్షి జాతుల్ని గుర్తించినట్టు గరుడ అట్లాస్ బృందం ఆదివారం వెల్లడించింది. తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐజర్) బృందంతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 50 మంది పరిశోధకులు పక్షిజాతుల గణన, వాటి వైవిధ్యం, మనుగడ, జీవన విధానంపై ప్రత్యేక సర్వే చేపట్టారు. 2022లో ఏర్పడిన తిరుపతి బర్డ్ అట్లాస్ ఇటీవల గరుడ అట్లాస్‌గా పేరు మార్చుకుని తిరుపతి పరిసర ప్రాంతాల్లోనూ, శేషాచల అడవుల్లోనూ సంచరించే పక్షిజాతుల డేటాను సేకరించేందుకు శ్రీకారం చుట్టింది. విడతల వారీగా అటవీ ప్రాంతాలలో సర్వే చేపట్టి అరుదైన పక్షి జాతులను గరుడ అట్లాస్ బృందాలు కెమెరాల్లో బంధిస్తున్నాయి. తిరుపతి ప్రాంతంలో తొలిసారిగా పసుపు చెంప పిట్ట (ఇండియన్ ఎల్లో టిట్) అనే అరుదైన పక్షిని కనిపెట్టామని గరుడ అట్లాస్ ప్రతినిధులు చెప్పారు. వీటితో పాటు పసుపు గొంతు బుల్‌బుల్ పిట్ట (ఎల్లో థ్రోటెడ్ బుల్‌బుల్), లీసెర్ విజిలింగ్ డక్ బేబీ వంటి అరుదైన పక్షిజాతులు తిరుపతి ప్రాంతంలో ఉండటం విశేషమన్నారు. కొండలపై నివసించే రాప్టర్ ఐన్ షాహీన్ ఫాల్కన్ పక్షులు సైతం తిరుమల ఘాట్ రోడ్డులో ఆవాసాలు ఏర్పాటు చేసుకోవడం హర్షణీయమని తెలిపారు.

ఇప్పటివరకు 274 పక్షిజాతుల గుర్తింపు

మానవ సమాజంతో పక్షిజాతుల అనుబంధాన్ని బలోపేతం చేసేందుకు ఈ సర్వే చేపట్టినట్లు ఐజర్ బృందంలో పరిశోధకుడైన హరీష్ పేర్కొన్నారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. తమ బృందాలు ఇప్పటివరకు తిరుపతి పరిసర ప్రాంతాల్లో 55 వేల పక్షుల గమనాలను పరిశీలించాయని చెప్పారు. ఇందులో 274 పక్షిజాతులు ప్రకృతిలో మమేకమై ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు 5 ఎడిషన్లలో పక్షి జాతుల డేటాను సేకరించామని, వాటిని పూర్తి స్థాయిలో మ్యాపింగ్ చేశామని తెలిపారు. ఆయన వెంట పుష్యామిత్ర, టీఎన్ఎస్ ప్రతినిధి పి రామచంద్రారెడ్డి తదితరులున్నారు.

దమ్ముంది.. దన్ను కావాలి

ఇప్పటికైతే మనది 10వ స్థానం
ఏఐ మేధోనిధి.. ఇండియా!
మెరికలున్నా సదుపాయాల్లేవు
నైపుణ్యం ఒక్కటే సరిపోదు
సూపర్ కంప్యూటర్‌లు... భారీ పెట్టుబడులు అవసరం
ఏఐ సదస్సు చూపిన 'ఇంపాక్ట్'



ఢిల్లీలో ఐదు రోజుల ఐఏ ఇంపాక్ట్ సదస్సు ఇటీవలే ముగిసింది. ఇండియా ఈ సదస్సును మొదటిసారి నిర్వహించింది. ప్రపంచ దేశాల నాయకులు ఇందులో పాల్గొన్నారు. కొత్త ఆవిష్కరణలపై అంతా దృష్టి పెట్టారు. ఇండియాకైతే ఇది ఒక కీలకమైన సందర్భం. మన ఏఐ వ్యవస్థలో ఉన్న బలాలు, పూరించుకోవలసిన లోట్లను ఈ సదస్సు స్పష్టం చేసింది.

నిపుణుల సంఖ్యలో రెండో స్థానం

ఏఐ రంగంలో మెరికలు ఉన్న దేశంగా ఇండియా పేరు పొందింది. కానీ మౌలిక సదుపాయాల విషయంలో వెనుకబడి ఉంది. 2024 'టార్టాయిస్ గ్లోబల్ ఏఐ ఇండెక్స్' ప్రకారం, ఏఐ సామర్థ్యంలో ఇండియా ప్రపంచంలో 10వ స్థానంలో ఉంది. ఏఐ నిపుణుల సంఖ్యలో మాత్రం 2వ స్థానంలో నిలిచింది.

సౌకర్యాలలో 68వ స్థానం

ఏఐ ఆపరేషన్స్‌లో ఇండియా 3వ స్థానంతో మంచి ప్రతిభ కనబరిచింది. అయితే కంప్యూటింగ్ పవర్, ఇతర సౌకర్యాల విషయంలో 68వ స్థానంలో ఉంది. ఈ కారణంగా అమెరికా, చైనాతో పోటీ పడటం భారత్‌కు కష్టం కావచ్చన్న అభిప్రాయం ఏఐ పరిశ్రమంలో వ్యక్తం అవుతోంది.

ఉన్నది కొన్నే సూపర్ కంప్యూటర్‌లు

ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యంత శక్తివంతమైన 500 సూపర్ కంప్యూటర్లలో ఇండియా వాటా కేవలం 1 శాతం మాత్రమే. అంటే, ఏఐకి కావలసిన కంప్యూటింగ్ సామర్థ్యం మన దగ్గర చాలా తక్కువగా ఉంది. అమెరికా ఈ విషయంలో చాలా ముందుంది. ప్రపంచంలోని మొత్తం సూపర్ కంప్యూటర్లలో 35 శాతం సిస్టమ్‌లు, దాదాపు 48 శాతం కంప్యూటింగ్ సామర్థ్యం అమెరికా దగ్గరే ఉంది.

ట్రైనింగ్ డేటాలో 3 శాతం వాటా

ఏఐ ట్రైనింగ్ డేటా రంగంలో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడులలో భారతదేశం వాటా కేవలం 3 శాతం మాత్రమే. అంటే, మన దేశానికి చాలా తక్కువ పెట్టుబడులు అందుతున్నాయి. ఈ విషయంలో అమెరికా 56 శాతంతో అందరికంటే ముందుంది. ఆ తర్వాత చైనా 17 శాతంతో, ఐరోపా సమాఖ్య దేశాలు 15 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

ప్రపంచాన్ని శాసించగలమా?


మన దగ్గర అద్భుతమైన తెలివితేటలు కలిగిన నిపుణులు ఉన్నారు. కానీ, ఆ తెలివితేటలకు తగ్గట్టుగా శక్తివంతమైన కంప్యూటర్లు, భారీ పెట్టుబడులు తోడవాల్సి ఉంది. అమెరికా, చైనా వంటి దేశాలతో పోటీ పడాలంటే, కేవలం సాఫ్ట్‌వేర్ నైపుణ్యం మాత్రమే సరిపోదు; సొంతంగా డేటా సెంటర్లు, సూపర్ కంప్యూటర్లను పెంచుకోవాలి. అప్పుడే ఇండియా ఏఐ ప్రపంచాన్ని శాసించ గలుగుతుంది.

హెచ్.పి.సి. సిస్టమ్ : హై పెర్ఫార్మింగ్ కంప్యూటింగ్ (యంత్ర సామర్థ్యం)
హెచ్.పి.సి. కెపాసిటీ : హై పెర్ఫార్మింగ్ కెపాసిటీ (శక్తి సామర్థ్యం)
హెచ్.ఐ.సి.: హై ఇన్‌కం కంట్రీస్; యు.ఎం.ఐ.సి.: అప్పర్ మిడిల్ ఇన్‌కం కంట్రీస్
ఎల్.ఎం.ఐ. సి. : లోయర్--మిడిల్ ఇన్‌కం కంట్రీస్

నేటి పాత స్మార్ట్‌ఫోన్లే... రేపటి ఫైటర్ జెట్లు!

ఫోన్ల నుంచి అరుదైన మూలకాల వెలికితీతకు యత్నాలు

కొత్త ఫోన్ కొనగానే పాతదానిని చెత్త ఫోన్ అంటూ చెత్తబుట్టలో పడేయడం చాలామందికి అలవాటు. కానీ ఆ పాత ఫోన్‌లో 'రేర్ ఎర్త్ ఎలిమెంట్స్'గా పిలిచే అత్యంత విలువైన భూ అయస్కాంత మూలకాలు అత్యంత సూక్ష్మపరిమాణంలో ఉంటాయి. వాటిని విదేశాల నుంచి వేలాది కోట్లు వెచ్చించి దిగుమతి చేసుకునే బదులు ఈ పాత ఫోన్ల నుంచే సంగ్రహిస్తే? కేంద్రం ఇప్పుడు సరిగ్గా ఇలాంటి ఆలోచనే చేస్తోంది. తద్వారా లక్షల కోట్ల విదేశీమారక ద్రవ్యం ఆదా అవుతుందని భావిస్తోంది! "టన్ను ముడిఖనిజం నుంచి కేవలం ఒకట్రెండు కిలోల కోబాల్ట్ మాత్రమే తీయగలం. అదే టన్ను పాత బ్యాటరీల నుంచి ఏకంగా 50 నుంచి 80 కేజీల దాకా సమీకరించవచ్చు. పైగా ముడిఖనిజ కోబాల్ట్ కంటే ఇది 40 ఎక్కువ గాఢత కలిగి ఉంటుంది" అని గ్రేటర్ నోయిడా కేంద్రంగా పనిచేసే లిథియం--అయాన్ బ్యాటరీ తయారీ సంస్థ 'లోహం' రీసైక్లింగ్ హెడ్ సయ్యద్ గజన్‌ఫర్ అబ్బాస్ సాఫ్వీ చెప్పారు. "ఇప్పటికే ఎంతో శ్రమించి తయారుచేసిన స్మార్ట్‌ఫోన్ వంటి ఈ--వేస్ట్‌లో ఎంతో విలువైన ఖనిజాలుంటాయి. వాటిపై భారత్ ఇప్పటిదాకా సరైన దృష్టి సారించలేదు" అని ఈ--వేస్ట్ మేనేజ్‌మెంట్, లిథియం--



అయాన్ బ్యాటరీ కంపెనీ అట్టెరో సహ వ్యవస్థాపకుడు నితిన్ గుప్తా చెప్పారు. యుద్ధ విమానాలు అత్యంత తేలిగ్గా, అత్యంత దృఢంగా ఉండటానికి నియోడైమియం వంటి ఈ మూలకాలే కారణం. వాటిలో ఇంధనం ప్రవాహాలు, రెక్కల కదలికలు, కాక్‌పిట్‌కు కరెంటు సరఫరా చేసే జనరేటర్లను పర్యవేక్షించే సెన్సార్లకు అవే శక్తినందిస్తాయి. "భారత్ ప్రస్తుతం ఈ--వేస్ట్‌ను విదేశాలకు అనవసరంగా ఎగుమతి చేస్తోంది. అలాగాక భారత్‌లోనే భారీగా శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలి. తద్వారా ఈ--వేస్ట్‌లోని భూ అయస్కాంత మూలకాలను సంగ్రహించి యుద్ధ విమానాల తయారీకి సదీ?వనియోగం చేసుకోవచ్చు. అత్యంత అరుదైన ఖనిజాల కోసం చైనా వంటి ప్రత్యర్థి దేశాలపై ఆధారపడే దురవస్థ తొలగుతుంది" అని ముంబై కేంద్రంగా పనిచేసే శుద్ధ సాంకేతిక సంస్థ 'లీకో' సీఈవో గౌరవ్ దోల్వానీ అన్నారు.

మనోవేదనను 'మెషీన్' చెప్పేస్తుంది

వాయిస్ శాంపిల్స్‌ను చిటికెలో విశ్లేషించి ముందే అప్రమత్తం చేస్తున్న మెషీన్ లెర్నింగ్ మోడల్స్
తొలిదశలోనే మనోవ్యాధి లక్షణాలను పసిగట్టడంలో దోహదపడుతున్న సాంకేతికత
తాజా ప్రయోగాల్లో 70 శాతం నుంచి 96 శాతం వరకు కచ్చితత్వంతో ఫలితాలు
ఢిల్లీ ఎయిమ్స్ చేపట్టినపరిశోధనలో 78 శాతం కచ్చితత్వం నమోదు



ఒకరు చెబుతున్నది నిజమో లేక అబద్ధమో లై డిటెక్టర్ టెస్ట్ చిటికెలో చెప్పేస్తుంది. నాడీ స్పందనలు, బీపీలో హెచ్చుతగ్గులు, శ్వాస తీసుకోవడంలో మార్పులను విశ్లేషించి ఆయా అంశాలను నిర్ధారిస్తుంది. అదే తరహాలో డిప్రెషన్‌ను కేవలం ఒక్క వాయిస్ శాంపిల్‌తో మెషీన్ లెర్నింగ్ చాలా వరకు కచ్చితత్వంతో తొలిదశలోనే గుర్తిస్తోంది! ఈ మేరకు సాగిన అధ్యయనాల్లో ఈ విషయం వెల్లడైంది. సంప్రదాయ చికిత్సా పద్ధతుల్లో డిప్రెషన్‌ను నిర్ధారించేందుకు వైద్యులు రోగులను కొన్ని ప్రశ్నలడిగి వారి భావోద్వేగ పరిస్థితులను అంచనా వేస్తుంటారు. అయితే ఈ పద్ధతిలో బాధితులు వారంతట వారుగా ముందుకొస్తే తప్ప వైద్య సాయం చేసేందుకు వీలు ఉండదు. దీనివల్ల చాలా సందర్భాల్లో బాధితులకు వైద్య సహాయం ఆలస్యం అవుతోంది. కానీ శాస్త్రవేత్తలు ఈ సమస్యను అధిగమించేందుకు ఏఐ సాంకేతికతను తెరపైకి తెచ్చారు. కుంగుబాటుకు గురైన వారి స్వరంలో హెచ్చుతగ్గులను మెషీన్ లెర్నింగ్ అల్గోరిథంల సాయంతో విశ్లేషిస్తున్నారు. కేవలం వాట్సాప్ ఆడియో ఫైల్స్‌ను విశ్లేషించడం ద్వారా డిప్రెషన్ బాధితుల లక్షణాలను 70 శాతం నుంచి 96 శాతం వరకు కచ్చితత్వంతో మెషీన్ లెర్నింగ్ టూల్స్ గుర్తిస్తున్నట్లు ప్రయోగాత్మకంగా నిరూపిస్తున్నారు. 25--30 సెకన్ల ఆడియో ఫైల్‌లోని స్వరంలో హెచ్చుతగ్గులు, వాల్యూమ్, స్పీచ్ రేట్ వంటి శబ్ద లక్షణాలను విశ్లేషించడం ద్వారా ఆయా వ్యక్తుల మనోవ్యథను మెషీన్ లెర్నింగ్ మోడల్స్ గుర్తిస్తున్నట్లు చెబుతున్నారు.

ఎయిమ్స్‌పరిశోధన ఇలా...

డిప్రెషన్‌ను ముందుగానే గుర్తించడానికి స్పీచ్ అనాలిసిస్ ఒక ఆచరణాత్మక సాధనంగా ఉంటుందా అనే అంశాన్ని పరిశీలించేందుకు ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) పరిశోధన నిర్వహించింది. ఇందులో భాగంగా పరిశోధకులు 423 మంది వాలంటీర్ల నుంచి (ప్రధానంగా 18--25 సంవత్సరాల ఏళ్ల వారు) సంతోషం, బాధలో ఉన్నప్పుడు మాట్లాడిన స్వర నమూనాలను సేకరించి విశ్లేషించారు. ఈ ప్రయోగంలో పాల్గొన్న వాలంటీర్లు వారి క్లినికల్ మానసిక ఆరోగ్య స్థితిని నిర్ధారించుకోవడానికి ప్రామాణిక మానసిక పరీక్షలను కూడా చేయించుకున్నారు. ఈ అధ్యయనంలో వారి స్వరం, స్వర స్థాయి, స్వర శక్తితో సహా వాక్పటిమ, ఉచ్చారణ, ఇతర గుర్తులపై పరిశోధకులు దృష్టి సారించారు. దీనిప్రకారం నిరాశతో మాట్లాడిన సందర్భాల్లో వాక్పటిమ, భావోద్వేగ స్వరం, తక్కువ స్వర స్థాయిలను గమనించారు. అలాగే వాయిస్ విశ్లేషణను క్లినికల్ డేటాతో పోల్చినప్పుడు నమూనా నాణ్యతను బట్టి మెషీన్ లెర్నింగ్ మోడల్స్‌దాదాపు 60 శాతం నుంచి 78 శాతం కచ్చితత్వంతో నిస్పృహ లక్షణాలను సరిగ్గా అంచనా వేశాయని గుర్తించారు.

వాయిస్ నోట్స్ ద్వారా...


పీఎల్‌వోఎస్ మెంటల్ హెల్త్‌లో ప్రచురితమైన మరో నివేదిక ప్రకారం బ్రెజిల్‌కు చెందిన మానసిక వైద్య పరిశోధకుడు విక్టర్ ఒటాని నేతృత్వంలోని పరిశోధకులు... డిప్రెసివ్ డిజార్డర్ లక్షణాలు ఉన్న, అవి లేని వ్యక్తులను వేరు చేయడంలో మెషీన్ లెర్నింగ్ మోడళ్లు సహాయపడతాయా అని పరీక్షించారు. ఈ అధ్యయనంలో పాల్గొన్న వారి నుంచి స్వల్ప వ్యవధిగల వాట్సాప్ వాయిస్ సందేశాలను రికార్డ్ చేశారు. ఆ ఆడియో క్లిప్‌ల నుంచి సేకరించిన శబ్ద లక్షణాలపై ఏడు వేర్వేరు మెషీన్ లెర్నింగ్ నమూనాలు, ప్రామాణిక క్లినికల్ ఇంటర్వ్యూలను ఉపయోగించి కుంగుబాటును నిర్ధారించారు. దీని ప్రకారం ఏఐ నమూనాలు మహిళల్లో 91.67 శాతం వరకు, పురుషులలో 80 శాతం వరకు కచ్చితత్వంతో కుంగుబాటును గుర్తించాయి.

ఇతర ప్రపంచ అధ్యయనాలు ఏమి చెబుతున్నాయి...

ది యానల్స్ ఆఫ్ ఫ్యామిలీ మెడిసిన్‌లో ప్రచురితమైన మరో అధ్యయనం మాటలు, స్పందనల్లోని నిరాశను గుర్తించడానికి ఏఐ--ఆధారిత వాయిస్ బయోమార్కర్ సాధనాన్ని మూల్యాంకనం చేసింది. మెషీన్ లెర్నింగ్ సాధనం 70 శాతం కంటే ఎక్కువ కేసుల్లో ఆడియో ఫైల్‌ను సమర్పించిన 25 సెకన్లలోనే మోస్తరు నుంచి తీవ్ర నిరాశలో ఉన్న బాధితుల స్వరాలను గుర్తించింది. యూఎస్, కెనడాలోని దాదాపు 15,000 మంది వయోజనుల నుంచి సేకరించిన వాయిస్ రికార్డింగ్‌లను పరిశోధకులు విశ్లేషించి అల్గోరిథం ఇచ్చిన ఫలితాలను ప్రామాణిక డిప్రెషన్ ప్రశ్నపత్రాలతో పోల్చినప్పుడు ఈ మేరకు ఫలితాలు వచ్చాయి. అయితే ఈ విధానం క్లినికల్ డయాగ్నోసిస్‌కు ఏమాత్రం ప్రత్యామ్నాయం కాదని పరిశోధకులు స్పష్టం చేశారు.

వందలసార్లు చార్జ్ చేసినా... అస్సలు తగ్గని సామర్థ్యం!

జింక్ అయాన్ బ్యాటరీ ఆవిష్కరణ
నీటి ఆధారిత మూలకాలతో తయారీ



మనం ప్రస్తుతం వాడుతున్న బ్యాటరీలన్నీ మండే స్వభావమున్న రసాయనాలతో తయారు చేసినవే. వాటికి పూర్తి భిన్నంగా నీటి ఆధారిత అణువులతో రూపొందిన వినూత్న జింక్ అయాన్ బ్యాటరీని సెంటర్ ఫర్ నానో అండ్ సాఫ్ట్ మెటీరియల్స్ (సీఈఎన్ఎస్) పరిశోధకులు అభివృద్ధి చేశారు. దీంతో పునరుద్పాతక ఇంధన నిల్వ మరింత భద్రంగా, చవగ్గా, విశ్వసనీయంగా మారనుంది. ఈ విధానంలో తయారైన జింక్ అయాన్ బ్యాటరీని 500 సార్లు చార్జ్ చేసి వాడాక కూడా అచ్చం కొత్తదాని మాదిరిగా ఏకంగా 98 శాతం సామర్థ్యంతో పని చేస్తోందని పరిశోధకులు వెల్లడించారు! సౌర ఫలకాలు, విండ్ టర్బైన్ల నుంచి తయారైన విద్యుత్‌ను నిల్వచేసేందుకు దోహదపడే జింక్ భూమిపై చవగ్గా, సులభంగా, విస్తారంగా లభిస్తుంది. బ్యాటరీలో జింక్ ఒకవైపు పొరగా పనికొస్తుంది. మరోవైపు క్యాథోడ్‌గా ఏ మూలకాన్ని వాడాలనేది ఇన్నాళ్లూ సమస్యగానే మిగిలిపోయింది. ఈ సవాలుకు మాలిబ్డినం డైసరై?పడ్‌తో సీఈఎన్ఎస్ శాస్త్రవేత్తలు పరిష్కారం చూపారు. మాలిబ్డినం, సల్ఫర్‌లతో దాన్ని తయారుచేశారు. సల్ఫర్ నుంచి అత్యంత పల్చటి పొరలను అభివృద్ధి చేశారు. అవి శక్తిని నిల్వ చేసుకోవడమే గాక నిరంతరాయంగా సరఫరా కూడా చేయగలవని నిరూపించారు. నియంత్రిత వేడి వ్యవస్థ విధానం ద్వారా దీన్ని సుసాధ్యంచేశారు. దీంతో బ్యాటరీని చార్జ్ చేసినప్పుడు శక్తి సులభంగా లోపలికి వెళ్లడమే గాక అంతే సులభంగా డిశ్చార్జ్ అవుతోంది. భద్రమైన, అత్యంత సుస్థిరమైన ఆపరేటింగ్ పరిమితి అయిన 0.2--1.3 ఓల్ట్ స్థాయిని శాస్త్రవేత్తలు సాధించారు. తద్వారా బ్యాటరీ పాడవకుండా వందలసార్లు చార్జ్ చేసుకుని వాడుకోవచ్చు. చార్జింగ్ అనంతరం వాడే క్రమంలో కేవలం 0.3 శాతం శక్తి మాత్రమే వృథాగా పోతోంది. మిగతాదంతా బ్యాటరీలోనే నిల్వ ఉంటోంది. ఇలా 99.7 శాతం 'కౌలంబిక్ ఎఫిషియెన్సీ' సాధించడం విశేషం. ఈ కాయిన్--సెల్ నమూనా బ్యాటరీని ఎలోసీడీ టైమర్‌కు చార్జింగ్ పెట్టడం ద్వారా వాణిజ్య స్థాయిలో విజయవంతంగా పరీక్షించారు. ఈ పరిశోధన వివరాలు అమెరికా కెమికల్ సొసైటీ 'ఎనర్జీ అండ్ ఫ్యూయల్స్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

18 వేల విద్యార్థులకు 14 మందే పాస్.. గవర్నర్ సీరియస్!



అల్వార్: రాజస్థాన్‌లోని అల్వార్ జిల్లా విద్యావ్యవస్థపై ఆ రాష్ట్ర గవర్నర్ హరిభావు బాగ్డే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో సుమారు 18 వేల మంది విద్యార్థులు నీట్, జేఈఈ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు హాజరుకాగా, కేవలం 14 మంది మాత్రమే విజయం సాధించారని ఆయన తెలిపారు. ఈ గణాంకాలు విద్యాబోధన నాణ్యతపై పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ.. ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యా ప్రమాణాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులను కేవలం పదో తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులుగా తయారుచేయడం మాత్రమే విద్యావ్యవస్థ లక్ష్యం కాకూడదని స్పష్టం చేశారు. వారిలో మేధో సామర్థ్యం, విచక్షణ, తార్కిక ఆలోచనలను పెంపొందించాలని సూచించారు. విద్యార్థుల్లో ప్రశ్నలు అడగడం, కొత్త విషయాలను తెలుసుకోవాలనే సహజ ఆసక్తి ఉంటుందని గవర్నర్ అన్నారు. ఉపాధ్యాయులు ఆ జిజ్ఞాసను అణచివేయకుండా ప్రోత్సహించాలని సూచించారు. కేవలం బట్టీ పట్టి పరీక్షలు రాసే విధానానికి స్వస్తి పలకాలని పేర్కొన్నారు. నీట్, జేఈఈతో పాటు ఆర్‌పీఎస్‌సీ, యూపీఎస్‌సీ వంటి కఠినమైన పోటీ పరీక్షల్లోనూ విద్యార్థులు విజయం సాధించేలా తీర్చిదిద్దాలని చెప్పారు. విశ్వవిద్యాలయాల స్నాతకోత్సవాల్లో తనకు ఎదురైన అనుభవాలను కూడా గవర్నర్ ప్రస్తావించారు. డిగ్రీలు అందుకుంటున్న విద్యార్థుల్లో ఆర్‌పీఎస్‌సీ, యూపీఎస్‌సీ పరీక్షలు రాయడానికి ఎంతమంది సిద్ధంగా ఉన్నారని అడిగితే.. చాలా తక్కువ మంది మాత్రమే చేతులెత్తుతున్నారని తెలిపారు. డిగ్రీలు పొందడం వేరు.. నిజమైన విద్యా సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం వేరని ఈ పరిస్థితి తెలియజేస్తోందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ విద్యావ్యవస్థ వాస్తవ పరిస్థితులను తెలుసుకుంటున్నట్లు చెప్పారు. నాణ్యమైన విద్యాబోధనతో పాటు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయడంపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విద్యతో పాటు ఆరోగ్య, సామాజిక అంశాలపైనా గవర్నర్ అధికారులకు పలు సూచనలు చేశారు. అల్వార్‌ను వీలైనంత త్వరగా క్షయ వ్యాధి (టీబీ) రహిత జిల్లాగా మార్చేందుకు ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. నషాముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జిల్లాను మత్తు పదార్థాల రహితంగా తీర్చిదిద్దాలని సూచించారు.

ఆలయ ఆస్తులపై తంత్రులకు హక్కులు లేవు: కేరళ హైకోర్టు

కొచ్చి: ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించే అధికారం తంత్రులకు ఉన్నప్పటికీ, దేవుడి ఆస్తిపై వారు యాజమాన్య హక్కును కోరలేరని, వజివాహనాలతో సహా లోహ వస్తువులను తంత్రుల (ప్రధాన పూజారులు) వ్యక్తిగత ఆస్తిగా క్లెయిమ్ చేయరాదని కేరళ హైకోర్టు తీర్పు ఇచ్చింది. దైవానికి సమర్పించిన ఆస్తులు దైవానికే చెందుతాయని, ధార్మిక పూజలు నిర్వహించడం వల్ల అటువంటి ఆస్తులపై తంత్రులకు ఎలాంటి యాజమాన్య హక్కులు లభించవని కోర్టు పేర్కొంది. అఖిల తంత్రి ప్రచారక సభ దాఖలు చేసిన పిటిషన్ ను కొట్టివేస్తూ న్యాయమూర్తులు రాజా విజయరాఘవన్, కేవీ జయకుమార్లతో కూడిన బెంచ్ ఈ తీర్పు వెలువరించింది. పాత ధ్వజస్తంభాన్ని (కొడిమరం) మార్చినప్పుడు , దానిపై ప్రతిష్ఠించిన వజివాహనం వంటి లోహ వస్తువులను, బహుమతిగా గానీ లేదా సాంప్రదాయ ఆచార హక్కుల కింద గానీ తంత్రికి అప్పగించాలని పిటిషనర్లు వాదించారు. తంత్రసముచ్చయం అనే సాంప్రదాయ గ్రంథం ప్రకారం ఈ ఆచారం గుర్తింపు పొందిందని.. దీనిని నిరోధించే అధికారం దేవస్థానం బోర్డుకు లేదని కూడా వారు వాదించారు. అటువంటి లోహ వస్తువులను దేవస్వం బోర్డు ఆస్తిగా ఉంచుకోవాలని ఆదేశిస్తూ 2012లో దేవస్వం కమిషనర్ జారీ చేసిన సర్కులర్లు ఈ పిటిషన్ సవాలు చేసింది. తంత్రుల సంస్థ సమర్పించిన వినతిపత్రాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాతే ఈ సర్కులర్ జారీ చేయబడిందని బోర్డు కోర్టుకు తెలియజేసింది. ఆలయ పరిపాలనలో ఆచార, మతపరమైన విషయాలపై తంత్రులకు అధికారం ఉన్నప్పటికీ, దేవుడికి చెందిన ఆస్తులు, విలువైన వస్తువులను దేవస్థానం ఆస్తిగా పరిగణనలోకి తీసుకుని.. వాటిని పరిరక్షించి, నిర్వహించాలని కోర్టు స్పష్టం చేసింది.

ఏపీలో ఎన్నికల ప్రక్రియ అపహాస్యమైంది: కాకాణి



నెల్లూరు జిల్లా: పరిషత్ ఎన్నికల్లో మహిళలని కూడా చూడకుండా టీడీపీ గూండాలు దాడులకు పాల్పడ్డారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గూడూరు వైసీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడారు. చంద్రబాబు అడ్మినిస్ట్రేటర్ కాదని, మానిప్యులేటర్ అని చెప్పారు. "అధికార పార్టీ ఎమ్మెల్యేల కనుసన్నల్లో ఎన్నికల అధికారుల నియామకం జరిగింది. ఏపీలో ఎన్నికల ప్రక్రియ అపహాస్యం అయింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఫలితాలను తారుమారు చేశారు. గూడూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌పై దాడి చేసేందుకు ప్రయత్నం చేశారు. పోలీసులే అభ్యర్థుల ఇళ్లలో మద్యాన్ని ఉంచి కేసులు నమోదు చేశారు. ప్రజల తీర్పును కాలరాస్తూ టీడీపీ నేతలు అక్రమాలకు పాల్పడుతున్నారు. చంద్రబాబు జీవితం అంతా డైవర్షన్ పాలిటిక్స్ తోనే సరిపోయింది. పోలీసు వ్యవస్థ చంద్రబాబు రక్షణ సైన్యంలా పనిచేస్తుంది. కౌంటింగ్ సెంటర్ల వద్ద ఏజంట్లపై దాడులు చేస్తుంటే పోలీసులు చోద్యం చూస్తున్నారు" అని కాకాణి గోవర్ధన్ రెడ్డి ధ్వజమెత్తారు.

తీవ్ర తుపానుగా బలపడనున్న వాయుగుండం



విశాఖపట్నం: ఏపీ కోస్తా తీరానికి తీవ్ర తుపాను ముప్పు పొంచి ఉంది. రాగల 24 గంటల్లో తుపానుగా వాయుగుండం బలపడనుంది. మంగళవారం నాటికి తీవ్ర తుపానుగా వ్యవస్థ బలపడనుందని వాతావరణ శాఖ వెల్లడించింది. చెన్నైకి తూర్పు ఆగ్నేయంగా 860 కి.మీ, విశాఖకు దక్షిణ ఆగ్నేయంగా 1040 కిమీ దూరంలో వాయుగుండం కొనసాగుతోంది. అండమాన్ దీవులకు 700 కి.మీ, గోపాల్‌పూర్ (ఒడిశా)కు1160 కి.మీ. దూరంలో కేంద్రీకృతమైంది. ఉత్తర వాయువ్య దిశగా కదులుతూ వాయుగుండం బలపడనుంది. తీవ్ర తుపాను ఉత్తర కోస్తాలో తీరం దాటే అవకాశం ఉందని.. ఆదివారం సాయంత్రం లోపు సముద్రంలో వేట చేస్తున్న మత్స్యకారులు తీరానికి రావాలని ఐఎండీ హెచ్చరించింది. ఉత్తరాంధ్రలో గురు, శుక్రవారాల్లో ఈదురుగాలులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ, ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్ జైన్ తెలిపారు.

భవిష్యత్తును నిర్ణయించేది మన నిర్ణయాలే!

సింగపూర్‌లోని 'ద నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్' (ఎన్‌యూఎస్)2026 బ్యాచ్ పట్టభద్రులను ఉద్దేశించి విశ్వవిద్యాలయ అధ్యక్షుడు ప్రొఫెసర్ టాన్ ఎంగ్ చ్యే చేసిన స్నాతకోత్సవ ప్రసంగ సంక్షిప్త పాఠం

విశ్వగురు

గ్రాడ్యుయేట్లకు, వారి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, ఇక్కడికి వచ్చిన పెద్దలందరికీ శుభోదయం! డిగ్రీలు అందుకుంటున్న విద్యార్థులందరికీ అభినందనలు. ఒక అధ్యాయం ముగుస్తోంది. మరో కొత్త అధ్యాయం ప్రారంభమవుతోంది. మీరు కొత్త అవకాశాలతో పాటు కొంత అనిశ్చితి ఉన్న ప్రపంచంలోకి అడుగు పెడుతున్నారు. ఈసంవత్సరం స్నాతకోత్సవ ప్రసంగాలు ప్రస్తుత ప్రపంచం పట్ల ఉన్న ఆందోళనలు, సందేహాలు, భయాలతో పాటు ఎన్నో ఆశలు, అవకాశాలను కూడా ప్రతిబింబించాయి. జీవితంలోని ఇలాంటి కీలక మార్పుల సమయంలో మనం ఒక్కసారి ఆగి ఆలోచించాలి. ఇప్పటివరకు సంపాదించిన జ్ఞానం నుంచి మనం శక్తిని పొందాలి.

మనిషి చేసే గొప్ప పనులు అవే!

జ్ఞానాన్ని అన్వేషించడం, జ్ఞానాన్ని సంపాదించడం, దాన్ని ఉపయోగించడం అనేవి మానవుడు చేసే అత్యంత గొప్ప పనులు. ఈ విషయంలో నాకు ఎలాంటి సందేహం లేదు. అయితే ఆ జ్ఞానాన్ని మానవాళి సంక్షేమానికి ఉపయోగించడం మనందరి బాధ్యత. ఇది ఒక్క కృత్రిమ మేధస్సు (ఏఐ)కే కాదు, ప్రతి కొత్త సాంకేతిక పరిజ్ఞానానికీ వర్తిస్తుంది. కొత్త టెక్నాలజీ వచ్చినప్పుడు కొన్ని ఇబ్బందులు, మార్పులు, వ్యయాలు, అంతరాయాలు తప్పవు. అదే సమయంలో, ఆ కొత్త టెక్నాలజీతో గొప్ప మేలు చేసే అవకాశాలు ఉన్నట్లే, తీవ్ర హాని చేసేందుకు ఆస్కారం ఉంటుంది. మనం మనుషులం. జిజ్ఞాసతో, ఆసక్తితో అన్వేషిస్తాం, ఆవిష్కరణలు చేస్తాం. కొత్త సృష్టిని నిర్మిస్తాం. అదే సమయంలో మనం మనుషులం కాబట్టి తప్పులు కూడా చేస్తాం. ప్రతి తరంలోనూ కొన్ని పొరపాట్లు జరుగుతాయి. కానీ మనం జాగ్రత్తగా, నిజాయితీగా వ్యవహరిస్తే... మనం చేసిన తప్పులను తర్వాతి తరం సరిదిద్దగలదు. పర్యావరణ పరిరక్షణ విషయంలో మనం దీనిని చూశాం. ప్రస్తుతం సోషల్ మీడియా వినియోగంలో కూడా ఇలాంటి పరిణామాలను చూస్తున్నాం. త్వరలోనే ఏఐ విషయంలోనూ ఇలాంటి అనుభవాలు ఎదురుకావచ్చు. మనం సంపాదించే జ్ఞానం అంతా మంచికి ఉపయోగపడాలి, చెడుకు కాదు అనేదే మన ఆశ. ఆ ఆశ మీ మీదే ఉంది. ఈ రోజు పట్టాలు



అందు కుంటున్న ప్రతి ఒక్కరిపైనా నాకు నమ్మకం ఉంది. ఎందుకంటే... రేపటి సమాజానికి నాయకులుగా ఎదగ బోయేది మీరే. ఈ చదువు మీకు విమర్శనాత్మకంగా ఆలోచించే శక్తిని ఇచ్చింది. వివిధ రంగాలకు చెందిన వ్యక్తులతో కలిసి పనిచేసే సామర్థ్యాన్ని పెంచింది. అంతేకాకుండా గొప్ప లక్ష్యం కోసం పనిచేయడం నేర్పించింది. అది ఒక బృందం కోసం కావచ్చు, ఒక సమాజం కోసం కావచ్చు లేదా మొత్తం దేశం కోసం కావచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో నేటి ప్రపంచంలో గతంలో కంటే మానవ విలువలు, నైతికత మరింత ఆవశ్యకంగా మారాయి. ఈ విషయాన్ని గుర్తించి, పదేళ్ల క్రితమే వివిధ విద్యా రంగాలను అనుసంధానం చేస్తూ మా విద్యా ప్రణాళికను అభివృద్ధి చేశాం. ఐదు సంవత్సరాల క్రితం, విద్యార్థుల జీవిత అనుభవాలను కూడా మా విద్యా ప్రణాళికలో భాగం చేశాం. తరగతి గదిలో నేర్చుకునే విద్య, తరగతి గది బయట పొందే అనుభవాలురెండింటినీ కలిపేదే సంపూర్ణ విద్యగా భావించాం. ఈ మార్పుల ఫలితాలను 2026 బ్యాచ్ విద్యార్థుల విద్యలో మనం స్పష్టంగా చూస్తున్నాం.

విద్యార్థుల స్ఫూర్తిదాయక విజయగాథలు

' హఫీజ్ మారుఫ్ అక్బర్ ఇండోనేషియాలోని ఆచే ప్రాంతంలో పెరిగాడు. 2004లో సంభవించిన భయంకర మైన సునామీ తర్వాత అక్కడి పరిస్థితులను అతను ప్రత్యక్షంగా చూశాడు. విపత్తుల సమయంలో ప్రజలు ఎలా స్పందిస్తారు? ప్రభుత్వ విధానాలు ప్రజల జీవితాలను ఎలా ప్రభావిత చేస్తాయి? అనే విషయాలను మరింత లోతుగా తెలుసుకోవాలనే ఆసక్తి అతనిలో కలిగింది. ఈ లక్ష్యంతోనే పబ్లిక్ పాలసీలో చేరాడు. అతను అంతర్జాతీయ వ్యవహారాలపై తనపరిజ్ఞానాన్ని పెంచుకున్నాడు. అదే సమయంలో సమాజానికి సేవ చేయడం కూడా కొనసాగించాడు. 2025లో ఆచే ప్రాంతంలో వచ్చిన వరదల సమయంలో స్వచ్ఛంద సేవ చేశాడు. అంతర్జాతీయ స్థాయిలో జరిగిన సహాయక కార్యక్రమాల్లోనూ పాల్గొన్నాడు. ప్రజలు తమ జీవితాల్లో అత్యంత కష్టమైన పరిస్థితులను ఎదుర్కొన్న సమయంలో అతనుచేసిన సేవలు ఎంతోమందికి ఉపయోగపడ్డాయి. అతని నాయకత్వ లక్షణాలను గుర్తించి 2026లో డీన్ లీడర్‌షిప్ అవార్డు ప్రదానం చేశారు. ' మరో విద్యార్థి హువాంగ్ చావో హంగ్ గణితం,సంగీతం అనే రెండు విభిన్న రంగాలను అనుసంధానం చేశాడు. అతను డేటా సైన్స్ అండ్ అనలిటిక్స్ మేజర్‌గా కోర్సు కొన సాగిస్తూనే... సంగీతాన్ని కూడా అభ్యసించాడు. ఈ సంవత్సరం పెర్ఫార్మింగ్ ఆర్ట్స్‌లో సెకండ్ మేజర్ పూర్తి చేసిన తొలి గ్రాడ్యు యేట్‌గా అతను చరిత్ర సృష్టిస్తున్నాడు. చైనీస్ ఆర్కెస్ట్రాలో విద్యార్థి నాయకుడిగా ఉంటూ సంగీతం, కథలు రాయడం, విజువల్ ఆర్ట్స్ కలిపి అద్భుతమైన ప్రదర్శనలకు నాయకత్వం వహించాడు. అంతే కాకుండా, అతను స్వయంగా సంగీతాన్ని రూపొందిస్తూ, సొంతంగా మల్టీమీడియా కళాఖండాలను సృష్టి స్తున్నారు. హఫీజ్, చావో హంగ్ ఎందరో అద్భుతమైన విద్యా ర్థుల్లో ఇద్దరు మాత్రమే. 2026 బ్యాచ్‌లోని ప్రతి ఒక్కరికీమీకంటూ ఒక ప్రత్యేకమైన కథ ఉంది.

సమాజానికి ఉపయోగపడేదే అసలైన విద్య

ఈ రోజు మీరు విశ్వవిద్యాలయం నుంచి బయటకు అడుగుపెడుతున్నప్పుడు ఒక ముఖ్యమైన విషయాన్నిగుర్తుంచుకోవాలి. భవిష్యత్తును నిర్ణయించేది సాంకేతికఅభివృద్ధి లేదా ఆర్థిక పరిస్థితులు మాత్రమే కాదు. మీరు తీసుకునే నిర్ణయాలే మీ భవిష్యత్తును నిర్ణయిస్తాయి. అదే మీరు సంపాదించిన జ్ఞానానికి అసలైన పరీక్ష! అలాగే ఇకపై మీకు పరీక్షలు ఉండవు. ప్రతి సమస్యకు పూర్తిగా సరైన పరిష్కారం లేదా పూర్తిగా తప్పు పరిష్కారంకాని ఉంటుందని కూడా చెప్పలేం. కానీ మీరు తీసుకునే ప్రతి నిర్ణయం సరైనదా కాదా అనే విషయాన్ని ఇతరులు ప్రశ్నించ గలిగేలా ఉండాలి. అదేవిధంగా మీరు సమాజంపై చూపించే ప్రభావం ఆధారంగానే మీ విలువను అంచనా వేస్తారని గుర్తుంచుకోండి. మీ వృత్తి రంగాల్లో, మీ సమాజంలో, అలాగే ప్రపంచ వ్యాప్తంగా మీరు ఎన్నో మంచి మార్పులు తీసుకురావాలని ఆశిస్తున్నా. మీ భవిష్యత్తు విజయవంతంగా, సంతృప్తికరంగా, సంతోషంగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ' మీరు తీసుకునే నిర్ణయాలే మీ భవిష్యత్తును నిర్ణయిస్తాయి. అదే మీరు సంపాదించిన జ్ఞానానికి అసలైన పరీక్ష! ' తరగతి గదిలో నేర్చుకునే విద్య, తరగతి గదిబయట పొందే అనుభవాలు రెండింటినీ కలిపేదేసంపూర్ణ విద్య.

సంక్షేమం సరే.. సామాజిక భద్రత ఏదీ?

సమాజంలో ప్రతి మనిషికి సమాన హక్కులు, ఆత్మగౌరవంతో జీవించే స్వేచ్ఛ కల్పించాలన్నది భారత రాజ్యాంగ లక్ష్యం. అయినప్పటికీ దళితులు, గిరిజనులపై దాడులు, కులవివక్ష, సామాజిక అవమానాలు కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఆలయ ప్రవేశం నుంచి కులాంతర వివాహాల వరకు, పండుగల నుంచి గ్రామీణ వివాదాల వరకు వివక్ష అనేక రూపాల్లో బయటపడుతోంది. తెలం గాణలో ఇటీవల వెలుగుచూసిన ఘటనలు సామాజిక న్యాయంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.



పెరిగిపోతున్న అట్రాసిటీ కేసులు..

తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఇటీవల వెల్లడించిన వివరాల ప్రకారం, రాష్ట్రంలో గత మూడేళ్లలో 9,102 అట్రాసిటీ కేసులు నమోద య్యాయి. వీటిలో 213 హత్య కేసులు కాగా, మహిళలు, బాలికలపై లైంగిక దాడులకు సంబంధించి 1,305 కేసులు నమోదయ్యాయి. ఇప్పటివరకు 32 కేసుల్లోనే శిక్షలు పడినట్లు నివేదికలు వెల్లడించాయి. ఈ గణాంకాలు కేసుల దర్యాప్తు, విచారణ, న్యాయప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉంది.

వేడుకలలో కూడా కుల వివక్ష..

జోగులాంబ గద్వాల జిల్లాలో కులాంతర వివాహం చేసుకున్న దళిత యువకుడి ఇంటిని యువతి బంధువులు ధ్వంసం చేసిన ఘటన కులవివక్ష తీవ్రతను చాటింది. మెదక్ జిల్లాలో బతుకమ్మ వేడుకల సందర్భంగా దళితులపై దాడులు జరిగాయన్న ఆరోపణలు కూడా ఆందోళన కలిగించాయి. పండుగలు ప్రజలను కలపాలి తప్ప విద దీయకూడదు. ఆలయ ప్రవేశాలు, సామూహిక కార్యక్రమాల్లో కులం పేరుతో వివక్షకు పాల్పడితే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి.

దాడుల నియంత్రణకు పటిష్ట చర్యలు..

సంక్షేమ పథకాల అమలుతోపాటు దళితులు, గిరిజనులపై దాడులను అరికట్టడం, వారి ఆత్మగౌరవాన్ని కాపాడటం కూడా ప్రభుత్వ బాధ్యతే. ఆర్థిక సహాయం అందించడం ఎంత ముఖ్యమో, వారు భయం లేకుండా జీవించే వాతావరణాన్ని కల్పించడం కూడా అంతే ముఖ్యం. గత ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించి, అర్హులకు వాటి ప్రయోజనాలు అందేలా చూడటంతో పాటు, ప్రస్తుత ప్రభుత్వం దాడుల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి.

రాజకీయాలకు అతీతంగా హక్కుల పరిరక్షణ..

దళితులు, గిరిజనులపై అఘాయిత్యాలను నిరోధించేందుకు ప్రత్యేక చట్టం ఉన్నప్పటికీ దాడులు కొనసాగుతుండటం ఆందోళనకరం. ఫిర్యాదులపై తక్షణ స్పందన, నిష్పాక్షిక దర్యాప్తు, సకాలంలో చార్జిషీట్ల దాఖలు, ప్రత్యేక న్యాయస్థానాల్లో విచారణపై దృష్టి పెట్టాలి. పెండింగ్ కేసులను సమీక్షించి బాధితులకు చట్టప్రకారం పరిహారం, పున రావాసం అందించాలి. కేసుల నమోదు, పరిష్కారం, శిక్షల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి. కులవివక్ష నిర్మూలన ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. సమాజం కూడా వివక్షను తిరస్కరించాలి. విద్యాసంస్థల్లో రాజ్యాంగ విలువలు, మానవ హక్కులపై అవగాహన కల్పించాలి. రాజకీయ పార్టీలు సమస్యలను విమర్శలకే పరిమితం చేయకుండా పరిష్కారాలపై దృష్టి పెట్టాలి. దళిత, గిరిజనుల హక్కుల పరిరక్షణను రాజకీయాలకు అతీతంగా చూడాలి.

దళిత, గిరిజనులపై దాడులు ఆగేదెప్పుడు?

సంక్షేమ పథకాలు ఆర్థికంగా బలాన్ని ఇస్తాయి. కానీ సామాజిక భద్రత, సమానత్వం, ఆత్మగౌరవం లేకపోతే అభివృద్ధి సంపూర్ణం కాదు. వందేళ్లకు దగ్గర కావస్తున్న స్వాతంత్ర్య దేశంలో దళిత, గిరిజనులపై దాడులు ఆగేదెప్పుడు, బాధితులకు న్యాయం దక్కేదెప్పుడు ఈ ప్రశ్నలకు ప్రభుత్వ చర్యలే సమాధానం చెప్పాలి. కులవివక్షను నిర్మూలించి, చట్టాలను సమర్థంగా అమలు చేసి, బాధితులకు భరోసా కల్పించినప్పుడే రాజ్యాంగం ఆశించిన సామాజిక న్యాయం ఆచరణలోకి వస్తుంది. అలా కాకుండా రాజకీయ అవకాశవాదం కోసం దళిత, గిరిజనుల మీద అతి ప్రేమను చూపినట్లు మాట్లాడడం హేయమైన పని. ఇవి దళితుల ఆత్మగౌరవం పెంచడం ఏమో గానీ.. దళితుల అణచివేతకు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. ఇప్పటికైనా దళితుల పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. దళితులకు రాజకీయ రంగంలో ప్రాధాన్యంతోనే.. సామాజిక భద్రతా, సమానత్వం పెరిగే అవకాశం ఉంటుంది. ఆ దిశగా చొరవ చూపని రాజకీయ పార్టీలకు భవిష్యత్తులో దళిత, గిరిజనులు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

లాభాల్లో ఉన్నా.. అమ్మకాలేనా?



ప్రభుత్వ రంగ సంస్థలు కేవలం లాభనష్టాల లెక్కలకు పరిమితమైన వ్యాపార సంస్థలు కావు.. అవి దేశ ఆర్థిక స్వావలంబనకు, ప్రజల ఉపాధికి, సామాజిక భద్రతకు పునాదులు. దశాబ్దాల పాటు ప్రజాధనంతో నిర్మించిన సంస్థలు లాభాల బాటలో పయనిస్తున్నప్పటికీ వాటాల విక్రయానికి ప్రభుత్వం ఎందుకు మొగ్గుచూపుతోంది? తక్షణ ఆదాయం కోసం దీర్ఘకాలిక ప్రజా ప్రయోజనాలను పణంగా పెట్టడం సమంజసమేనా? ఐడీబీఐ బ్యాంకు విక్రయం నేపథ్యంలో ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణపై చర్చ అనివార్యమవుతోంది. భారతదేశం ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని ప్రభుత్వం చెబుతున్న సమయంలో, ప్రభుత్వ రంగ సంస్థల వాటాలను విక్రయించడం అనేక ప్రశ్నలకు తావిస్తోంది. నష్టాల్లో ఉన్న సంస్థలను పునరుద్ధరించడం సాధ్యం కానప్పుడు విక్రయించడంపై చర్చించవచ్చు. కానీ లాభాలు ఆర్జిస్తున్న సంస్థలను కూడా ప్రైవేటీకరించాల్సిన అవసరం ఏమిటన్నదే ప్రధాన ప్రశ్న.

లాభాల్లో బ్యాంకులు..

అయినా ప్రైవేటీకరణ ఎందుకు?

కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, ప్రభుత్వ రంగ బ్యాంకుల నికర లాభం 2022-23లో రూ.1.05 లక్షల కోట్లుగా ఉండగా, 2024-25లో రూ.1.78 లక్షల కోట్లకు చేరింది. 2025-26లోనూ సుమారు రూ.1.98 లక్షల కోట్ల లాభాలు నమోదైనట్లు నివేదికలు వెల్లడించాయి. ఈ గణాంకాలు ప్రభుత్వ రంగ బ్యాంకులు లాభాలను ఆర్జించగల సామర్థ్యం కలిగి ఉన్నా యని సూచిస్తున్నాయి. ప్రభుత్వ రంగ బ్యాంకుల లాభా లను గ్రామీణ రుణాల విస్తరణకు, వ్యవసాయానికి, చిన్న వ్యాపారాలకు, విద్యా రుణాలకు, ఉపాధి కల్పనకు వినియోగించవచ్చు. నిర్వహణ సామర్థ్యం పెంచడం, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం అవసరమే. అయితే, ఆ లక్ష్యాలను సాధించడానికి ప్రభుత్వ యాజమాన్యాన్ని తగ్గించడమే ఏకైక మార్గమా అన్నది పరిశీలించాలి.

ఐడీబీఐ బ్యాంకు విక్రయం.. కీలక వివరాలు

ఐడీబీఐ బ్యాంకులో కేంద్ర ప్రభుత్వం, ఎల్ఐసీ కలిపి తమ వాటాలో 60.72 శాతాన్ని సుమారు రూ.52,878 కోట్లకు విక్రయించే ప్రక్రియను చేపట్టాయి. ఫెయిర్‌ఫాక్స్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్‌కు చెందిన సంస్థను వ్యూహాత్మక కొనుగోలుదారుగా కేంద్ర మంత్రివర్గ ఆర్థిక వ్యవహారాల కమిటీ 2026 అక్టోబర్ 14న ఆమోదించినట్లు ప్రక టించారు. ఈ వాటాలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన 30.48 శాతం, ఎల్ఐసీకి చెందిన 30.24 శాతం ఉన్నాయి. ఒక్కో షేరుకు రూ.81 చొప్పున బిడ్‌ను ఆమోదించారు. లావా దేవీ పూర్తయితే కేంద్ర ప్రభుత్వానికి 15 శాతం, ఎల్ఐసీకి 19 శాతం వాటా మిగులుతుంది. అయితే, సంబంధిత నియంత్రణ సంస్థల అనుమతులు, ఇతర ప్రక్రియలు పూర్తయ్యాకే విక్రయం అమల్లోకి వస్తుంది. ఈ విక్రయం ద్వారా ప్రభుత్వానికి ఒకేసారి భారీ మొత్తం లభించవచ్చు. కానీ భవిష్యత్తులో వచ్చే డివిడెండ్ ఆదాయం, బ్యాంకుపై ప్రభుత్వ నియంత్రణ తగ్గే అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

ఉపాధి.. సామాజిక భద్రతకు సవాలు

స్వాతంత్ర్యం తర్వాత ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలు దేశాభివృద్ధితోపాటు లక్షలాది మందికి ఉపాధి కల్పించాయి. ప్రభుత్వ ఉద్యోగం అంటే జీతం మాత్రమే కాదు.. ఉద్యోగ భద్రత, సేవా నిబంధనలు, పదవీ విరమణ ప్రయోజనాలు కూడా. గణాంకాల ప్రకారం, ప్రభుత్వ రంగ బ్యాం కుల ఉద్యోగుల సంఖ్య, ప్రభుత్వ గణాంకాలు పరిశీలిస్తే, 2014-15లో 8,44,454గా ఉండగా, 2024-25లో 7,58,172కు తగ్గింది. అదే సమ యంలో శాఖల సంఖ్య 85,895 నుంచి 86,535కు పెరిగినట్లు సూచిస్తోంది. శాఖలు పెరుగుతున్న సమయంలో ఉద్యోగుల సంఖ్య తగ్గడంపై చర్చ అవసరం. డిజిటల్ బ్యాంకింగ్, ఆటోమేషన్ వల్ల కొన్ని పనులకు సిబ్బంది అవసరం తగ్గవచ్చు. శాశ్వత నియామకాలను తగ్గించి ఔట్‌సోర్సింగ్ పెంచితే ఉద్యోగుల వేతనాలు, భద్రత, సంక్షేమ ప్రయోజనాలు ప్రభావితమయ్యే ప్రమా దం ఉంది.

ఆదాయమే కాదు.. ప్రజా ప్రయోజనమూ ముఖ్యం

ప్రైవేటీకరణ వల్ల పెట్టుబడులు, సాంకేతికత, నిర్వహణ సామర్థ్యం పెరుగుతాయని అనుకూలవాదులు చెబుతున్నారు. మరోవైపు, వాటాల విక్రయం ద్వారా వచ్చే ఆదాయం ఒకసారి మాత్రమే లభిస్తుంది. పన్నులు, డివిడెండ్లు మాత్రం నిరంతర ఆదాయ వనరులుగా ఉండగలవు. అందువల్ల విక్రయాల ద్వారా వచ్చిన మొత్తాన్ని ఎక్కడ, ఎలా వినియోగిస్తున్నారో ప్రభుత్వం పారదర్శకంగా వెల్లడించాలి. ప్రైవేటీకరణను పూర్తిగా వ్యతిరేకించడం ఎంతవరకు సరైనది కాదో, లాభాల్లో ఉన్న సంస్థలను విచక్షణారహితంగా విక్రయించడం కూడా అంతే ప్రమాదకరం. సంస్థల ఆర్థిక స్థితి, ప్రజా ప్రయోజనం, ఉద్యోగుల భద్రత, దీర్ఘకాలిక ఆదాయాన్ని బేరీజు వేసి నిర్ణయాలు తీసుకోవాలి. సంక్షేమ రాజ్యం అంటే పథకాలు ప్

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

జాన్వీ - రష్మిక కాంబోలో ట్విస్ట్..
'రాకా'లో సీక్రెట్ ఏంటి?



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సెన్సేషనల్ డైరెక్టర్ అట్లీ కాంబోలో రాబోతోన్న పవర్ ఫుల్ పాన్ వరల్డ్ సైన్స్ ఫిక్షన్ అడ్వెంచర్ 'రాకా'. ఈ భారీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన ప్రతీ చిన్న వార్త నెట్టింట క్షణాల్లో వైరల్ అవుతోంది. ఈ క్రమంలోనే బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్, నేషనల్ క్రష్ రష్మిక మందన్నల పాత్రలకు సంబంధించిన ఆసక్తికర వివరాలు లీకై సోషల్ మీడియాలో విపరీతమైన క్యూరియాసిటీని పెంచేస్తున్నాయి. ఆ లేటెస్ట్ విశేషాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

గిరిజన రాణిగా జాన్వీ కపూర్: ఇండస్ట్రీలో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, ఈ చిత్రంలో జాన్వీ కపూర్ ఒక పవర్‌ఫుల్ గిరిజన అమ్మాయి పాత్రలో కనిపించబోతుందట. ఇది కేవలం అతిథి పాత్ర కాకుండా, కథను మలుపు తిప్పే అత్యంత కీలకమైన రోల్ అని టాక్. ఇక ఇప్పటివరకు గ్లామర్ పాత్రల్లోనే మెరిసిన జాన్వీ, ఈ సినిమాలో చాలా విభిన్న పాత్ర తో అలరించనుందని సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. రక్షకురాలిగా రష్మిక మందన్న: మరోవైపు రష్మిక మందన్న కూడా ఈ సినిమాలో ఓ ప్రత్యేకమైన రోల్ చేయబోతోందని సమాచారం. కథానాయకుడికి ఒక గైడ్‌గా, రక్షకురాలిగా వ్యవహరించే పాత్రలో రష్మిక కనిపించనుందట. సెంట్రల్ స్టోరీలైన్‌తో ఈమె పాత్రకు బలమైన కనెక్షన్ ఉండబోతోందని లీక్డ్ వార్తలు చెబుతున్నాయి. ఇక ఇప్పటివరకు చూడని డిఫరెంట్ లుక్స్‌లో ఈ ఇద్దరు భామలు అదరగొట్టబోతున్నారని టాక్. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముంబైలో వేసిన భారీ సెట్స్‌లో వేగంగా జరుగుతోంది. ప్రస్తుతం అక్కడ అల్లు అర్జున్, దీపికా పదుకొణె కాంబినేషన్ సీన్లను చిత్రీకరిస్తున్నారు. ఇక ఈ భారీ సైన్స్ ఫిక్షన్ ప్రాజెక్ట్‌కు యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంగ్ సంగీతం అందిస్తున్నారు. బిగ్గెస్ట్ కాస్టింగ్‌తో రూపొందుతున్న ఈ సినిమా ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలోనే మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌గా మారింది. 'రాకా' అంటే నిండు పౌర్ణమి అనే అర్థం ఉంది. చీకటి నుంచి వెలుగును నింపే యోధుడిగా అల్లు అర్జున్ కనిపించబోతున్నారని, సైన్స్ ఫిక్షన్ కథకి అట్లీ మైథలాజికల్ టచ్ ఇస్తున్నారని నెట్టింట రకరకాల థియరీలు వైరల్ అవుతున్నాయి. ఇక రోజుకో కొత్త వార్త బయటకు వస్తుండటంతో ఈ సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతుందోనని అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. జాన్వీ కపూర్, రష్మిక మందన్నల రోల్స్‌పై వస్తున్న కథనాలపై చిత్రబృందం ఇంకా అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. అయితే అట్లీ విజన్, బన్నీ ఊరమాస్ క్రేజ్ తోడు కావడంతో 'రాకా' సినిమా గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.




వెంకటేష్- అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్న సినిమా ఫస్ట్ లుక్ విడుదల
లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డిగా పవర్‌ఫుల్ ఆర్మీ ఆఫీసర్ పాత్రలో వెంకటేష్
40 ఏళ్ల సినీ ప్రస్థానం సందర్భంగా ఫ్యాన్స్‌కు స్వాతంత్ర్య దినోత్సవ కానుక
ఈ చిత్రంలో మరో హీరోగా కల్యాణ్ రామ్..
హీరోయిన్లుగా కీర్తి సురేశ్, కృతి శెట్టి
2027 సంక్రాంతికి సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు

'లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డి'గా
విక్టరీ వెంకటేశ్..



పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్‌తో అంచనాలు డబుల్!

విక్టరీ వెంకటేశ్, బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రాబోతున్న ఐదవ సినిమాపై నెలకొన్న అంచనాలను మరింత పెంచుతూ, చిత్రబృందం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అభిమానులకు కానుకగా రిలీజ్ చేసిన ఈ పోస్టర్‌లో వెంకటేశ్ పవర్ ఫుల్ ఆర్మీ ఆఫీసర్ లుక్‌లో కనిపించి ఆకట్టుకున్నారు. ఈ చిత్రాన్ని 2027 సంక్రాంతికి విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సినిమాలో వెంకటేశ్ 'లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డి' అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తున్నారు. కౌంటర్ టెర్రరిజం, బందీలను విడిపించడంలో నిపుణుడైన సైనికాధికారిగా ఆయన పాత్ర ఉండబోతోందని ఫస్ట్ లుక్ స్పష్టం చేస్తోంది. 1986లో 'కలియుగ పాండవులు' చిత్రంతో అరంగేట్రం చేసిన వెంకటేశ్, సినీ పరిశ్రమలో 40 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రత్యేక సందర్భంలో ఈ పోస్టర్‌ను విడుదల చేయడం విశేషం. ఇప్పటికే ఖీ2, ఖీ3, సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ గారు.. వంటి విజయవంతమైన చిత్రాలను అందించిన ఈ కాంబోలో ఇది ఐదో సినిమా కావడంతో ప్రేక్షకులు, ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో నందమూరి కల్యాణ్ రామ్ మరో హీరోగా నటిస్తుండటం అదనపు ఆకర్షణ. వీరి సరసన హీరోయిన్లుగా కీర్తి సురేశ్, కృతి శెట్టి నటిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి,



సురేష్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాకు జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోందని, అనుకున్న సమయానికే చిత్రాన్ని పూర్తి చేయాలని చిత్రబృందం భావిస్తోంది. హిట్ కాంబినేషన్, భారీ తారాగణం, పండుగ సీజన్ విడుదల వంటి అంశాలతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి.

అమీర్ నెక్స్ట్ ప్రాజెక్ట్.. ఏం చేస్తున్నట్లు?





పర్సనల్ లైఫ్‌లో బాలీవుడ్ స్టార్ అమీర్ ఖాన్ రీసెంట్‌గా ఒక పెద్ద స్టెప్ తీసుకున్నాడు. జులై 5న గౌరీ స్ప్రాట్‌ను ప్రైవేట్ వేడుకలో పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పెళ్లి హడావుడి పూర్తి కావడంతో, ఇప్పుడు ఫోకస్ మొత్తం ఆయన సినిమాల మీద పడింది. స్క్రీన్ మీద హీరోగా అమీర్ చేయబోయే నెక్స్ట్ ప్రాజెక్ట్ ఏంటి అనే క్యూరియాసిటీ ఇటు ఫ్యాన్స్ తో పాటు అటు ఇండస్ట్రీలో కూడా మొదలైంది. ప్రస్తుతం బాలీవుడ్ మీడియాలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు లల్కార్. ఈ ప్రాజెక్ట్ కోసం సీనియర్ డైరెక్టర్ అశుతోష్ గోవారికర్‌తో అమీర్ ఖాన్ చేతులు కలుపుతున్నాడని గట్టిగా టాక్ అయితే వస్తోంది. లెజెండరీ క్రికెటర్ లాలా అమర్‌నాథ్ జీవితం ఆధారంగా ఒక పీరియడ్ స్పోర్ట్స్ డ్రామాను ప్లాన్ చేస్తున్నారట. అయితే ఈ ప్రాజెక్ట్‌పై ఇంకా ఎలాంటి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాలేదు. డెవలప్‌మెంట్ లో ఉందనే బజ్ మాత్రమే నడుస్తోంది. ఈ కాంబినేషన్ అనగానే జనాలకు వెంటనే గుర్తొచ్చే బ్లాక్ బస్టర్ సినిమా 'లగాన్'. ఆ సినిమా వచ్చి అప్పుడే పాతికేళ్లు పూర్తయింది. ఇన్నేళ్ల లాంగ్ గ్యాప్ తర్వాత అమీర్, అశుతోష్ మళ్లీ కలవడం ఇందులో ఒక ఎట్రాక్షన్. పైగా ఈసారి కూడా వీళ్లు ఎంచుకున్నది క్రికెట్ ప్లస్ పీరియడ్ ఇండియా బ్యాక్‌డ్రాప్ ఉన్న కథే కావడం ఇక్కడ మెయిన్ కనెక్షన్. పీరియడ్ సెటప్, క్రికెట్ అనగానే దీన్ని మరో 'లగాన్' అనుకుంటే పొరపాటే. ఇది కంప్లీట్ గా మరో సెటప్. ఆ సినిమా బ్రిటీష్ కాలం నాటి పన్నుల నేపథ్యంలో దర్శకుడు అల్లిన ఒక ఫ్యూర్ కల్పిత కథ. కానీ 'లల్కార్' అలా కాదు. ఇది లాలా అమర్‌నాథ్ రియల్ లైఫ్ జర్నీని బేస్ చేసుకుని తీస్తున్న బయోగ్రఫికల్ స్పోర్ట్స్ డ్రామా అని రిపోర్ట్స్ చెబుతున్నాయి. డైరెక్టర్, హీరో కాంబో, ఆ సెటప్ మినహా ఈ రెండు సినిమాలకు పోలిక లేదు. ఈ మూవీతో పాటు అమీర్ ఫ్యూచర్ లైనప్ లో మరో రెండు భారీ ప్రాజెక్టులు కూడా లైన్ లో ఉన్నాయి. 'త్రీ ఇడియట్స్' సీక్వెల్ ప్రస్తుతం డెవలప్‌మెంట్ స్టేజ్‌లో ఉందని గతంలో కన్ఫర్మ్ చేశాడు. అలాగే తన లాంగ్ టైమ్ డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహాభారత్' వర్క్ గురించి కూడా గతంలోనే మాట్లాడాడు. అయితే ఇవి రెండు ఇప్పుడే వెంటనే సెట్స్ పైకి వెళ్లే సినిమాలు కాదు. భవిష్యత్తులో చేయబోయే ప్లాన్స్. పర్సనల్ లైఫ్ లో పెళ్లి చాప్టర్ పూర్తి కావడంతో, ఇక యాక్టింగ్ మీదే అమీర్ పూర్తిగా ఫోకస్ పెట్టనున్నాడు. త్రీ ఇడియట్స్ సీక్వెల్, మహాభారత్ ఫ్యూచర్ ప్లాన్స్ లో ఉన్నా, ఇమ్మీడియట్ లీడ్ ప్రాజెక్ట్‌గా అశుతోష్ గోవారికర్ సినిమానే బలంగా వినిపిస్తోంది. లాలా అమర్‌నాథ్ బయోపిక్ ను గనక అఫీషియల్ గా లాక్ చేస్తే పాతికేళ్ల తర్వాత అమీర్ ఖాన్ మళ్ళీ బ్యాట్ పట్టాల్సిందే.

స్టన్నింగ్ లుక్.. క్రేజీ ఫోజ్.. టాక్సిక్ బ్యూటీ గ్లామర్ కి ఫ్యాన్స్ ఫిదా!




గ్లామర్ కి సరికొత్త నిర్వచనం చూపిస్తూ.. ఎప్పటికప్పుడు ప్రేక్షకులను అలరిస్తున్న ప్రముఖ బాలీవుడ్ డ్యూటీ కియారా అద్వానీ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందంతో అభినయంతో అందరి దృష్టిని ఆకట్టుకుంటున్న ఈమె లేటెస్ట్ గ్లామర్ బ్యూటీగా మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అందులో భాగంగానే ఇటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటూ ఆడియన్స్ ను అలరించే ప్రయత్నం చేస్తోంది కియారా అద్వానీ. గ్లామర్ లుక్ లో కియారా అద్వానీ.. ఈ నేపథ్యంలోనే తాజాగా మరో లేటెస్ట్ అవుట్ ఫిట్ తో ఆడియన్స్ ముందుకు వచ్చింది. స్టన్నింగ్ లుక్ లో క్రేజీ ఫోజులతో కుర్రకారు గుండెల్లో గుణపాలు దించేసింది. తాజాగా ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకున్న ఈ అవుట్ ఫిట్ అభిమానులను ఆకట్టుకోవడమే కాకుండా ఫ్యాషన్ ప్రియులకు సరికొత్త అనుభూతిని కలిగించింది. కియారా ధరించిన డ్రెస్ విషయానికి వస్తే.. మాస్కోకి చెందిన సేనో మోర్ లేబోల్ నుండి చాలా ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఐవరీ కోఆర్డ్ ఎన్సెంబుల్ డ్రెస్ తో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. ఆకట్టుకుంటున్న లేటెస్ట్ అవుట్ ఫిట్.. పెప్లమ్ ప్రిల్స్ తో నడుమ భాగంలో డిజైన్ చేసిన ఈ టాప్ భుజాల నుండీ కార్సెట్ జారుతున్నట్టు డిజైన్ చేసిన ఈ టాప్ చాలా ట్రెండీగా నిలిచింది. ఇక దీనికి కాంబినేషన్లో బాటమ్ గా అదే ఐవరీ కలర్ తో మ్యాక్సీ స్కర్ట్ డిజైన్ చేశారు. పైగా ఒక సైడ్ కి డీప్ కట్ తో డిజైన్ చేసిన ఈ స్కర్ట్ సరికొత్త ఫ్యాషన్ ట్రెండ్ గా నిలిచింది. మొత్తానికైతే ఈ లేటెస్ట్ అవుట్ ఫిట్ తో ఈమె లుక్ మరింత అందంగా మారింది.





డిలే భారాన్ని సంక్రాంతి మోయగలదా



సాయి దుర్గా తేజ్ నటిస్తున్న 'సంబరాల ఏటిగట్టు' సినిమాను ఇంకా ఎంత కాలం సాగదీస్తారు అనే టాక్ అయితే ఉంది. మొదట్లో ఈ మూవీని 2025 సెప్టెంబర్ 25న రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. ఆ డేట్ వర్కౌట్ కాలేదు. ఆ తర్వాత ఈ ఏడాది జూన్ లో ఒక అప్డేట్ ఇస్తూ 2026 డిసెంబర్ లో థియేటర్లలోకి తీసుకొస్తామని చెప్పారు. కట్ చేస్తే ఇప్పుడు ఏకంగా 2027 జనవరి 12కి వాయిదా వేశారు. ఫైనల్ గా సినిమాను సంక్రాంతి బరిలో దించుతున్నారు. పండగ సీజన్ దొరకడం పెద్ద ప్లస్ పాయింట్ అయినా, ఇన్నాళ్ల డిలేని సంక్రాంతి అడ్వాంటేజ్ ఒక్కటే బ్యాలెన్స్ చేయగలదా అనే డౌట్ వస్తుంది. వచ్చే ఏడాది సంక్రాంతి రేసు ఇప్పటికే టైట్ అయిపోయింది. జనవరి 8న మహాకాళి థియేటర్లలోకి వస్తుంటే, శర్వానంద్ శ్రీను వైట్ల కాంబోలో తెరకెక్కిన జార్జ్ క్రిష్ జనవరి 14న రాబోతోంది. నాగార్జున కూడా సడన్ సర్ ప్రైజ్ ఇవ్వచ్చు. వీటికి తోడు వెంకటేష్ కళ్యాణ్ రామ్ లతో అనిల్ రావిపూడి చేస్తున్న మల్టీస్టారర్ సినిమా కూడా పండగనే టార్గెట్ చేసింది. రిలీజ్ టైమ్ కి వీటిలో ఎన్ని సినిమాలు రేసులో నిలబడతాయో ఇప్పుడే చెప్పలేం కానీ, బాక్సాఫీస్ దగ్గర మాత్రం గట్టి ఫైట్ తప్పదనే విషయం క్లియర్ గా తెలుస్తోంది. సంబరాల ఏటిగట్టు టీమ్ కు ఉన్న అసలు సమస్య రిలీజ్ డేట్ ఒక్కటే కాదు. ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్, క్యారెక్టర్ పోస్టర్లు ఎప్పుడో బయటకు వచ్చేశాయి. మధ్యలో ఇలా పదే పదే రిలీజ్ వాయిదా పడుతూ వస్తుంటే జనాల్లో ఆటోమేటిక్ గా ఆసక్తి తగ్గిపోతుంది. జనవరి వచ్చేసరికి ఇది ఎప్పటినుంచో నానుతున్న సినిమా అనే ఫీలింగ్ రాకుండా చూసుకోవాలి. ఇప్పుడే చూడాల్సిన ఫ్రెష్ మూవీ అనే వైబ్స్ క్రియేట్ చేయాలి. దానికి తగ్గట్టుగానే మేకర్స్ ప్రమోషనల్ కంటెంట్ ను చాలా కొత్తగా డిజైన్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. పండగ సీజన్ అనగానే బిజినెస్ పరంగా రేట్లు పెంచి అమ్ముకునే అస్కారం ఉంటుంది. అయితే ఇప్పటికే చాలా డిలే అయిన ప్రాజెక్ట్ కావడంతో, సంక్రాంతి పేరు చెప్పి థియేట్రికల్ టార్గెట్ ను అమాంతం పెంచేస్తే అసలుకే మోసం వస్తుంది. ఒకేసారి ఐదారు సినిమాలు థియేటర్లలో ఉన్నప్పుడు కచ్చితంగా స్క్రీన్స్ పంచుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. అలాంటప్పుడు సినిమా టాక్ కాస్త అటూ ఇటూగా ఉన్నా కలెక్షన్స్ రికవర్ చేసుకోవడానికి టైమ్ దొరకదు. కాబట్టి రేట్ల విషయంలో మేకర్స్ జాగ్రత్తగా అడుగులు వేయాలి. వరుస సెలవులు ఉండటం, ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు క్యూ కట్టడం వల్ల మంచి టాక్ వస్తే రెండో రోజు నుంచే కలెక్షన్స్ పికప్ అవుతాయి. ఈ సినిమా కోసం సాయి దుర్గా తేజ్ తన లుక్, ఫిజిక్ ను పూర్తిగా మార్చేశాడు. ఐశ్వర్య లక్ష్మి, జగపతి బాబు, శ్రీకాంత్, సాయికుమార్ లాంటి స్ట్రాంగ్ కాస్టింగ్ కూడా ఈ ప్రాజెక్ట్ లో ఉంది. కాబట్టి సినిమాలో కంటెంట్ పరంగా కావాల్సినంత స్టఫ్ ఉందనే చెప్పాలి.

గ్రేలో గ్లామర్ ఓవర్‌లోడ్..
సోనం బాజ్వా ఫిట్‌నెస్ లుక్ ట్రెండింగ్!

పంజాబీ బ్యూటీ, సినీ నటి సోనం బాజ్వా తన అద్భుతమైన అందం, పర్ఫెక్ట్ ఫిట్‌నెస్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తాజాగా తన వర్కవుట్ అండ్ గ్లామరస్ ఫోటోషూట్‌కు సంబంధించిన పిక్స్ పోస్ట్ చేస్తూ అభిమానులను అలరించింది. "ఈ షూట్‌లో నచ్చిన ఫోటోలు చాలా ఉన్నాయి.. కాస్త భరించండి" అంటూ సరదా క్యాప్షన్‌తో ఆమె షేర్ చేసిన ఈ పిక్స్ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఆమె ఫిట్‌నెస్ డెడికేషన్, సమ్మోహన పరిచే రూపం నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. స్పోర్టీ అండ్ గ్లామరస్ లుక్‌లో సోనం: ఈ సరికొత్త ఫోటోషూట్‌లో సోనం బాజ్వా మినిమలిస్ట్ గ్రే కలర్ స్పోర్ట్స్ బ్రా, మ్యాచింగ్ హై-వేస్టెడ్ స్కర్ట్‌తో పాటు చార్కోల్ హూడీ ధరించి కనిపించింది. ఇక మరొక ఫోటోలో లైట్ కలర్ అథ్లెటిక్ షార్ట్స్, రెడ్ బాక్సింగ్ గ్లోవ్స్‌తో 'బీస్ట్ మోడ్' వర్కవుట్ థీమ్‌లో మెరిసిపోయింది. గోడకు ఆనుకుని, సాఫ్ట్ లైటింగ్ వెలుగులో ఆమె ఇచ్చిన స్పోర్టీ పోజులు ఆమెలోని పర్ఫెక్ట్ ఫిట్‌నెస్‌ను, గ్లామర్‌ను ఎలివేట్ చేస్తున్నాయి. మోడల్‌గా మొదలై పంజాబీ క్వీన్‌గా గుర్తింపు: ఉత్తరాఖండ్‌లో జన్మించిన సోనం బాజ్వా, 2012 ఫెమినా మిస్ ఇండియా పోటీలలో పాల్గొని మోడల్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించింది. 2013లో 'బెస్ట్ ఆఫ్ లక్' సినిమాతో పంజాబీ చిత్రసీమలోకి అడుగుపెట్టింది. ఇక 'క్యారీ ఆన్ జట్టా 2', 'హోన్సా రఖ్' వంటి వరుస బ్లాక్‌బస్టర్ సినిమాలతో పంజాబీ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్‌గా నిలిచింది. పీటీసీ పంజాబీ ఫిల్మ్ అవార్డ్స్‌లో ఉత్తమ నటిగా అవార్డును కూడా గెలుచుకుంది.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకుర్తి రాంరెడ్డి

పీపుల్స్ ప్లాజాలో వింటర్ ఉత్సవ్ మేళా--2026 ప్రారంభం

ఒకే టికెట్‌తో మూడు ప్రత్యేక ఆకర్షణలు.. సందర్శకులకు వినోదాల విందు



హైదరాబాద్, నవంబర్ 15: (లోకల్ గైడ్ ప్రతినిధి) : నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వినోదాన్ని అందించడంతో పాటు కుటుంబ సమేతంగా సందడి చేసేలా పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్డులో వింటర్ ఉత్సవ్ మేళా--2026 ప్రారంభమైంది. నవంబర్ 14 నుంచి జనవరి వరకు నిర్వహించనున్న ఈ ఉత్సవ మేళాలో విభిన్న వినోద కార్యక్రమాలు, ప్రత్యేక ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకోనున్నాయి.ఈ నెల 15వ తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు మాజీ రాజ్యసభ సభ్యుడు అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి దానం నాగేందర్ ముఖ్య అతిథులుగా హాజరై మేళాను అధికారికంగా ప్రారంభించారు. నిర్వాహకుడు మీర్జా రఫీక్ కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ మేళాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 360 డిగ్రీల డోమ్‌లో లీనమయ్యే అనుభూతిని కలిగించే ప్రదర్శనలు సందర్శకులకు సరికొత్త అనుభవాన్ని అందించనున్నాయి. వీటితో పాటు సర్కస్ విన్యాసాలు, ప్రత్యక్ష ప్రదర్శనలు, ఈజిప్ట్ థీమ్‌తో రూపొందించిన ప్రత్యేక ఆకర్షణలు మేళాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.ముఖ్యంగా ఒకే టికెట్‌తో మూడు ప్రధాన ఆకర్షణలను వీక్షించే అవకాశం కల్పించడం విశేషం. ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు మేళా కొనసాగనుంది. జనవరి వరకు జరిగే ఈ వింటర్ ఉత్సవ్ మేళాకు నగర ప్రజలు, పిల్లలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వినోద కార్యక్రమాలను ఆస్వాదించాలని నిర్వాహకులు కోరారు.

బాలల దినోత్సవం సందర్భంగా
కరుణ్ గోపకుమార్‌కు మూడు ప్రపంచ రికార్డులు

వాహనాల నంబర్లను గుర్తుంచుకోవడంలో అసాధారణ ప్రతిభ..
మూడు అంతర్జాతీయ రికార్డుల్లో చోటు



కుత్బుల్లాపూర్ నవంబర్ 15(:లోకల్ గైడ్ ప్రతినిధి) : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కేరళకు చెందిన బాల మేధావి మాస్టర్ కరుణ్ గోపకుమార్ తన అసాధారణ జ్ఞాపకశక్తితో మూడు ప్రపంచ రికార్డులను సొంతం చేసుకున్నాడు. వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్లను గుర్తుంచుకొని చెప్పడంలో అద్భుత ప్రతిభ కనబరిచిన కరుణ్ ప్రతిభను గుర్తించిన మూడు ప్రముఖ ప్రపంచ రికార్డుల సంస్థలు అతని పేరును తమ రికార్డుల్లో నమోదు చేశాయి.భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గ్లోబల్ ఈవెంట్స్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన 'బాలోత్సవ్--2026' వేడుకల్లో ఈ ఘనతకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రపంచ రికార్డుల నేషనల్ కోఆర్డినేటర్ లయన్ కె.వి. రమణారావు కరుణ్ గోపకుమార్ సాధించిన మూడు రికార్డులను ధ్రువీకరించారు. ఈ సందర్భంగా యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ గ్లోబల్ రికార్డ్స్, టాలెంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను దైవజ్ఞ శర్మ, సినీనటి రాధిక, విజయ దుర్గా భవానీ సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారికి గ్లోబల్ ఈవెంట్స్ తరపున మెమెంటోలు, చిల్డ్రన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రశంసా పత్రాలు, పాల్గొన్న ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. రంగనాయకి, ఒడిపర్తి రాధిక, రెడ్డి బిల్లకంటి, సంధ్య రాథోడ్, శాలెం రాయ్ తదితర గురువులు తమ శిష్య బృందాలతో నిర్వహించిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.బాలలలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహించిన బాలోత్సవ్--2026 వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి.

జనజాతి గౌరవ్ దివస్‌ను ఘనంగా నిర్వహించాం

జడ్పీ సీఈఓ చందర్





కామారెడ్డి జిల్లా, (లోకల్ గైడ్) : భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న జనజాతి గౌరవ్ దివస్ సందర్భంగా కామారెడ్డి కలెక్టరేట్‌లో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని వీక్షించినట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (జడ్పీ సీఈఓ) చందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ చందర్‌తో పాటు గిరిజన శాఖ అధికారి సౌజన్య, హాస్టల్ సంక్షేమ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని గిరిజన సంక్షేమ వసతి గృహాలు, ఎంపిక చేసిన గ్రామాల్లో జనజాతి గౌరవ్ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. భగవాన్ బిర్సా ముండా చేసిన పోరాటం, త్యాగాలు, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జడ్పీ సీఈఓ చందర్ అన్నారు.

చలోజనగామ పోస్టర్ ఆవిష్కరణ

ఎల్ హెచ్ పి ఎస్.రాష్ట్ర కార్యదర్శి. కృష్ణా నాయక్ జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్....వెల్లడి"



జిల్లా ప్రతినిధి, నవంబర్15(లోకల్ గైడ్ న్యూస్) : సత్తుపల్లి నియోజవర్గం. ఎన్టీఆర్ నగర్.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. నందు నాయక్. ఆధ్వర్యంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి. గూగులోతు కృష్ణా నాయక్. ఖమ్మం జిల్లా అధ్యక్షులు. ధర్మసాత్ దశరథ్ నాయక్. ముఖ్యఅతిథిగా పాల్గొని. జనగామ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) ఆధ్వర్యంలో నవంబర్ 29, 2026న జనగామ జిల్లా కేంద్రంలోని విజయమినీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని కృష్ణ నాయక్ దశరథ్ నాయక్ పిలుపునిచ్చారు. బంజారా, లంబాడీ గిరిజనుల హక్కుల సాధన, తండాల అభివృద్ధి, గిరిజనుల భూములకు పట్టాలు, విద్యా, ఉద్యోగ, సాంస్కృతిక హక్కుల పరిరక్షణ ప్రధాన లక్ష్యాలుగా ఈ సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఎల్ హెచ్ పి ఎస్ ప్రధాన డిమాండ్లు:

1). రాష్ట్రంలోని తండాలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలి.

2). తండాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక తండా డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి.3). గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కు పట్టాలు జారీ చేయాలి.4). గిరిజన ఉద్యోగ నియామకాల్లో , ఏజెన్సీ ప్రాంతాల్లో 100% రూ లకు అమలు చేయాలి.5).గిరిజనులకు పెంచిన 10% రిజర్వేషన్ లకీ రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చే చర్యలు చేపట్టాలి.6). దేశవ్యాప్తంగా 15కోట్ల బంజారాల మాతృభాష అయిన గోర్బోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలి.7). గిరిజనుల ఉద్యోగులపై జరుగుతున్న ఉద్దేశపూర్వక దాడులు ఆపి, పదోన్నతుల్లో రిజర్వేషన్ అమలు చేయాలి.ఈకార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణా నాయక్, జిల్లా అధ్యక్షులు. ధర్మసాత్ దశరథ్ నాయక్ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నందు నాయక్ ,పెనుబల్లి మండల అధ్యక్షులు పండు నాయక్ ,సీనియర్ నాయకులు రోశయ్య నాయక్ ,బీసీ నాయకుల బీరప్ప ,ధరావత్ రవి నాయక్, ధరావత్ నాగేంద్ర నాయక్, అర్జున్ నాయక్ ,రమేష్ నాయక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..
రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తాం
ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలో కొత్త చేయూత పింఛను మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మంత్రి





ఖమ్మం, నవంబర్ - 15: లోకల్ గైడ్ : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి , జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ తో కలిసి, ఏదులాపురం మునిసిపాలిటి పరిధిలోని టీసీవి రెడ్డి ఫంక్షన్ హాల్లో కొత్త చేయూత పింఛను మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, లబ్ధిదారులు తమ మనసులోని ఆవేదన, బాధలను పంచుకుంటూ, నేడు అందుతున్న సంక్షేమ ఫలాల ద్వారా వారి సంతోషం ఎలా వెల్లివిరిసిందో ప్రత్యక్షంగా అందరూ చూశారని అన్నారు. ప్రజల మనసెరిగి, పేదవాడి కష్టం తెలిసి, వారికి ఉపయోగపడే పనులు చేయనప్పుడు ఏ ప్రభుత్వం గొప్పలు చెప్పుకున్నా, ఆర్భాటాలు పలికినా అది పేదవాడికి ఉపయోగం లేని పనే అవుతుందని, గత ప్రభుత్వం అలాంటిదేనని తెలిపారు. గత 10-13 సంవత్సరాలుగా వివిధ కారణాల వల్ల ఒంటరి మహిళలుగా, వికలాంగులుగా, దీర్ఘకాలిక జబ్బులతో, దురదృష్టవశాత్తు వృత్తులను నమ్ముకుని శారీరకంగా అవయవాలు కోల్పోయిన వారందరినీ ఆనాటి ప్రభుత్వం విస్మరించిందని, అందుకే ప్రస్తుత ప్రభుత్వం దీపావళి నాడు 4.5 లక్షల మందికి ఒకేసారి పెన్షన్లు అందిస్తామని చెప్పి మాట నిలబెట్టుకుందని అన్నారు. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యంతో పాటు, గత 3 నెలల్లో సుమారు రూ. 73 వేల కోట్ల రూపాయలను సున్నా వడ్డీకి డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం అందించిందని తెలిపారు. పేదవాడి ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం ఆనాడు పదేళ్ల పాలకులకు లేకపోగా, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి విడతలో 4.5 లక్షలు, రెండో విడతలో 2.5 లక్షలు, హైదరాబాద్ పట్టణంలో లక్ష చొప్పున మొత్తం 8 లక్షల ఇళ్లకు సుమారు రూ. 40 వేల కోట్ల రూపాయలు కేటాయించి పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తోందని మంత్రి అన్నారు. లంచాలకు తావులేకుండా ప్రతి సోమవారం నేరుగా ఇళ్లు కట్టుకున్న పేదవాడి ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నట్లు తెలిపారు. రైతు రాజు కావాలనే ఉద్దేశంతో రూ. 2 లక్షల రుణమాఫీ, ఎకరానికి రూ. 12 వేలు రైతు భరోసా, సన్న వడ్లు వేసిన రైతన్నకు క్వింటాలుకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే 72 వేల ఉద్యోగాలు ఇచ్చి, మళ్లీ 14 వేల ఉద్యోగాల నోటిఫికేషన్ ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని, దళిత, గిరిజన, బలహీన వర్గాలు, మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని అన్నారు. ?నర్సింగ్ కాలేజీలు, జెఎన్‌టీయూ యూనివర్సిటీలు, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, ఆఫీసులు, వంద పడకల ఆసుపత్రుల నిర్మాణాలు వందల కోట్ల రూపాయల తో వేగంగా జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ, ఏదులాపురం మున్సిపాలిటీలో ఇప్పటికే దాదాపు 4,700 మంది చేయూత పింఛన్ లబ్ధిదారులు ఉండగా, దానికి అదనంగా మరో 968 మంది దాదాపు 20 శాతం మంది అదనంగా క్రొత్త పింఛన్ యాడ్ అవ్వడం జరిగిందన్నారు. ప్రజావాణి, ప్రజాదర్బార్ లలో వచ్చిన ప్రతి అప్లికేషన్‌లోనూ పరిశీలించి, ఎటువంటి లిమిట్ పెట్టకుండా, అంటే ఈ మండలానికి 500, మున్సిపాలిటీకి 500 అని కాకుండా వచ్చిన ప్రతి ఒక్క అప్లికేషన్‌లో అర్హులైన వారు ఎంతమంది ఉంటే అంతమందికీ పింఛనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ?వృద్ధాప్య పింఛన్ గురించి కూడా ఒక కీలకమైన వెసులుబాటు తీసుకురావడం జరిగిందని, ఎవరైతే ఇప్పటికే వృద్ధాప్య పింఛన్ తీసుకుంటున్నారో, వాళ్ళ మరణానంతరం ఆటోమేటిక్‌గా ఆ పింఛను వాళ్ళ కుటుంబంలో ఉన్నవాళ్ళకి ట్రాన్స్‌ఫర్ అయిపోతుందని అనగా, ఉదాహరణకు భర్త చనిపోతే భార్యకి ట్రాన్స్‌ఫర్, భార్య చనిపోతే భర్తకి ట్రాన్స్‌ఫర్ అయిపోతుందని, వాళ్ళు మళ్లీ ఎక్కడ కూడా వెళ్లి అప్లికేషన్ పెట్టుకోవాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. ఒక నెలలోనే దాదాపు 30 నుండి 40 కోట్ల అభివృద్ధి పనులు మున్సిపాలిటీలో స్టార్ట్ చేయడం జరిగిందని, అన్ని పనులు కూడా పురోగతిలో ఉన్నాయని అన్నారు. పనులన్నీ త్వరలోనే కంప్లీట్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల హక్కుల కోసం ఎర్రజెండా పోరాట వారసత్వాన్ని కాపాడుకోవాలి

కార్పొరేట్ అనుకూల విధానాలతో వ్యవసాయ రంగానికి నష్టం
కేంద్ర ప్రభుత్వ విధానాలపై బృందా కారత్ విమర్శలు..
మహిళా రైతులకు గుర్తింపు, భూసంస్కరణలు అమలు చేయాలని డిమాండ్ .





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : నల్లగొండ గడ్డపై జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని మతతత్వ రాజకీయాలకు ఆపాదించే ప్రయత్నాలను తిప్పికొట్టాలని మాజీ పార్లమెంట్ సభ్యురాలు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ నాయకురాలు బృందా కారత్ పిలుపునిచ్చారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదల హక్కుల కోసం కిసాన్ సభ తొమ్మిది దశాబ్దాలుగా పోరాడుతోందని పేర్కొన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల ప్రాంగణంలో 36వ అఖిల భారత కిసాన్ సభ మహాసభల సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ చారిత్రాత్మక మహాసభలకు హాజరైన రైతులు, ప్రతినిధులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 151వ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. జల్, జంగిల్, జమీన్ హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటాన్ని స్మరించుకున్నారు.



తెలంగాణ పోరాటం రైతాంగ విముక్తి కోసం సాగింది

కిసాన్ సభ ఏర్పడిన నాటి నుంచి 90 ఏళ్లుగా ఎర్రజెండా రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదల పక్షాన నిలిచిందని బృందా కారత్ అన్నారు. బ్రిటిష్ పాలకులు, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో రైతాంగాన్ని స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వాములను చేసిన ఘనత కిసాన్ సభదేనన్నారు. కాశ్మీర్ నుంచి కేరళ వరకు, బెంగాల్‌లో తెభాగా పోరాటం నుంచి మహారాష్ట్రలో వార్లీ తిరుగుబాటు వరకు, దేశవ్యాప్తంగా జరిగిన రైతాంగ పోరాటాల్లో ఎర్రజెండా నాయకత్వం వహించిందని వివరించారు. నల్లగొండ జిల్లాలో నిజాం పాలనకు, భూస్వామ్య దేశ్‌ముఖ్‌ల దోపిడీకి, రజాకార్ల అండతో కొనసాగిన వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చరిత్రాత్మకమైందన్నారు. మూడు వేలకుపైగా గ్రామాలను భూస్వామ్య బంధనాల నుంచి విముక్తి చేసి, దున్నేవాడికి భూమి దక్కాలనే లక్ష్యంతో ఆ పోరాటం సాగిందని పేర్కొన్నారు. ఆ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య, భూస్వామ్య శక్తులను ఎదిరించిన చాకలి ఐలమ్మ, పుచ్చలపల్లి సుందరయ్య, మల్లు స్వరాజ్యం తదితరుల సేవలను స్మరించుకున్నారు. నాలుగు వేల మంది అమరవీరుల త్యాగాలను కొనియాడుతూ లాల్‌సలాం ప్రకటించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ, ముస్లిం మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. అది మతపరమైన పోరాటం కాదని, భూస్వామ్య దోపిడీ నుంచి రైతాంగాన్ని విముక్తి చేయడానికి సాగిన లౌకిక పోరాటమని స్పష్టం చేశారు. ఆ పోరాట వారసత్వాన్ని మతతత్వ రాజకీయాల నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

కార్పొరేట్లకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు

దేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్య సంస్థలు, లౌకిక విలువలు, సమానత్వ సూత్రాలను బలహీనపరిచే విధానాలను కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తోందని బృందా కారత్ విమర్శించారు. విదేశీ కంపెనీలు, కార్పొరేట్ సంస్థలు, పెద్ద వ్యవసాయ వ్యాపార సంస్థలకు అనుకూలంగా వ్యవసాయ విధానాలు రూపొందిస్తున్నారని ఆరోపించారు. మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు సాగించిన పోరాటంతో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చిందని గుర్తుచేశారు. అయినప్పటికీ రైతుల ప్రయోజనాలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని అన్నారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం వల్ల వివిధ రంగాల రైతులకు నష్టం కలిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రైతులతో చర్చించకుండా ఇటువంటి ఒప్పందాలపై ముందుకు వెళ్లడం సరికాదన్నారు. ఆ ఒప్పందాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ పరిణామాలు, యుద్ధాల ప్రభావంతో ధరలు పెరుగుతున్నాయని చెబుతున్న ప్రభుత్వం, ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రేషన్ దుకాణాల ద్వారా బియ్యం, పప్పులు, నూనెలు, ఇతర నిత్యావసర వస్తువులను సబ్సిడీపై అందించాలని కోరారు.

రైతు ఆత్మహత్యలు ఆగాలంటే విధానాలు మారాలి

దేశంలోని పలు ప్రాంతాల్లో రైతులు కరువు, వరదలతో తీవ్రంగా నష్టపోతున్నారని బృందా కారత్ అన్నారు. తెలంగాణలో కరువు పరిస్థితులు, పంట నష్టాలు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. పంట నష్టానికి అందుతున్న పరిహారం సరిపోవడం లేదని, మరోవైపు బీమా కంపెనీలు లాభాలు పొందుతున్నాయని విమర్శించారు. రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం అందించాలని, బీమా సంస్థల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఎన్‌సీఆర్‌బీ గణాంకాల ప్రకారం గత 12 ఏళ్లలో దేశంలో లక్షన్నర వ్యవసాయ సంబంధిత ఆత్మహత్యలు నమోదయ్యాయని ఆమె ప్రస్తావించారు. వ్యవసాయ సంక్షోభం తీవ్రతకు ఇవి నిదర్శనమన్నారు. గ్రామీణ పేదలు, భూమిలేని కూలీలు, చిన్న రైతులకు ఉపాధి హామీ పథకం జీవనాధారంగా ఉండేదని, ఆ పథకాన్ని బలహీనపరిచే చర్యలు సరికావన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించి, కూలీలకు పని కల్పించాలని డిమాండ్ చేశారు.

స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధర

కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ విధానాలు అండగా నిలుస్తుండగా రైతులకు మాత్రం తగిన ప్రయోజనాలు అందడం లేదని బృందా కారత్ ఆరోపించారు. అదానీ వంటి కార్పొరేట్ సంస్థలు భారీ లాభాలు ఆర్జిస్తున్నాయని, రైతులకు ఏడాదికి రూ.6 వేల ఆర్థిక సాయం అందిస్తూ ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు. రైతులకు అందుతున్నది దానం కాదని, ప్రజాధనంతో అమలు చేస్తున్న పథకమని వ్యాఖ్యానించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని, డీజిల్ ధరలను నియంత్రించాలని, విద్యుత్ ప్రైవేటీకరణను నిలిపివేయాలని కోరారు. స్మార్ట్ మీటర్ల పేరుతో రైతులపై అదనపు భారం మోపవద్దన్నారు. భూసంస్కరణలు చేపట్టి భూమిలేని వారికి భూమి ఇవ్వాలి దేశంలో భూమి పంపిణీలో అసమానతలు పెరుగుతున్నాయని బృందా కారత్ పేర్కొన్నారు. గత నాలుగు దశాబ్దాల్లో భూమి కలిగిన కుటుంబాల మధ్య అసమానతలు తీవ్రంగా పెరిగాయని వివరించారు. అత్యధిక ఆదాయం కలిగిన 20 శాతం గ్రామీణ కుటుంబాల చేతుల్లో 75 శాతానికి పైగా భూమి కేంద్రీకృతమైందని, మరోవైపు ఐదు ఎకరాల కంటే తక్కువ భూమి ఉన్న చిన్న రైతులు వ్యవసాయ సంక్షోభంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అప్పుల భారం కారణంగా రైతులు భూములను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూగరిష్ట పరిమితి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, భూమిలేని పేదలకు భూమి పంపిణీ చేయాలని, సమగ్ర భూసంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

మహిళలను రైతులుగా గుర్తించాలి

వ్యవసాయ పనుల్లో సగానికి పైగా మహిళలు భాగస్వాములవుతున్నప్పటికీ వారికి రైతులుగా గుర్తింపు లభించడం లేదని బృందా కారత్ అన్నారు. మహిళలను ప్రభుత్వ రికార్డుల్లో కుటుంబ సహాయకులుగా పేర్కొనడం సరికాదన్నారు. వ్యవసాయంలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళలకు భూమిపై హక్కులు కల్పించాలని, ప్రభుత్వ పథకాలు, విధానాల్లో సమాన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మహిళా రైతులకు ప్రత్యేక గుర్తింపు కల్పించి, అన్ని ప్రభుత్వ పత్రాల్లో వారిని రైతులుగానే నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఆదివాసీల హక్కులను కాలరాయొద్దు

అభివృద్ధి ప్రాజెక్టుల పేరుతో లక్షలాది హెక్టార్ల సాగుభూమిని సేకరిస్తూ రైతులను నిర్వాసితులను చేస్తున్నారని బృందా కారత్ విమర్శించారు 2013 భూసేకరణ చట్టం ప్రకారం అందాల్సిన పరిహారాన్ని కూడా పలుచోట్ల నిరాకరిస్తున్నారని అన్నారు. ఈ ప్రక్రియలో ఆదివాసీలు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. అటవీ హక్కుల చట్టం అమలును విస్మరిస్తూ పోడు రైతులకు భూమి పట్టాలు ఇవ్వడం లేదని విమర్శించారు.తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామసభల అధికారాలను గౌరవించాలని, అటవీ హక్కుల చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలను ఆక్రమణదారులుగా పరిగణించి తొలగింపులకు పాల్పడవద్దని, అటవీ హక్కుల చట్టంతోపాటు సంబంధిత చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు.

పోరాట వారసత్వాన్ని కొనసాగించాలి

దేశవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు తమ హక్కుల కోసం పోరాడుతున్నారని బృందా కారత్ అన్నారు. అణచివేత ఉన్నచోట ప్రతిఘటన ఉంటుందని పేర్కొంటూ, రైతాంగ ఉద్యమాలకు సంఘీభావం తెలిపారు. ఎర్రజెండా కేవలం ఒక రాజకీయ గుర్తు కాదని, న్యాయం, సమానత్వం, శ్రమజీవుల దోపిడీ విముక్తి కోసం సాగుతున్న పోరాటానికి ప్రతీక అని అభివర్ణించారు. కార్పొరేట్ అనుకూల, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిస్తూ అఖిల భారత కిసాన్ సభ 36వ మహాసభలు జయప్రదం కావాలని ఆకాంక్షించారు.

యువతకు ఉపాధి భరోసా.. ఇబ్రహీంపట్నం మల్ రెడ్డి యువశక్తి జాబ్‌మేళా సక్సెస్

400 మందికి పైగా నిరుద్యోగులకు కొలువుల వరం
14 ప్రముఖ కంపెనీల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలులి
స్థానిక పరిశ్రమల్లో మన యువతకే తొలి ప్రాధాన్యత
ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం, నవంబర్ 15 (లోకల్ గైడ్) : నిరుద్యోగ యువతకు సొంత గడ్డపైనే ఉపాధి కల్పించాలన్న సంకల్పంతో 'మల్‌రెడ్డి యువశక్తి' ఆధ్వర్యంలో ఆదివారం ఇబ్రహీంపట్నం ప్రజాభవన్‌లో నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు అపూర్వ స్పందన లభించింది. ఉదయం నుంచే నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి యువతీయువకులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ప్ర